అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు - ఒక పరిశీలన వైచిత్రి

(Proverbs in Musical Compositions of Annamayya A Literary Peculiar)

పరిశోధన

రామనాధం వెంకట శివప్రసాద్

ఎం.ఫిల్.,

పర్యవేక్షణ

డా. పొన్నా లీలావతమ్మ

ఎం.ఏ., పిహెచ్.డి.


పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి
పిహెచ్.డి. పట్టా కోసం సమర్పించిన
సిద్ధాంత వ్యాసం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
సాహిత్య పీఠం
రాజమండ్రి ప్రాంగణం
బొమ్మూరు
డిశంబరు, 1997


ధ్రువీకరణ పత్రం

నా పర్యవేక్షణలో పరిశోధన సాగించి, సాహిత్య పీఠంనుంచి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి రామనాథం వెంకట శివప్రసాద్ సమర్పిస్తున్న "అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు - సాహితీ వైచిత్రి" అనే ఈ సిద్ధాంత వ్యాసం పి.హెచ్.డి. పట్టానికి అన్ని విధాల అర్హమయిందని, ఇది వీరు స్వంతంగా రూపొందించిందని ధ్రువీకరిస్తున్నాను. ఇంతకూ, ఇందులోని భాగాలు కాని ఇంతకు ముందు మరొక డిగ్రీ, డిప్లమాలకు మరింకే విశ్వవిద్యాలయానికీ, ఏ సంస్థకు సమర్పింపబడలేదని తెలియజేస్తున్నాను.





తంకేతం



దుష్టశిక్షణా శిష్టరక్షణకై
వైకుంఠం వీడి వేంకటాచలం వేంచేసి
శ్రీనివాసుడై సకల భక్తజనులపై
దయాదృక్కులు వెదజల్లుతూ
అనేక జనావళిచే
ఆపాదమస్తకం అందులందుకొంటున్న
అమృతమూర్తికి – అన్నమయ్య విధునికి —

విషయసూచిక

విషయ సూచిక

	కృతజ్ఞతలు	i... ii
	ఉపక్రమణిక	iii.. vii
1.	సంకీర్తనా సాంపార్శ్వం - ఆవిర్భావ వికాసాలు	1.. 6H
1.1	సంకీర్తనా సాహిత్యం ఆవిర్భావం	1.. 8
1.2.	సంకీర్తన నిర్వచనం	9 – 14
1.2.1.	సంకీర్తన ప్రభేదాలు - లక్షణాలు	14 – 22
1.3.	వాగ్గేయకార లక్షణాలు	22 – 23
1.4.1.	సంస్కృతంలో సంకీర్తనా సాహిత్యం	23 – 25
1.4.2.	హిందీ మరాఠీ భాషల్లో సంకీర్తనా సాహిత్యం	25 – 30
1.4.3.	తమిళంలో సంకీర్తనా సాహిత్యం	30 – 36
1.4.4.	కన్నడంలో సంకీర్తనా సాహిత్యం	36 – 41
1.4.5.	తెలుగులో సంకీర్తనా సాహిత్యం	41 – 52
1.5.	సంకీర్తనా సాహిత్య వికాసం	53 – 68
2.	సంకీర్తనా సాహిత్యంలో అన్నమయ్య స్థానం	69 – 107
2.1.	పద కవితా పితామహుడు	73
2.2.	ద్విపద కావ్య కర్త	74 – 75

2.3.	శతక కర్త	71 - 76
2.4.	బహు భాషానేత్త	76 - 77
2.5.	సంకీర్తన లక్షణ గ్రంథ కర్త	77. 80
2.6.	వ్యక్తిత్వం	80 - 100
2.7.	ప్రసిద్ధులు ప్రశంసలు	100 - 107
3.	అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు - వర్గీకరణ - సమన్వయం	108 - 583
3.1.	లోకంలో వున్న సామెతలు	109 - 118
3.2.	బింబ ప్రతి బింబాలు	119 - 149
3.3.	అన్నమయ్య సామెతలు	149 - 192
3.4.	కుటుంబ సంబంధమైన సామెతలు	193 - 210
3.5.	వ్యవసాయ సంబంధమైన సామెతలు	211 - 224
3.5.1.	పశుసంబంధి సామెతలు	225 - 231
3.6.	వైద్య సంబంధి సామెతలు	231 - 251
3.7.	కూలిపనికి సంబంధించిన సామెతలు	252 - 253
3.7.1.	పనిముట్లకు సంబంధించిన సామెతలు	253 - 261
3.8.	వడుపు వృత్తికి సంబంధించిన సామెతలు	262 - 265
3.9.	కుల సంబంధమైన సామెతలు	266 - 275

3.9.1.	కమ్మరి	266 - 269
3.9.2.	కుమ్మర	270 -- 272
3.9.3.	కోమటి	273 -- 274
3.9.4.	చెప్త	275 .. 280
3.9.5.	బోయ	281 . 282
3.9.6.	బ్రాహ్మణ	283 -- 286
3.9.7.	మాల	287 -- 288
3.9.8.	సాతె	288 -- 295
3.10.	వ్యాపార/అంగడి-సంత/ సంబంధమైన సామెతలు	296 -- 302
3.11.	నాణేలు, కొలత, తూకాలకు సంబంధించిన సామెతలు	302 -- 308
3.12.	ఆధ్యాత్మిక సంబంధి సామెతలు	309 -- 338
3.13.	సామాజిక ఉపదేశాత్మకమైన సామెతలు	338 -- 409
3.14.	ఇతరమైనవి	410 -- 583

4.	అన్నమయ్య సంకీర్తనల్లో సూక్తులు	584 -- 674
4.1.	విషయవర్గం	588 -- 590
4.2.	ఆశ	590 -- 592
4.3.	ఎరుక	593

4.4.	కోపం	573...574
4.5.	గుట్టు	575..577
4.6.	గురువు	577- 577
4 7.	చపి	577 600
4.8.	చుట్టరికం	601 . 602
4.9.	జోడు	602
4.10.	తృప్తి	603 - 604
4.11.	ధనం - ధర్మం	604 - 606
4.12.	దైవం	606 - 608
4.13.	నముపులు - నవ్వులు	608 - 610
4.14.	నేస్తం	610 - 611
4.15.	ప్రియము	611 - 612
4.16.	పురుషులు	613 - 617
4.17.	పుణ్యం	617 - 619
4.18.	భక్తి	619 - 623
4.19.	భార్యా భర్తలు	623 - 626
4.20.	బుద్ధి	626
4.21.	మనసు	627 - 632

4.22.	మాట	632 -- 634
4.23.	మూలము	634 - 635
4.24.	మేటి	635 -- 639
4.25.	రతి	639 -- 640
4.26.	వయసు	640 -- 641
4.27.	వలపు	641 -- 645
4.28.	వినయం	645 -- 647
4.29.	వేడుక	647 -- 648
4.30.	సంసారం	648 -- 652
4.31.	సరసాలు	652 -- 653
4.32.	సుఖం	654 - 655
4.33.	సింగారం	655 - 656
4.34.	సిగ్గు	657 - 658
4.35.	స్త్రీలు	657 -- 666
4.36.	ఇతరాలు	666 -- 674
5.	అన్నమయ్య సంకీర్తనల్లో లోకోక్తులు - జాతీయాలు	675 -- 722
5.1.	లోకోక్తులు	677 -- 694

5.2. ద్వితీయాలు 675--722

6. అన్నమయ్య సామెతల వైశిష్ట్యం 723--743

ఉపసంహారం 744--747

ఉపయుక్త గ్రంథసూచిక 748--780

కృతజ్ఞతలు

కృతజ్ఞతలు

"అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు - సూక్తులు" అనే ఈ పరిశోధన

పి.హెచ్.డి. పరిశోధన-చేయడానికి నాకు అనేకమంది ప్రత్యక్షంగాను పరోక్షంగాను

తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షులు ఆచార్య వేద్వారం జగన్నాథం గారికి,

మాజీ రిజిస్ట్రార్ ఆచార్య టి. మొగిలిరెడ్డి గారికి, ప్రస్తుత ఉపాధ్యక్షులు

ఆచార్య నాయని కృష్ణకుమారిగారికి, మాజీ రిజిస్ట్రార్ శ్రీ జి.వి. సుబ్బారావు గారికి,

ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య కడప రమణయ్య గారికి,

సాహిత్య పీఠంలో పిహెచ్.డి పరిశోధన చేయడానికి ప్రవేశం

కల్పించిన సాహిత్య పీఠాధిపతి, అన్నమయ్య శిష్యులైన సంస్థ డైరెక్టర్,

ఆచార్య సి. రమణయ్య గారికి,

నా అభ్యర్థన మేరకు వాత్సల్యంతో అన్నమయ్య సంకీర్తనలపై

అభిరుచిని పెంచి, పరిశోధనాంశాన్ని సూచించి, అధ్యాయ విభజనలోను,

గ్రంథక సేకరణలోను, సిద్ధాంతవ్యాస రూప కల్పనలోను తమ సంపూర్ణ సహకార

ప్రోత్సాహం అందించడమే కాక చదువుకు తగిన సమున్నత సంస్కృతిని కూడా

పెంచుకోవాలంటూ ఎన్నో విషయాల్ని బయట తెలియజేసి తమ కార్యాన్నంతా


మాకోసమే వినియోగించే మా ప్రత్యవేక్షకులు డా॥ పొన్నా లీలావతమ్మగారికి,

నా పరిశోధనా కాలంలో ఓంకార వేతనం మంజూరు చేసి సహాయ

ప్రోత్సాహం అందించిన సాంఘిక సంక్షేమశాఖ వారికి,

నా పరిశోధనకు కావలసిన పుస్తకాలను అందించి సహకరించిన
పూ. శ్రీ. తె. వి. సాహిత్యపీఠం గ్రంథాలయం సిబ్బందికి, తులనాత్మక
గ్రంథాలయం సిబ్బందికి, ఇంకా వేరుపాలెం సాహస్రత నికేతన్ గ్రంథాలయం సిబ్బందికి,
నా పరిశోధనా కాలంలో నాకు ఉపకరణమైన సహాయ సహకారాన్ని
అందించిన శ్రేయోభిలాషులు బిత్తులు వెంకటేశ్వర రెడ్డి గారికి, పులిమట్ల
రాజేంద్ర ప్రసాద్ గారికి, చేబోలు మదన మోహన గోపాలకృష్ణ గారికి, నిస్సుబ్బారాయుడు
అవసరమైన పుస్తకాలుందించి తోడ్పడిన ఎం. శ్రీనివాస సింగ్ కు, శుద్ధ ప్రతిని
తయారు చేయడంలో తోడ్పడిన రవీంద్రకు, కె. విజయకుమార్ కు,
బండి చన్నశేఖర రెడ్డి గారికి ఇంకా నా శ్రేయస్సును కోరే విద్యార్థి, పరిశోధక మిత్రులకు,
ఎంతో శ్రమకోర్చి ఈ సిద్ధాంత వ్యాస ప్రతుల్ని అందంగా వ్రాసిచ్చిన
శ్రీ చింతా బుజ్జి గారికి, శీర్షికల్ని రూపొందించిన విద్యార్థి మిత్రులు
ఎన్. ఇస్సాసి, జి. శ్రీనివాస్ లకు ఇంకా నా విద్యాభివృద్ధికి ఉద్ధిక, హార్దిక
సహాయ సహకారాలుందించి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ నాహృదయపూర్వక
కృతజ్ఞతలు.

ఇట్లు,



ఉపక్రమణిక

తెలుగు సాహిత్యంలో మొట్ట మొదట ఛందోబద్ధమైన పద కవితను సృష్టించిన పదకవి తాళ్ళపాక అన్నమాచార్యులు. పదకవితా పితామహుడు అన్నమయ్య తెలిపే సంకీర్తన లక్షణ గ్రంథాన్ని రచించి ముందుతరం వాగ్గేయకారులకు మార్గదర్శకుడైన నిలిచాడు. అందుకే అన్నమాచార్యు పదకవితా పితామహులనిగా, సంకీర్తనా చార్యునిగా ప్రసిద్ధికెక్కాడు. ఆయన రచించిన వేలాది సంకీర్తనలపై నేటి విశ్వవిద్యాలయాల్లో వివిధాంశాలపై పరిశోధనలు జరిగాయి.

నేను పుట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హంపీలో స్నాతకోత్తర పీఠంలో ఎం.ఏ. చదువుతున్నప్పుడు అధ్యాపకురాలైన డా. పొన్నాలూరి శ్రీదేవి గారు మాకు పాఠ్యాంశాన్ని బోధించేవారు. వారు అన్నమయ్య సంకీర్తనలపై ప్రత్యేకాభ్యాసం చేసి, వాటిపైనే పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొంది, ఇంకా సంకీర్తనల్లో అనేకాంశాలపై విశేషంగా పరిశోధనలు చేసి గ్రంథాలు రచించినవారు. అందువల్ల మాకు పాఠాలు బోధించేటప్పుడు వాటికి సరిపోయే అన్నమయ్య సంకీర్తనల్లోని పాఠికలను ఎన్నింటినో మాకు తెలియజేసేవారు. ఎన్నో సంకీర్తనలను మధురంగా పాడి వినిపించారు. అవి నన్ను ఎంతో ఆకర్షించాయి. అప్పటికి నాకు తాళ్ళపాక అన్నమయ్యకు పదకవితా పితామహుడనే బిరుదు వుందని, అతని భార్య తాళ్ళపాక తిమ్మక్క సుభద్రా కళ్యాణం రచించిందని మాత్రమే తెలుసు. వాటిని ప్రత్యేకించి కలుసుకున్నప్పుడు

ఎంతైనా ఉద్వేగంగా, రసాత్మకంగా ఉన్నమయ్య పదకీర్తనలున్నాయి పుణ్యమాంగ్లీష్ ఉన్నమయ్య ప్రతిపాదించిన శ్రీవారి భక్తిని, శ్రీవారి స్తుతిని, శ్రీవారి సర్వ గుణాలనీ స్వభావసిద్ధంగానూ

మేడుగారి పరిశీలనా పాలనైశ్వర్యాలనూ ఉన్నమయ్య పదకీర్తనలున్నాయి సామాజికపరమైన విశేషాలన్నీ ఎంతో ఆసక్తి కలిగించాయి. అప్పుడే ఉన్నమయ్య పదకీర్తనలపై మేడుంగారి పట్టుదలేమిటో పరిశోధనకు తేదుకుంటున్నాను. ఈ విషయం వ్యక్తం చేసినప్పుడు మేడుగారు ఆనందంగా సమ్మతించారు ఎం.ఫిల్. కోర్సులో చేరినప్పుడు లఘు సిద్ధాంత గ్రంథంలోని ఉపక్రమణిక అయిన సామెతలు అనే అంశాన్ని గ్రహించి విస్తృత పరిధిలో పరిశోధన చేయమని దలచి 'అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు-సమన్వయం' అనే అంశంగా రూపొందించి ఇచ్చారు. అప్పుడు మేడంగారు ఎం.ఫిల్. లఘు సిద్ధాంత వ్యాస పరిధిలో ఒక సంవత్సరకాలంలో సామెతలపై చేయదగిన పరిశోధనతో ఎం.ఫిల్. పూర్తి చేయించారు.

ఎం.ఫిల్. పూర్తికాగానే అన్నమయ్య సంకీర్తనలపైనే పీహెచ్.డి. చేయాలని మందని మేడంగారికి విన్నవించుకున్నాను. వారు దగ్గుతో అంగీకరించి తమ పర్యవేక్షణలో ఈ అంశంపైనే ఇంకా విస్తృతపరిధిలో పీహెచ్.డి. చేసే సదవకాశాన్ని ఇచ్చారు. ఈ విధంగా నా పరిశోధనకు

జానపద గేయ ఫణితులు అనే సిద్ధాంత గ్రంథంలోని ఉపక్రమణిక అయిన సామెతలు అనే అంశాన్ని గ్రహించి విస్తృత పరిధిలో పరిశోధన చేయమని దలచి 'అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు-సమన్వయం' అనే అంశంగా రూపొందించి ఇచ్చారు. అప్పుడు మేడంగారు ఎం.ఫిల్. లఘు సిద్ధాంత వ్యాస పరిధిలో ఒక సంవత్సరకాలంలో సామెతలపై చేయదగిన పరిశోధనతో ఎం.ఫిల్. పూర్తి చేయించారు.

భువనాదులు పిగ్గడి తుది నాటికీ గొంక లున్నని పలిగినది.

-అన్నమయ్య సంకీర్తనలపై సాంప్రదాయిక దృక్పథం

భువనంచే ఎన్నో వాక్యాలు కనిపించుచున్నవి. సాధారణంగా లాలిపాటలు, జోలపాటలు వీటన్నింటినీ కలిపి సంప్రదాయంగానే పేర్కొంటుంటారు. 'సాంప్రదాయాలు సాధ్యమైనవి భుంటుందని, లాలిపాటలు లాలనమిశ్రమవి భుంటుందని, జోలపాటల్లో మానవ నీతి స్పష్టమభ్యసిందని' ఈ ప్రకారంగా వాటిని విశ్లేషించి విభజించినవి వ్రాయమని మాపర్యవేక్షకులు స్పష్టంగా తెలియజేశారు. ఈ ప్రకారంగా నా పరిశోధన భ్రాంతి అయ్యాక 'తుది నాం సిద్ధాంతీకరణ' మాపర్యవేక్షకుల సూచనతో ఆరు అధ్యాయాలుగా విభజించబడం జరిగింది.

'సంకీర్తనా సాహిత్యం - ఆవిర్భావ వికాసాలు' అనే మొదటి అధ్యాయాన్ని సంకీర్తన సాహిత్యం ఆవిర్భావం, సంకీర్తన నిర్వచనం, సంకీర్తన ప్రభేదాలు-లక్షణాలు, వాగ్గేయకార లక్షణాలు, సంస్కృతంలో సంకీర్తనా సాహిత్యం, హిందీ, మరాఠీ భాషల్లో సంకీర్తనా సాహిత్యం, తమిళంలో సంకీర్తనా సాహిత్యం, కన్నడంలో సంకీర్తనా సాహిత్యం, తెలుగులో సంకీర్తనా సాహిత్యం, సంకీర్తనా సాహిత్య వికాసం అనే ఉపశీర్షికలుగా విభజించి పరిశీలించబడం జరిగింది.

'సంకీర్తనా సాహిత్యంలో అన్నమయ్య స్థానం' అనే రెండో అధ్యాయంలో పదకవితా పితామహుడు, ద్విపద కావ్యకర్త, శతక కర్త, బహు భాషావేత్త,

సంకీర్తన లక్షణ గ్రంథకర్త, అన్నమయ్య భక్తిభావ, ప్రసిద్ధులైన వ్యక్తులను అనే అంశాలను పరిశోధించడం జరిగింది.

'అన్నమయ్య సంకీర్తనల్లో సామెతలు - వర్గీకరణ - సమన్వయము' అనే మూడో అధ్యాయంలో లోకులలు వున్న సామెతలు, జనబాహు ప్రతి బింబాలు, అన్నమయ్య సామెతలు అనే పేరిట సూక్తులు విభజించి చేసి తరువాత కుటుంబ సంబంధమైన సామెతలు, బంధుసంబంధమైనవి, వ్యవసాయ, పాడి, వైద్యం, కూలి, పడుపు మొదలైన వృత్తులకు సంబంధించిన సామెతలూ, పనిముట్లకు సంబంధించిన సామెతలూ, కమ్మరి, కుమ్మరి, కోమటి, బెస్త, బోయ, బ్రాహ్మణ, మాల, సాలె వంటి కుల సంబంధమైన సామెతలు, ఆధ్యాత్మిక, సామాజిక, ఇతరమైనవని అనే ఉపశీర్షికల పేరిట వస్తు విభజన చేసి ఆయా సామెతలను అన్నమయ్య ఏయే సందర్భాల్లో ప్రయోగించాడో ఆయా సంకీర్తనలతో సమన్వయం చేసి చెబుతూ కృష్ణమాచార్యులు, పెద తిరుమలయ్య, క్షేత్రయ్య, రామదాసు, త్యాగరాజు, సారంగపాణి వంటి వాగ్గేయకారుల, తిక్కన, పాల్కురికి సోమనాథుడు, నాచన సోమనాథుడు, శ్రీనాథుడు వంటి పూర్వకవులు, వేమన, ప్రౌఢకవి మల్లన, ముద్దు పళని, గౌరన, ప్రబంధకవులు, కూచిమంచి తిమ్మకవి, తాడేపల్లి పానకాల రాయకవి వంటి ఆధునిక కవుల, మహాకవుల కావ్యాలలోని ప్రయోగాలను కూడా కొన్నింటిని ఉదహరించటం జరిగింది.

'అన్నమయ్య సంకీర్తనల్లో సూక్ష్మాలు' అనే నాలుగో అధ్యాయంలో అరిషడ్వర్గం, ఆశ, ఎగుక, కోపం, గుట్టు, గుణ్ణ, చపల, చుట్టరికం, జోడు, తృప్తి, ధనం-ధర్మం, దైవం, మనుషులు-నవ్వులు, నేస్తం, ప్రియురాలు, పురుషులు, పుట్టిన, భక్తి, భార్యాభర్తలు, బుద్ధి, మనసు, మగువ, మోహం, మేలు, రతి, వయసు, వలపు, వినయం, వేడుక, సంసారం, సరసాలు, సుఖం, సింగారం, సిగ్గు, స్త్రీలు, ఇతరాలు అనే ఉపశీర్షికల పేరిట విభజించి ఆయా సూక్ష్మాలను అకారాది క్రమంలో పట్టిక ఇవ్వడం జరిగింది.

'అన్నమయ్య సంకీర్తనల్లో లోకోక్తులు - జాతీయాలు' అనే పైన అధ్యాయంలో అన్నమయ్య సంకీర్తనల్లో కనిపించే లోకోక్తులుగా చెప్పదగిన వాక్యాలను జాతీయాలను అకారాది క్రమంలో పట్టిక ఇచ్చి వాటిని కొన్నింటికి అర్థవిస్తూ కొన్నిటికి ప్రయోగాలను కూడా చూపడం జరిగింది.

'అన్నమయ్య సామెతల వైశిష్ట్యం' అనే ఆరో అధ్యాయంలో సామెతల ప్రయోగం, ప్రయోజనాలను ప్రస్తావించడం ద్వారా అన్నమయ్య సామెతల వైశిష్ట్యాన్ని ఇతర వాగ్గేయకారులతో పోల్చి నిరూపించే ప్రయత్నం జరిగింది.

ఓకటో అధ్యాయం

సంకీర్తనా సామర్థ్యం

వివిధ్ భావవికాసాలు

సంకీర్తన సాహిత్యం

ఆవిర్భావ దిశలు

1.1. <u>సంకీర్తన సాహిత్యం ఆవిర్భావం</u> :- సదసద్విషయం, సద్భక్తినిష్ఠగా రచించి చెప్పడం సంకీర్తనం రెండు విధాలు. మొదటిది మామూలు స్వరాలు సంకేతించడం. రెండోది పండిత వాఙ్మయం. వీటినే జానపద సాహిత్యం, ప్రౌఢ సంకీర్తన అనవచ్చు. ప్రౌఢ సాహిత్యాన్ని శిష్ట సాహిత్యమని, జానపద సాహిత్యాన్ని శిష్టేతర సంకీర్తనమని చెప్పవచ్చు. జానపద సాహిత్యమంతా హాయిగా ఆడిపాడుకునే పదకవితలతోనూ, ప్రౌఢ సాహిత్యమంతా పండితులకు మాత్రమే పరిమితమైన పద్య కవితలతోనూ నిండిపోయుంటుంది. తెలుగు సాహిత్యక్షేత్రంలో శిష్టేతర కవితా ప్రవాహం మూడు పాయలుగా ప్రవహిస్తూ వచ్చింది. అందులో మొదటిది జానపద కవిత. దీని పుట్టుక అనాది, అవిచ్ఛిన్నం. ఇక రెండోది పొట్టకూటి సోమనాథునితో ప్రారంభమైన భక్తపద కవిత. మూడోది తాళ్ళపాక అన్నమాచార్యునితో ఆరంభమైన సంకీర్తన కవిత. ఇదే తెలుగులోని

పద కవిత. తెలుగు సాహిత్యంలోనూ పద కవితకు మంచి గుర్తింపే స్థానం ఉంది. పద పద్య కవితల్లో పదమే ముందు పుట్టిందన్న విషయం అందరూ అంగీకరించారు. ఈ విషయాన్ని వివరిస్తూ ఛాట్ఫీల్డ్ ఎస్. గుణప్పగారు ...

"పద పద్య కవితలలో పద కవిత్వమే ముందావిర్భవించిందనడం సర్వ జనాంగీకృత విషయం. ప్రాక్తన మానవుడు తనకు కలిగిన సుఖ దుఃఖాది అనుభూతులకు అనుగుణంగా ఊడిపోకుండలాంటే తీపి పద కవిత పుట్టింది. అదే కాలాంతరంలో సంస్కరించబడి పద్య కావ్యంగా, ప్రౌఢ కావ్యంగా, పండిత కావ్యంగా అంగీకరించబడి గౌరవపాత్రమైంది. పద కవిత పండితామోద ముద్ర నెంత మాత్రమూ పొందకపోయినా, గాఢ గౌరవం సంపాదించుకపోయినా దాని దారినది నడుస్తూనే ఉంది. అభివృద్ధి చెందుతూనే ఉంది; సామాన్య ప్రజల మన్ననలకు పాత్రమవ్వతూనే ఉంది; చివరికి రాజ గౌరవం కలగడమే కాదు, పండితులు సైతం సమాదరించడం జరిగింది"[1] అని వ్రాసారు. వారే —

పద కవితావిర్భావాన్ని గూర్చి R.G. Moulton పండితుని అభిప్రాయం — 'సామాజికమైన దీని వ్యక్తిగతమయిన, ప్రసిద్ధమైన, కళాత్మకమయింది వృద్ధి చెందిన భావగీతం. ఇది ప్రాయశః మిక్కిలి సామాన్యమయింది, భావోద్వేగం నుండి

---

1. 'తెలుగులో పద కవిత' పుట; 17.

మిక్కిలి స్వతంత్రంగా లభ్యమైంది. సమాజంలోని వ్యక్తిగత అవగాహనలు ఉద్వేగాలు చెప్పేలా గాని యోగ్యంగా పొందగలిగే లాభాపేక్షగానూ, సామాన్యంగానూ అవసరత లేకుండా ఏ భాషలోనైనా ఉద్వేగ భరితంగా ప్రోత్సాహకరంగా సమాజంలోని వ్యక్తులతో పెట్టుబడికే నిజమైన పదకవిత్వం. అదే సమాజంలోని మనుషులు ఉద్యమంగానే, భావావేశపూరితంగా మారడం ఉన్నతమై ఉండాలి. దాని భావనలో వివిధమైన స్థాయిలలో స్థాయీకరణలున్నట్లయితే తొలగించే లీతిలో క్రమబద్ధం చేయడం ద్వారా గీతమైన్ను దాని పదబంధ యొక్క భావాభివ్యక్తితో కూడిన సమ్మోహన్ను తాళాన్ని, స్వరవేగం అనుసరణ. అంతమే శ్రవణ స్పష్టి కావాలి. దాని మాధుర్యం పదాలమధ్యలోనుంగా మృదువుగా సులభతర సంగీత భావస్వరాలకంటే అధికంగా ఈ గీతం స్వతంత్రానుసరించి సంగీత పరంగా, వివిధంగా, లాభాపేక్షంగా, బహిర్గతంగా ప్రముఖంగా సంగీతంగా చేయబడింది.

[The improvised lyrical song, communal or individual, popular or artistic, is probably the simplest and most spontaneous form of lyric expression. . . . . The true song is primarily the instinctive out burst of emotion or emotional thought in language which by aptness of word and rhythm echoes or suggest the under lying emotion and by melody of line and harmony of stanza is adapted to such modulations of the singing voice as naturally distinguish

:

emotional utterance. The words must be one at the same time rich in connotation and sensuous. The rhythm must reproduce the urgency and speed, the flow and ebb, of the dominant feeling on the one hand emphasizing the movement by the regularity of metre on the other avoiding rigidity. The melody must be facile in its consonant sequences, preferably open in the quality and varied in the musical pitch of its vowel sounds . . . . The song is, therefore, more than any other lyric kind a musical 'cry' "1 / ఇలా వ్యవహరి వ్రాశారు.

పద కవితావిర్భావాన్ని గూర్చి Houlton పండితుని అభిప్రాయము ఇంకా ఇలా వుందని ఆచార్య ఎస్. గంగప్పగారే ఇలా వ్రాశారు - 'ప్రపంచాతే వేదం సంప్రదాయిక గీతం జానపద కవిత్వం. అనగా ప్రజలు ఒక తరం నుండి మరొక తరానికి తమ జాతి సంపదగా అందించుకొంటూ వ్యక్తికించుకొంటున్న కవిత్వం. కాని దిది స్వాభావమైన ఈది రూపమా కాదా అనేది ఇప్పటికీ చర్చనీయాంశమే' ["That the Popular or Traditional ballad is folk poetry, i.e. poetry that has originated usually in oral form among a homogeneous, nonliterary people, and has been

---

1. 'తెలుగులో పదకవిత' పుట: 17.

handed down among them by word of mouth, is generally conceded . . . . But the exact method of origin is a question still under discussion" 1]

భావగీతం :- 'ఆడటం, పలకడం, పాడటం అనే వాటిని ఎన్నుకొని చేసే మూడు పద్ధతుల్లోనే ఏర్పడిన విధానం ఉంది. ఈ మూడు ఆంగికం, వాచికం, గీతంగా ఉన్న ప్రాథమిక కవిత్వాంశాలు. భావగీతం పదంగా, పాటగా పరిణామం చెందుతుంది. దీని ప్రాథమిక దశల్లో ఇది మాటా పాటా కలిసి ఏర్పడినదిగా ఉండేది. తర్వాతి దశల్లో దీని కథాత్మక అంశం ముందుకు రాగా, పూర్వదశ భావ స్వరూపాన్ని కొంత కోల్పోయింది. ఇది పలికే పాత్రలను స్పష్టంగానే పట్టి గాయకుని నాటక లక్షణ స్థాయిని సూచిస్తుంది. భావగీతం దేని గురించో లక్షణం కాదు. పల్లవి చేత ఉన్నతంగా ధ్వనింప చేసే భావ ప్రభావం కలిగి. భావగీతంలోని విషయం కట్టు కథలు, కాల్పనిక, చారిత్రక కొంతకొంతకు సంబంధించింది.

" Ballad :- Manner - From the three possible methods of expression - Singing, Saying, doing - are derived the three Primary kinds of poetry - Song, Recital and drama . . . . The ballad Combines Song and Recital. In its earlier stages

---

1. 'తెలుగులో పదకవిత' పుట : 19.

it is both a recital or saying and a song in later stages it loses something of its lyricism while its narrative content comes to the front. It also assumed dramatic finality to the degree in which the singer or reciter of the poem impersonates the speaking characters. 2. The verse of the ballad is characteristically a simple measure the lyrical effect of which is often heightened by a chorus, burden of refrain. 3. The subject matter of the ballad is deeds, which may be historical, romantic or mythical." [1]

ఈ పద కవితావిశ్వాసాన్ని గూర్చి పింగళి లక్ష్మీకాంతంగారు -

" ఈ పెండుదగిన కావ్యమునకు పద్యమని పేరు. ఏ వాఙ్మయమునుపయోగించినను, ఈ పదకవిత్వమే పద్య కవిత్వముకంటె ముందు పుట్టి పెరుగుచునుండుట మిసుమి జనాంగీకృతమైన సిద్ధాంతమును. చిత్ర విచిత్ర కావ్య కమనీయ పద్యాలంకార మంగళమైన ప్రకృతిలో పుట్టి పెరిగిన ప్రాకృత జీవియగు ప్రోక్తమైన మానవుని వర్ణింపదగుమైన సుఖాతిశయమయమో, దుఃఖమయమో యగు ఏకాంతాంక భావము పొసగుగాని, సురచనని చేయుగాం, అతని నోటి వెంట, ప్రాకృతాత్మకముగాం, రూఢి పొందుచున్నట్టిదై...

---

1. 'తెలుగులో పదకవిత' పుట ; 20.

యిండు నవిగిను, ఈవేశ ప్రయాణమున్నై- ఉదయాంపాటను గాంగాయు ధ్యాత్మక మగు బొలి గుయుండు నవిగిరు. ఉదుటను సొడిన ఉపాటకు 'ఉట-పెట' పేర 'నృత్త్వ గీతము' [Ballad dance] అని సేరు పెద్దు నార్చు నవిగిరు, ఉయుగాక. ఏపిత్వమునకు శ్రీకారమనిగిరు ఈ సిద్ధాంతమును బట్టి సంగాంగశము.

" అసలు ఒక వ్యక్తి, పరవశ స్థితియందు చేసెడి ప్రసంగము కాని, పాడెడు పాట గాని, శరీరావయవ విక్షేపముతో కూడి, అభినయము ప్రాధాన్యకమయినచో వ్యక్తీమసుమండును. భావోద్వేగ మనునది, ఒక్క వ్యాదయమున నుండి మాత్రమే కదిలించి తీసుకొనదు, అది శరీరమునంతటిని, తన గుప్పిటలోనికి తీసుకొనును.

" కాబట్టి ఆది కాలమున భావ పరవశుడై పాట పాడిన ఆస్ట్రాలాయిన కని, ఉదుటనే పాడెనను శాస్త్రీయముగా నమ్మదగిన నిశ్చయము.

" ఈ 'ఉట-పెట' లో మూడు భిన్న కళాంశములు కలవు; అనుగు వేయుట, రాగము తీయుట, మాట పలుకుట. శాస్త్ర పరిభాషలో ఈ మూడింటికి నృత్తము, గీతము, శబ్దము అని పేరు. ఈ మూడు నిగశములను మూడు శాఖలుగా కాలక్రమమున నాట్యము, సంగీతము, పద్యము అనెడి కళలుగా పరిణమింగాని దేని రాజ్యమును దిద్దుకొనసాగెను. కాని ఈ మూడింటికిని జన్మస్థానమొకటియే; అవి స్వతంత్రంగా నిరూపణార్హము; ఎంతే నిడిపోయినను పరిణత సంపూర్ణ స్వరూపములో మరల ఏకీభవించు చుండును.

"ఈ పదకవిత్వమున శబ్దమునకెంత ప్రాధాన్యమున్నదో గీతికిని అంతే ప్రాధాన్యమున్నది. అనగా సొగసు సుందర శబ్ద రచనతో పాటు, మృదుగమ్మైన పాటయును కలసి యుండును."[1]

పద కవిత్వం నుంచే పద్య కవిత్వం పుట్టిందనీ, పదమే స్వాభావికమని చెబుతూ రాళ్ళపల్లి వారు -- "మన దేశంలో వాడుక స్వారిగ పాటలు నేడు సంస్కృతమూ మనుష్యజాతికి తుది మొదటి గానములు గని యుహించవలసి వచ్చినది. ఎవరికి గానమునకు తాళము లేదు అన్నది మనమిక్కడ గమనించవలసిన విశేషాంశము. నేటికినీ తెలుగులో పరమ ప్రాచీనమైన పద్ధతిలో పుట్టి వాడుకలో వున్న పల్లె పాటలు, కోపలె పాటలు మొదలగునవి కొన్ని తాళ నిర్ణయము లేకుండ సాగిపోవడం చున్నవి. ఈ గాని తాళములు గెంటేసి కుదిపి వ్యాదుర్యంగమమున్నైన భావములను వెలువరుచు భాషను అలంకరించుటయే పద రచనను పరిష్కరించే స్వరూపము. దాని శ్రవణానుభవమును మరకస్పర్శే సతాళముగనూ, వితాళముగనూ కాళ్ళ కళారసాను భవమును ప్రాచీన మనుష్యజాతి పాట రూపమునకే అనుభవించి రచించిరదని పండితులనాపోంతురు. మన పద్యములన్నిగూడ పదముల పరికల్పనమునే అని భావించుటకు పెద్ద సూక్ష్మదృష్టి అక్కరలేదు అన్నారు."[2]

---

1. 'పల్నాటి వీర చరిత్ర' పీఠిక - పుట; 24.
2. 'సాహిత్యోపన్యాసములు-3' పుటలు; 12, 13.

1.2. <u>సంకీర్తన నిర్వచనం</u> :- తాళ్ళపాక వారి కాలంలో పదం, సంకీర్తన, కృతి అనే మూడు పదాలు ఒకదాని కొకటి పర్యాయ పదాలుగా ప్రయోగింపబడ్డాయి. కాలక్రమేణా ఇవి ఈయా ప్రత్యేకతల్ని సంతరించుకొని భిన్నార్థాలలో వాడబడుతున్నాయి. పదం అంటే సామాన్యార్థంలో పాట. ఇది 'పదగతౌ పద్యతే అనేన ఇతి పదమ్' అనే వ్యుత్పత్తితో ఏర్పడింది. 'పొందబడింది' అని దీనికర్థం. ఇది రాగం, తాళం అనే రెండు మూలస్వభావాలుగా గల ఒక మనోహరమైన సంగీతాత్మక ప్రక్రియ. పదం పాడడమన్నది జానపదులకుగల సాహిత్యానికి కూడా ఇందులో ప్రాధాన్యం ఉంటుంది.

పదాన్ని వేరువేరు నిఘంటువులు ఈ క్రింది విధంగా నిర్వచించాయి.

1. శబ్ద రత్నాకరము :- పాదం, పద్యపాదం, కళ్ళ ఉడుగు జోడు, చివర్లిం, శబ్దం, వాక్యం, స్థానము, స్థానము, కపటం, వస్తువు, కీర్తనం.

2. ఆంధ్ర వాచస్పత్యము :- పాదం, పద్యపాదం, చరణం, నిఘంటుల్లో నగుబాట్లు కనపడే పాట-చిత్రం, చిత్రం, శబ్దం [ధ్వనితో కూడినది], వాక్యం, పాట అని కొనబడు ప్రయత్నం, స్థానం, వ్యాజం, కీర్తనం.

3. సంగీత శబ్దార్థ చంద్రిక :- నాయికా నాయక లక్షణాలు గల శృంగార రస ప్రధానమయిన సంగీత రచనలకు పదాలని పేరు.

4. సూర్య రాయాంధ్ర నిఘంటువు :- పాదం, తొడుగు, పద్య పాదం లేక పద్య చరణం, వాక్యం, శబ్దం, పాట, గేయ భేదం, వేద మంత్రాల పద నిభాగం.

5. సంస్కృతాంధ్ర నిఘంటువు :- పద్య : పాదం, పద్య పాదం, పదవిన్యాసం, చిహ్నం, శబ్దం, స్థాపన, నటన, కిరణం, ఉద్యోగం, రంగం, వేదపదభేదం, భాగం.

6. SANSKRIT ENGLISH DICTIONARY:- Pada :- A portion of a Verse, Quarter or line of a Stanza.

7. THE PRACTICAL SANSKRIT ENGLISH DICTIONARY :- पद : A foot, A Quarter, A fourth Part (as of a Stanza)

"స్వరతాళ పదాత్మకమైంది గాంధర్వమని, స్వర తాళాలను భావవ్యక్తమైన పదమే వస్తువని, అర్థ సహితమైన అక్షరాలతో కూడింది పదమని ఈ పదం నిబద్ధం. అనిబద్ధం అని రెండు విధాలని, అవి ఏమిటంటే

సంతాలుమూ అని రెండువిధాలని భరతుని సిద్ధాంతం.[1]

లాక్షణికులు 'పద్యం చదువుప్పుడు' అన్నారు అంటే నాట్యం చేయడానికి పద్యంలో నాల్గో భాగం, ద్విపదలో రెండు పాదాలే గ్రహించాలని కొందరి రెండో భాగం, పుట్టపర్తి ఆరో భాగం. సప్త సరాలు ఏడో భాగం. సిగరుడేశ్వరి 'అష్ట పదుల్లో ఎనిమిదో భాగం పదమోత్తుంగ. తెలుగు, కన్నడ భాషల్లో పదానికి భాగం అనే అర్థం పోయి పాట అనే అర్థమే స్థిరపడింది.

పద కవితా పితామహుడిగా, సంకీర్తనాచార్యుడిగా ప్రసిద్ధి పొందిన అన్నమాచార్యుడు; సంస్కృతంలో చెప్పిన సంకీర్తన లక్షణాన్ని తెలుగులో పెద తిరుమలాచార్యుడు వ్యాఖ్యానం వ్రాస్తే తరువాత్ వ్యాఖ్యానం సులభంగా తెలుగు పద్యాల్లో వ్రాస్తున్నానని చెప్పిన తాళ్ళపాక చిన తిరుమలాచార్యులు ...

"గాంధర్వం యన్మయా ప్రోక్తం, స్వరతాళ పదాత్మకమ్
పదం తస్యభవేద్వస్తు స్వరతాళాను భావకమ్
యత్కించి దక్షర కృతం తత్సర్వం పద సంజ్ఞితమ్
నిబద్ధంచా నిబద్ధంచ తత్పదం ద్వివిధం స్మృతమ్
అతాళంచ, సతాళంచ ద్వి ప్రకారంచ తద్భవేత్
సతాళంచ ధ్రువాద్యేషు నిబద్ధం తచ్చవై స్మృతమ్"

'భరతముని నాట్య శాస్త్రము' అధ్యా: 32 శ్లో: 25, 27.

'మహనీయంబగు సంకీర్తన నామక పద సంప్రదాయం బెట్టిదగునన' అని సంకీర్తన శబ్దాన్ని పదానికి పర్యాయపదంగా ప్రయోగించాడు. ఇతని తిరుమలాచార్యుడే తాతగారైన అన్నమాచార్యుని సంకీర్తనల్ని స్తుతిస్తూ –

"రంజనములు దుర్గుణ గణ
భంజనములు విమలకమల భవజనక గుణా
సంజనములు సుజ్ఞాన ద్ర
వాంజనములు తాళ్ళపాక యన్నయ పదముల్" [1]

పదాలుగానే పేర్కొనడం వల్ల అన్నమయ్య కాలానికి పదం, సంకీర్తన అనేవి పర్యాయ పదాలుగా, కాలక్రమేణ పదం శృంగార రసప్రధానమై, ఇతరరూపాలకు భిన్నమైన ఒక ప్రత్యేక కోవకు చెందిన గీతానికి సంకేతమైందని తెలుస్తోంది. సంకీర్తన లక్షణంలాంటి పదకవితా లక్షణం క్లుప్తంగా ఇది. ఇది చాలామందికి భరతాదులు చెప్పిన పద్ధతేనని –

'భరతాదులు గ్రంథంబుల
విరచించిన లక్షణములు వేంకట భూమీ
ధరవర కీర్తన లక్ష్యము
బరు పద కవితా పితామహుండీ ర్యుచెన్' [2]

---

1. 'సంకీర్తన లక్షణము' పద్య; 4
2. 'సంకీర్తన లక్షణము' పద్య-13.

అనే పద్యంలో చిన తిరుమలాచార్యుడే చెప్పాడు.

'పదమగును సుప్తి జ్ఞప్తము
పదమవగుల మనగురువిగును బిదమనఁ బగగున్
దుని నీ తెఱఁగు లన్నిగు
బదకోటిలా మాగ్గ సాధ్వభిజ్ఞుఁడు దెలిపెన్' [1]

అని పద నిర్వచనం వివరించాడు. దీనిలో అవగుల పదం చేరుస్తోంది.

వృత్తి, ధాతు అర్థయుక్తాలతో పోలిచూడబడుతుంది. ఈ పదాలు శృంగార

అధ్యాత్మ పదాలని రెండు రకాలు. శృంగార పదాలు గ్రామ్యోక్తులతో ఉంటాయన్నది.

'పదములు శృంగార వధూ
మృదు మధుర మనోజ్ఞ వాక్య విశ్రమమొందెన్
విదితార్థ గ్రామ్యోక్తులు
పదిలముగా బొంకమెలఁగి పలుకఁగఁ జెల్లున్' [2]

'పల్లవ నంతే మ్లేచ్ఛా
ద్యుల్లా సమనోజ్ఞ బంధుగోక్తులు చూపియె

---

1. 'సంకీర్తన లక్షణము' పద్య - 24.
2. 'సంక్తీన లక్షణము' పద్య - 56.

చెల్లును గ్రామ్యము లైనను
వాల్లీ సకముష్మి నాటకాధిక ఘణితిన్ [1]

అయితే అధ్యాత్మ పదాలు అలా కాకుండా ఉదాత్తంగా గంభీరంగా ఘనసమన్వితంగా చెప్పాడు.

'వైకార్య వృద్ధి కరగం
భీరపద శ్రేణి పొసగం బెనుప్పుమ నగ్రా
మ్యా రమ్య విష్ణ్వా చరితా
దారములై యున్నఁ డొలు ధరణి న్వోలగయున్' [2]

వీటినే వైకార్య పదాలని, అధ్యాత్మ పదాలని అంటారు. ఈ పదాలు సంస్కృత ప్రాకృతాల్లో గానీ, దేశ భాషల్లో గానీ రచింపబడవచ్చు. కాని సంప్రదాయ బద్ధమై అలంకారం, చమత్కారం, రసం, భావం, శయ్య మొదగైన కావ్య సామాన్య గుణాలతోనే కాకుండా దైవిక మానుష రచనా పవిత్రమై ఘనమైనది లాక్షణికుల అభిప్రాయం.

1.2.1. <u>సంకీర్తన ప్రభేదాలు -లక్షణాలు:-</u>

పదాల లక్షణ భేదాన్ని బట్టి -- 1. వృత్త పదం, 2. నిబంధ పదం, 3. అనిబంధ పదం అని మూడు రకాలు. వీటిలో వృత్త పదాలు భరతుడు వివరించినట్లు సంస్కృత

---

1. 'సంకీర్తన లక్షణము' పద్య: 58.

2. 'సంకీర్తన లక్షణము' పద్య: 60.

ఛందంలో ప్రసిద్ధమైన ఉక్త, అత్యుక్త, మధ్య, ప్రతిష్ఠ, సంప్రతిష్ఠ, గాయత్రి, ఉష్ణిక్, అనుష్టుప్, బృహతి, పంక్తి, త్రిష్టుప్, జగతి, అతిజగతి మొదలైన ఏడు ఛందో భేదాలకు చెందినవటివి. ఇవి మళ్ళీ విషమ, సమ, అర్ధ సమం అని మూడు రకాలు.

విషమం :- పదంలోని చరణాల్లో నాలుగు పాదాలూ నాలుగు రకాలుగా ఉండటం విషమం.

ఉదా :- తగవులు చెప్పగ బోతే తమలోని మాటలాడు
తగులు నాడి నమ్మగ దగునే తామ
మొగములు చూచి నేను మొక్కులు మొక్కగ బోతే
చిగురు జోతులు వట్టి చెనకులు నించీనే [2I-67]

సమం :- పదంలోని చరణాల్లో నాలుగు పాదాలు ఒకే విధంగా ఉండటం సమం.

ఉదా :- జిలుగు కన్నా పొంగ లలితేక్షణములలో
కలసి వెలుగుచు నున్నా కజ్జలంబితడు
జిల జాసనుని వదన జిలుగు మధ్యమునందు
తిలక వెలువడిన పరమామృతంబితడు [1-170]

అర్ధ సమం :- పదంలోని చరణాల్లో విషమ పాదాలు ఒకే మాదిరిగా, సమ పాదాలు ఒకే మాదిరిగా ఉండటం అర్ధసమం.

ఉదా :- చెలపవిద్దుల శిశుపాలుని తిట్లు

కోపగానికిని గోబ్బిళ్ళో

యేపున గనసుని యిడుములు బెట్టిన

గోపబాలునికి గోబ్బిళ్ళో [12-98]

నిబంధ పదం :- 'యతులుంబ్రాసము గుంబదంబులును మాత్రాగీకనుచ్ ఛాళ్ళ

సంగతులుం' కలిగినవే నిబంగ్ధ పదాలు. ఈ నిబంగ్ధ పదాలకు

యతి, ప్రాసను, మాత్రాగణాలు, మార్గదేశి ఛాళాలు, చమద్ర

అనేవి అంగాలు. ఈ అంగాంతే కాకుండా నిబంధపదాలకి

ఉత్సాహం, మేళాపం, ధ్రువం, అంతరి, ఆభోగ అనేనిదు

అవయవాలు' కూడా ఉన్నాయి. ఈ నిబంగ్ధపదాల్లో నాలుగు

పాదాల చరణం ఒకటిగాని, అంతకు మించిన సంఖ్యలోగాని

ఉండవచ్చు. ఈ పదాలకు పల్లవి ఉంటుంది. పల్లవి 1. పల్లవి.

2. శిఖాపదం అని రెండు విధాలు. 'పద సమూహ మనఁబరగ

యుగ్మము కలది' పల్లవి.

ఉదా :- శిశసుండుగా మోకాల సేస వెట్టి వచ్చునా

సరినీపెఁ జిత్తగించి మన్నించవయ్యా [డిరి-564]

ఇందులో సగం అంటే ఏక పదం భగ్నమైనది శిథిలపదం

ఉదా :- ఉపకారి దేవ్యాడు అపకారిగాడు [ఇ-384]

ఈ నిబంధ పదాల్లో సున్నివి ఉంటే శిథిలపదం కాదు.

శిథిలపదం ఏంటే సున్నివి ఉండదు.

అనిబంధ పదం :- కృష్ణమాచార్యుని గేయ సంధుమైన సింహగిరి నరహరి వచనాలు,

పెదతిరుమలాచార్యుని వైగాగ్ర వచన మంజరి గేయాలు భగ్నాగ్ర

పదకోవకు చెందినవి నంటిని.

అన్నమయ్య తరువాత పదకర్త లందిన క్షేత్రయ్య [1626-1684] కాలం

నాటికి సంకీర్తన అనే పదం వాడుకలో భగ్నాగ్ర కూడా క్షేత్రయ్య గానము

శృంగార రస ప్రధానమై, అభినయానుకూలమైన సంగీతాత్మకాలు కావడం వల్ల

'క్షేత్రయ్య పదాలు' అని రూఢి అయింది.

సంకీర్తనం :- త్యాగరాజ వారి కాలంలో సంకీర్తనకే పదమని వ్యవహారం.

'కృతి సశబ్దమే' కీర్తించేది కీర్తనం. 'సమ్యక్ కీర్తనమ్'

[గేయత ఇతి గీతం] పాడబడేది గీతం వేదం చేస్తుంది. కాగా

అవాఙ్మానస గోచరమైన దివ్య శక్తిని కీర్తించి పాడేది సంకీర్తనం

అని డా. వేటూరి ఆనందమూర్తిగారి అభిప్రాయం.[1]

---

1. 'త్యాగరి సంకీర్తన కర్ణము' పుట ; 5.

ఉదా:- చాలనాం బ్రహ్మమిటి సంకీర్తనం టాక్ష,
డాంబెల్ల నడగించు సంకీర్తనం

సంతోషకరమైన సంకీర్తనం
సంతాపమణగించు సంకీర్తనం
డింభుల్వల గక్షించు సంకీర్తనం
సంతతమూ దలాచుడే సంకీర్తనం

సోమడిమి గాచినది సంకీర్తనం
సామమున కెక్కుడే సంకీర్తనం
సోమస్థమిందరికి సంకీర్తనం
సోమాన్యమా విష్ణు సంకీర్తనం

[1-343]

ధాచుకొనే పాదాలకు దగనేజేసిన ప్రాజ్ఞుడివి
ప్రాచినే కీరితి రూప ప్రష్పము టివియయ్యా

వొక్క సంకీర్తనే చాలు వొద్దికై మమ్ము రక్షించగ
తక్కినవి భండారాన ధాచి ప్రండనే

. వెక్కసమగు నీ నామము వేల సులభము ఘనమగు నీమము
దిక్కెవ్వనివీవు కనని తీరని నాభవనము గ్లూ

నా నాలికపై నుండి నానా సంకీర్తనలు
ఘనని నాచే నిన్నుఁ బాగడించితివి
వే నామాలు వెన్నుఁడు వినుతించుచెంతవాఁడ
కానిమ్మని నాకే భృత్యము గట్టితివింతేగ్లూ

[ప-౩౬౭]

. . . యింక నింతటు నుండి నీవ్ర
నరహరి సంకీర్తనము సేయు వాఁ
బర సమానులగాఁగ బరికింప వలను
మగవైరి కృత యుగమున సగ్గ డినులు
నితర నిజధ్యాన నిష్ఠచేమెచ్చు ;
క్రతువులఁ ద్రేతా యుగమున ; నర్చనలఁ
బ్రతిలేని యట్టి ద్వాపరమున నలరు ;
నామూఁడు యుగముల ధ్యానాది విధుల —
నేమేమి నరులకు నిచ్చు నవ్వియును

డొలడొందరుఁడు నిజ సంకీర్తనమునఁ
గలియుగంబున నిచ్చుఁ గాఖ్యన, నీవ్య
పతి లేని వేంకటపతి మీఁద భక్తి ..
నతని చాసుల మీఁద నాతీతి భక్తి
వదలక మనుమని వరదుఁడై సలికె; [1]

కృతయుగంలో ధ్యానం వల్ల, త్రేతాయుగంలో క్రతువుల వల్ల, ద్వాపర యుగంలో అర్చన వల్ల లభించే సమస్త శుభాలు కలియుగంలో హరి సంకీర్తనం వల్లనే లభిస్తాయని అన్నమయ్య సాళ్వ నరసింహరాయలకు సంకీర్తనా ప్రాముఖ్యం తెలియజేశాడు.

కాకతీయ రెండవ ప్రతాపరుద్రుని కాలంలో అంటే క్రీ.శ. 13వ శతాబ్దంలో వెలసిన ఆంధ్ర వచన వాఙ్మయ ప్రథమాచార్యుడైన కృష్ణమాచార్యుడు భక్తిన సంకీర్తన పద్ధతులకు కూడా ప్రపితామహుడు. అదే కాలంలో నెలసిన శైవుల, కర్ణాటకుల వచన రచనలు పట్టి వచన శాస్త్రాలుగా పేరుపొందితే, మహాభక్త శిరోమణి కృష్ణమాచార్యుల కీర్తనలు వచన సంకీర్తనలుగా ప్రసిద్ధి పొందాయి. భక్త్యాత్మకమయిన ఈ రచనల్ని కృష్ణమాచార్యులు వచన సంకీర్తనలని, ధ్యాన సంకీర్తనలని పేర్కొన్నాడు.

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుట; 41.

"దివయదేవ్రని అష్టపదులలో మొదటి ఉద్యానం అనే శిగడగ అను పల్లవిగా, తరువాత ధ్రువమునే శిండం పల్లవిగాను తరువాతి రాగనామ్లు పరిణమించాయి. ఉద్యావాంలో రెండు పంక్తులు, ధ్రువంలో రెండు పంక్తులు ఉంటాయి. చరణాలు పంక్తులు చూప్పున ఎనిమిది ఉంటాయి. అందుకే వాటికి అష్టపదులని పేరు వచ్చింది . . . .

నారాయణ తీర్థుల కాలం నాటికి ఈయన తరంగాల్లో పల్లవి (ధ్రువం) మొదలుకు వచ్చి రెండు పంక్తిగాను, తరువాత రెండు పంక్తులు చిద్యానాలు అను పల్లవిగాను మారి తాళ్ళపాక వారి కాలంనాటి వరకి రెండు రెండు నాలుగేసి పంక్తులుగల మూడు చరణాలతో ముగుస్తుంది . . .

చరణాలు కొన్నిటిలో 3 మాత్రమే కాక 4, 8, 7, 10 కూడ ఉండుట వచ్చాయి. క్షేత్రయ్య నాడు తరువాత త్యాగయ్యాదుల నాడు కూడ పల్లవి, అనుపల్లవి 3 చరణాలు ఉండే సంప్రదాయం వచ్చింది" . . . "క్షేత్రయ్య వరసలు వ్రాసినవారి కీర్తనలలో పదాలలో మూడేసి చరణాలుండటం కనిపిస్తుంది. త్యాగయ్య దీక్షితులు మొదలైన వాగ్గేయకారుల రచనలలో కొన్నిటిలో రెండే చరణాలు కనబడుతుంది. . . . తాళి రోజుల్లో పదం, సంకీర్తనం పర్యాయ పదాలుగా రెండే అర్థంలో ఉండేవి. అవి శృంగార సంకీర్తనలనీ, అధ్యాత్మ సంకీర్తనలనీ రెండు విధాలుగా రాను రాను క్షేత్రయ్య నాటికి శృంగార సంకీర్తనలు పదాలనీ, త్యాగరాజు నాటికి అధ్యాత్మ సంకీర్తనలు కీర్తనలనీ వ్యవహారం రూఢమయింది . . . [1]

---

1. 'ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము' భాగము; 78, 77.

కృతి :- సామాన్యార్థంలో 'కృతి' అంటే రచన అని చెప్పవచ్చు.
కృతి అంటే ప్రయత్నం చేయటం, ప్రబంధం, ఒక చదువు, మెప్పించడం, చదువరి, నేర్పరి వంటి అర్థాలు శబ్దరత్నాకరంలో, ధన్యుడు, కుశలుడు, నేర్పరి, పండితుడు, చేయుడం, క్రియ-పని, ప్రబంధం, గ్రంథం, ప్రయత్నం, వీణ, బిగువైనది సప్తి, ఒక్కొక్క పాదానికి ఐరవై అక్షరాలు గల ఒకానొక చదువు వంటి అర్థాలు సూర్యరాయాంధ్ర నిఘంటువులో కనబడుతున్నాయి. కేవలం సంగీత రచనా ప్రధానమైన త్యాగయ్య గారవలనంటి వాటిని నేడు కృతులని పిలుస్తున్నారు. కాని రూఢిగా పాట అనే పదానికి పర్యాయపదంగా కృతి ని వాడుతున్నారు.

1.3. వాగ్గేయకార లక్షణాలు :- పదంలోని వాక్కును గేయాన్ని చేయగల సమర్థుడు వాగ్గేయకారుడు. శార్ఙ్గదేవుని సంగీత రత్నాకరంలోని ప్రకీర్ణకాధ్యాయంలో వాగ్గేయకారుడంటే ఇలా చెప్పబడింది.

"వాఙ్మాతురుచ్యతే గేయం ధాతురిత్యభిధీయతే
వాచం గేయంచకురుతేయ: స వాగ్గేయకారక:"

పదంలోని వాక్కును మాతువంటారు. మాతువంటే సాహిత్యం; గేయాన్ని ధాతువంటారు. ధాతువంటే సంగీతం. అలాంటి వాక్కును, గేయాన్ని రచింపగలవాడు

వాగ్గేయకారుడవ్వటాడు. సుమారు 16వ శతాబ్దం నుండీ వాగ్గేయకారుని 'బయకారు' అనటం వాడుకలో ఉంది. చాతుర్వర్ణ సామాన్యునికీ, రాసుకామాత్యునికీ 'రాయబయకార' [రాజ వాగ్గేయకారుడు] అనే బిరుదు ఫక్కన్నట్లు తెలుస్తున్నది.

'మాతుశ్చ భ్రాతుశ్చ భగయాఖ్ కరోతి
యస్తం విదుశ్చో భగయకార సంజ్ఞం
తమేవ లోకా బయకార నామ్నా
వదంత్య ప్రభవన సదేన సర్వే.'

అంటే మాతృవ్య, భ్రాతృవ్య అనే రెంటినీ గుర్తించినవాడు భగయకారుడనీ, కానీ ప్రపంచంలో ఉభయకారుడనటానికి బదులు అపభ్రంశ భగయకార శబ్దంతో పిలుస్తున్నారనీ గోవింద దీక్షితులు శబ్ద వ్యుత్పత్తిని వివరించాడు.[1]

1.4. సంస్కృతంలో సంకీర్తనా సాహిత్యం :- తెలుగులోని సంకీర్తనా సాహిత్యాన్ని పరిశీలించే ముందు సంస్కృతాది భారతీయ భాషల్లోని సంకీర్తనా సాహిత్య ఆవిర్భావ వికాసాలను తెలుసుకోవటం అవసరం. భారతీయ తత్త్వం ప్రధానంగా భక్తి తత్త్వం. ఈ భక్తి తత్త్వానికి భగవద్విభూతిని కీర్తించే సంకీర్తన రూపం తోడయింది. ఈ సంకీర్తన ప్రక్రియకు భారతీయ సాహిత్యంలో సమున్నత స్థానం లభించడం

---

1. 'ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము' పుట: 53.

గమనించదగినది. భూగత దేశములలోనే కాదు, ప్రసంగవశాత్తనే భరతుని నాట్యశాస్త్రం వంటి ప్రాచీన గ్రంథమని పండితులు పరిగణించే ఋగ్వేదంలోనే ఉషస్సును, మిత్ర వరుణాది దేవతలను భక్తి తత్పరతతో స్తుతించే గేయాలు కనిపిస్తాయి. ఇక సామ వేదం గానయోగ్యమయినదిగా ప్రసిద్ధమే. నాట్యకళా సంబంధమైన విజ్ఞాన సర్వస్వంగా చెప్పబడుతున్న నాట్య శాస్త్రంలో భరతుడు ధ్రువాగానాన్ని వివరించాడంటే భరతుని కాలం [500-1000 మధ్య] నాటికే ఈ ధ్రువాగానం ఉనికి తెలిసినట్లుంది. నాట్య కళా విజ్ఞానమంతా చెప్పబడిన ఈ గ్రంథం నాట్య వేదంగా పేరొందినది. 13వ శతాబ్దం నాటికే శార్ఙ్గదేవుడు తన సంగీత గ్రంథాలలో చెప్పిన ప్రబంధ రీతులన్నీ గీర్వాణంలో ఉన్నట్లు తెలుస్తుంది. 10వ శతాబ్దంలో వెలసిన అభినవ గుప్తుడు 'అభినవ భారతి' అనే పేరుతో నాట్యశాస్త్రానికి వ్రాసిన వ్యాఖ్యానంలో రాగకావ్యాలనబడే ప్రబంధాలను గూర్చి పేర్కొన్నాడు. పవనదూత కర్తయగు కవికి ఆశ్రయాన్ని కల్పించిన లక్ష్మణసేనుని [క్రీ.శ. 1116 ప్రాంతం] ఆస్థానంలో వెలసిన జయదేవుడు గీత గోవిందమనే మధుర ముక్తక కావ్యంలో రాధాకృష్ణుల భక్తి శృంగారాన్ని అపూర్వంగా అభివర్ణించి తరించాడు. 12 సర్గలు గల గీత గోవిందంలోని గీతాలలో చాలవరకు ఎనిమిది పాదాలున్న పదాకే ఉండటంవల్ల ఈ గీతాలకు అష్టపదులనే పేరు వచ్చింది. ఈ పదాలు రాగతాళ నిర్దేశంతో పాడుతూ అభినయం చేయటానికి వీలుగా ఉన్నాయి. వీటిని పూరీ జగన్నాథ స్వామివారి ఆలయంలో

నేటికీ గానం చేసి ప్రభినయిస్తారని ఊరుద్రగారు వ్రాశారు.[1] ఆ ఉష్ట్రపదులన్నీ రాధాకృష్ణుల ప్రేమ జీవాత్మ పరమాత్మల సంబంధాన్ని చూపుతాయని. గోగ్రహణ గ్రామంలో దివ్య శృంగారాన్ని రంగరించి ఉష్ట్రపదులు చెప్పిన గీత గోవిందకర్త జయదేవుడని తర్వాత వచ్చిన సంపత్సరాలకవతరించిన లీలాశుకుడు [బిల్వమంగళుడు] సంస్కృతంలో పేర్కొనదగిన వాగ్గేయకారుడు. 13వ శతాబ్దానికి చెందిన వాడైన లీలాశుకుని శ్రీకృష్ణకర్ణామృతంలోని శ్లోకాలు సంపూర్ణ భక్తి భావ ప్రభోధకాలైనవి. సంగీత సహితంగా, భజన గోష్ఠులలో గానం చేయబడుతూ నేటికీ ప్రచారంలో వినవస్తాయి.

విదేశాలలో భారతీయ సంస్కృతి వికాసానికి వివేకానందుని వలె నిశ్శబ్దంగా కృషి చేసిన ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 'గీత గోవిందం' 'శ్రీకృష్ణ కర్ణామృతం' శ్లోకాలను, గీతాలను అద్భుతంగా పాడేవారని తెలుస్తుంది.[2] దీన్ని బట్టి లీలాశుకుని భక్తి గానామృత సింధువులో ఓలలాడిన భక్తులెందరో యావద్భారత దేశంలో ఉన్నారని చెప్పవచ్చు.

1.4.2. ఆంధ్ర మరాఠీ భాషల్లో సంకీర్తనా సాహిత్యం :- భారతీయ భాషల్లో భక్తి గీతాలు రచించబడటానికి బౌద్ధ సిద్ధులు తాత్త్విక చర్య గీతాలే కారణమనుకూ

---

1. 'సమగ్రాంధ్ర సాహిత్యం' సంపు - 4 పుట: 15
2. 'మండలి పత్రిక' మాసపత్రిక పుట: 18.

తెలుగు విశ్వవిద్యాలయం
గ్రంథాలయం
తేదీ 16.11.94

రాఘవన్ గారు - "ప్రస్తుత భారతంలో ప్రాంతీయ భాషల్లో ఉన్న ప్రాచీన సిద్ధుల్లాంటి సాహిత్యాన్ని సృష్టిస్తుండగా, తూర్పున షాజా ఉచారబెద్ద సిద్ధులు 'చర్యగీతాలు' అని పిలువబడే తాత్త్విక గీతాలను ప్రతీకాత్మక భాష [సంధ్యాభాష] లో రచిస్తున్నారు. హిందువుల ముఖ్యమైన విధానాన్ని [మార్గాల్ని] భారతీయ భాషల్లోకి సాధువుల గీతాలను సరళం చేసే రీతిలో సమాలోచించే మాదిరి గలను సంగీత పరంపరగాను ఈ చర్య గీతాలు పదాలవలె కూర్చబడ్డాయి [While in the west of India the Jain mystics were producing this kind of electric literature, in the East the Buddhist Siddhas of Sahaja cult were composing in symbolic language [Sandha-bhasha] philosophical songs called charya-gitas; as padas these charya-gitas were all set to music and in a way, may be considered to have paved the way for the emergence of the Hindu Saints and their songs in the Indian languages."[1] అని అభిప్రాయపడ్డారు.

ఇలా భారతదేశంలో భక్తి గీతాలు మొదలయ్యాయి. వంగదేశం భక్తికి కొలాంచి. అక్కడ కృష్ణభక్తిని ప్రతిపాదించినవాడు వల్లభాచార్యుడు.

---

1. 'తెలుగులో పదకవిత' పుట 2.

ఇతడు తన ఇష్టదైవమైన కృష్ణుని 'శ్రీనాథ్‌జీ' అనే పేరుతో స్మరించేవాడు. కృష్ణభక్తితో తన్మయత్వం చెంది వేలాదిలో పదాలు రాసి, ఇతరులను పరవశింప చేసిన సూరదాసు వల్లభాచార్యుని 'అష్టచాప్' అనబడే ఎనిమిదిమంది శిష్యులలో ప్రసిద్ధుడు. వల్లభాచార్యుని తర్వాత వంగదేశంలో కృష్ణభక్తి పారమ్యం పొందినవాడు చైతన్యస్వామి. ఇతడు [క్రీ.శ. 14వ - 15వ] సంస్కృత భాషలో రెండు స్తోత్రాలు మాత్రమే పాడినా, ఇతని శిష్యులు వంగ సంస్కృత భాషల్లో అపారమైన కృష్ణభక్తి సాహిత్యాన్ని సృష్టించారు. ఈ చైతన్య మార్గానికే మధురభక్తి అని పేరు. తన పదాలతో చైతన్యస్వామికి తన్మయత్వం కలిగించే విద్యాపతి క్రీ.శ. 14వ శతాబ్దంలో మైథిలీ భాషలో గాఢాకృష్ణుల భక్తిని ప్రతిపాదించే ఎన్నో పదాలు రచించాడు. ఈ విద్యాపతి శ్రీకృష్ణుని అన్ని విధాలా సరిపోల్చదగిన వాగ్గేయకారుడు. వంగ భాషలో కృష్ణస్తుతులు రచించిన మరొక పదకర్త చండీదాసు. ఈ ఇద్దరు పదకర్తల్ని గుర్తించి ప్రశంసించిన శ్రీ రవీంద్రుల అభిప్రాయాలు గమనించదగినవి —

'రాధాకృష్ణులకు సంబంధించిన భావాత్మకమైన ప్రేమ ప్రపంచసాహిత్యానికి దృశ్యంగా నిలిచింది . . . . ఏ భాషలోనూ తీసిపోని చురుకైన, సొగసైన, మధురమైన కొన్ని ప్రేమ భావగీతాలను ఏ దైవం పేరునయితే రచించాడో ఆ చండీదాసూ, వాక్యానికీ, పదపదానికీ పరిష్కర్తుడైన కళాకారుడు, ప్రేరేపిత గాయకుడు అయిన విద్యాపతీ బెంగాలీ భాషలో రచించిన

ఈ విద్దరి కవ్వల ప్రతిభనుండి సంపూర్ణంగా ఉద్భవించిన కవితాధారుతున్న భావ రూపాన్ని ఇది సెరవేర్చింది' [The desire of the soul for God is there thrown into symbolic figure in the lyrical love Cycle of Radha Krishna . . . . This a Complished lyrical form springs at once to perfect birth from the genious of the first two poets who used the Bengali tongue. Vidyapathi, a Consummate artist of word and line and the inspired Singer. Chandidas in whose name stand some of the sweetest and most poignant and exquisite love lyrics in any tongue."[1]]

ముకుందదాసు మొదలుకొని, సమగ్ర రామదాస స్వామి వరకు మహారాష్ట్రలో భక్త యాభైమంది మహాభక్తులలో జ్ఞానదేవ, నామదేవులు 13-14 శతాబ్దాల మధ్యకాలానికి చెందిన పదకర్తలు. వీరిలో నామదేవుడే తొలిసారిగా అభంగ వృత్తాలనబడే భావగీతాలు రచించి ఏలపించాడు. మహారాష్ట్రంలోని పండరీపుర క్షేత్రంలో వెలసిన విష్ణువును విఠలనామధేయుడని పిలుస్తారు. అన్నమయ్య నాటికే ఏడువందల డెబ్భైమంది చేత పాటించుకొన్నవాడు విఠలుడు.[2]

---

1. 'తెలుగులో పదకవిత' పుట; 24.
2. 'అన్నమాచార్య అధ్యాత్మ సంకీర్తనలు-2' పీఠిక పుట; 44.

లో పొందురంగని నామాంకితంగా అభంగాలు గుచించిన భక్తకవయిత్రిగానీ భద్రాచల రామదాసుగా ప్రసిద్ధుడైన కంచెర్ల గోపన్నతో పోటు సరిగదీగలుగిన భక్తాగ్రేసరుడు. వీరితో తర్వాత రాజస్థానీకి చెందిన మీరాబాయి / 16 వ.శ. ఉత్తార్ధం / గొప్ప కృష్ణ భక్తురాలు. భగవంతుని భక్తగల స్నేహితురాని భక్తకవ పరాకాష్ఠనందుకొని రాజస్థానీ, గుజరాతీ, వ్రజ, హిందీ భాషల్లో దాదాపు పెద్దలం కృతులు కృష్ణభక్తి పొంగ్యంగా రచించి తరించింది. మీరాబాయి భక్తి తత్వాన్ని సూచి శ్రీ అరవిందులవారు -- 'గాయకుడు వేదం గాయకుని ఆత్మచేత దివ్యమూర్తిని [నాథుని] -చేరే అపగ ప్రేమగీతాలుగా రూపొందిన రాజపుత్రరాణి పవిత్ర భావగీతాలు మరొక అద్భుత సృష్టి. [" Another type is created in the perfect lyrics of the Rajput Queen, Mirabai in which images of the Krishna Symbol are more directly turned into a song of the love and pursuit of the divine lover by the soul of the singer" 1] అని కొనియాడారు.

సంత్ కబీరు హిందీ కవులలో సుప్రసిద్ధుడు. తులసీదాసు, సూరదాసు, కబీరుదాసు ఈ ముగ్గురూ హిందీకావ్య జగత్తులో భక్తి, జ్ఞాన, వైరాగ్య, నీతి మార్గాలలో వివిధ రచనలు చేసి ఈనాటి మానవసమాజాన్ని చైతన్యవంతం చేశారు.

---

1. 'తెలుగులో పదకవిత' పుట; 24.

ఉత్తర దేశంలో కబీరు పంథా అనే పేరుతో ఒక విశిష్ట సంప్రదాయానికి కబీరుదాసు ప్రాకారం చుట్టాడు. ప్రయాగ నివాసి అయిన రామానందగురువు [14 వ.శ.] కబీరు గురువు.

సూఫీ మార్గీయులు మన దేశానికంటించిన మధురభక్తిని సొమ్ము సొంతంగా తన మధుర వాణితో ప్రజలకు పంచిపెట్టిన మహాసేవకుడు భక్త కబీరు. అంతే కాదు వేదాంత సాహిత్యంలో వ్యంగ్యరచనా ధోరణికి పునాది కబీరే అన్నాడని చెప్పవచ్చు. ఈ విధంగా ఉత్తర హిందూస్థానంలో కృష్ణభక్తి ప్రభోదితాలైన గీతాలు వినివిని గుర్తింపబడుతుండగా భక్తిగీతాలపెరుగు సహకరించగా సాహిత్యం అభివృద్ధి చెందడం మొదలయింది.

1.4.3. తమిళంలో సంకీర్తనా సాహిత్యం :- ఉత్తర భారతదేశంలో విస్తృత వ్యాప్తిని పొందిన కృష్ణభక్తి దక్షిణ దేశానికి కూడా వ్యాపించడంతో ఇంతకు ముందే వైష్ణవ భక్తి జీర్ణించుకున్న దక్షిణ భారతదేశంలో కూడా కృష్ణ భక్తికి ఇంతచేసి ఆదరణ లభించి, దేవ్వాణి భాషలోనే కాకుండా తమిళ, మలయాళ, కన్నడాదుల భాషల్లో భక్త్యాత్మకమైన సంకీర్తనా సాహిత్యం విబ్బడి ముబ్బడిగా అభివృద్ధి చెందింది. ఈ విషయాన్నే రాఘవన్ గారు — 'ఉత్తర భారతాన్నుండి చుట్టుకొంటూ వస్తున్న కృష్ణభక్తి దక్షిణభారతాన్ని పూర్తిగా చుట్టివేసింది. దివ్యదేవుని ప్రభావం వల్ల సంగీత, నృత్య, నాటకాదుల ద్వారా దక్షిణభాషలైన తెలుగు, కన్నడ,

తమిళ, మలయాళాలలో పదకవిత వ్యాప్తి చెందింది. భక్తి సగమైన ప్రాపంచిక కథలూ, నాటకాలూ ఈ భాషల్లోనూ, సంస్కృతంలోనూ రచించబడ్డాయి. కీర్తన మరియు భజన ముఖ్యంగా మహారాష్ట్రనుండి ఎంకేంది. బెంగాల్ నుండి మరికొంత విస్తృతమైన పరిధికి అంటే బీజ ప్రాంతంగా ఉన్న ఈ భక్తి స్థానంలోకి వేరే చోటినుండి క్రొత్త నీటి రాక ఉన్నతమైన క్రొత్త భక్తి పరమైన సంగీత, నృత్య, నాటకాలకు బలవర్ధకమైన ఆహారమయింది / "The cycle came (from north) full round and reached South India again. Through music, dance and dance - drama the influence of Jayadeva spread both words and in Telugu, Kannada, Tamil and Malayalam. Universal stories and plays on devotional themes were composed in Sanskrit and these languages. Krishna and Bhajana flowed from Maharashtra chiefly and from Bengal to some extent, so that on a soil already, the seed-bed of Bhakti the flow of these fresh waters from other areas, fed for such new crop of devotional music and dance drama"[1] అని వివరించారు.

---

1. 'తెలుగు పదకవిత' పుట; 25

జైన బౌద్ధ మతాలను పరిత్యజించాలి కొంతమంది సుమారు 7వ శతాబ్దం నుండి తమిళనాడులో శైవ మతానికి ఆదరణ క్రమంగా పెరిగింది. వైష్ణవ మతం కూడా అదేమాదిరిగా ప్రాచుర్యానికి వచ్చింది. "ఒక వైపు శైవము, మరియొక వైపు వైష్ణవమును ప్రబలుచుండిన కాలమది. శైవ సమయాచార్యులకు నాయన్మారులనియు, వైష్ణవ మతాచార్యులకు ఆళ్వారులనియు వ్యవహార నామములు కలిగెను . . . . . మత విద్వేషక వాదములలో మునిగిపోయిన నాయన్మారులు కాని, ఆళ్వారులు కాని స్వతంత్ర గ్రంథములు సంతరించక పోయినను, భక్తి రస ప్రధానమగు గీతములనేకమును వెలయించిరి. ఆ భక్తి గీతములే తరువాతి కాలమున సంకీర్తనము చేయుటకు గ్రంథ రూపమున వెలువడెను. శైవ గీత కదంబమునకు తిరుమఱ్ఱై అనిరి, వైష్ణవ గీతికా సందోహమునకు నాలాయిర దివ్య ప్రబంధమని అనిరి. వ్యవహార నామములు కలిగెను. కనుక శైవ వైష్ణవ మతాచార్యుల యుగమున ప్రచారములోనికి వచ్చిన తమిళ సాహిత్యము మధురగేయమగుటయే, భక్తి రస ప్రధానమై యున్నదనుట సమంజసము. ఆళ్వారులగాని, నాయన్మారులగాని సంస్కృత భాషాభిజ్ఞులైనను భక్త్యుద్రేకమున వారు ప్రజల భాష యగుటచే గీతములు పాడిరి."[1]

---

1. 'తమిళ సాహిత్యము - దక్షిణ భారత సాహిత్యములు' ప్రకటన; పేజీ, 26.

నయనారులు [శైవ మతానికి చెందిన సిద్ధ భక్తులు] లాగు గొప్పవాడైన మాణిక్య వాచకరు [సుది నిగుడనామం. అసలుపేరు వాదత్తనంగగ్] గొప్పని గానుల పాటలు [అచ్చని గాయలాడే సుందర్లగాలు స్త్రీలు చెప్పే సుళుక్కు] గొబ్బి పాటలు జోలపాటల వంటి దేశి కవితా శైలిని సంబంధించిన అనేకాంశాలతో మధురగ కవితలు వెలువించాడు. వైష్ణవం కూడా శైవం మాదిరిగా ప్రాచీనమైనదిగా. గుర్తించబడుతూ ముఖ్యంగా తమిళ దేశంలో విశిష్టమైన్నది. మత వ్యాప్తికి ఆళ్వార్లు ఎంతో తోడ్పడ్డారు.[1] 'ఆళ్వారు' అనే తమిళ శబ్దానికి 'జ్ఞాన సముద్రమందు మునిగి తేలినవాడు' అని అర్థం. "The word 'Alwar' has peculiar significance of its own, It means one who has sunk into the depths of his existence or one who is lost in rapturous devotion to the Lord. It is a word quite descriptive of all God intoxicated man"[2] అని 'Grains of Gold' అనే గ్రంథంలో శ్రీ ఫర్. ఎస్. దేశికచే రచించబడిన ఆళ్వార్ పదాన్ని నిర్వచించాడని డా. యస్. టి.వి. గోపాలాచార్యులు 'భక్తి ప్రపత్తుల సంగమ తీర్థము శ్రీ విష్ణు చిత్తులు' అన్నే తమ వ్యాసంలో పేర్కొన్నారు.

---

1. 'తమిళ సాహిత్యము – దక్షిణ భారత సాహిత్యములు' పుట; 26.
2. 'ముముక్షుల్' [శ్రీ లక్ష్మీనారాయణ మహోత్సవ ప్రత్యేక సంచిక] పుట; 77.

దక్షిణాదిలో శైవమతానికి నయనార్లు ఎలాగంటే వైష్ణవ మతానికి ఆళ్వారులు అలాంటివారు. వైష్ణవ మతంగా సిద్ధి పొందిన సుప్రసన్న భక్తులను ఆళ్వారులంటారు. క్రీస్తుశకం 7-9 శతాబ్దాల మధ్య కాలంలో తమిళ దేశంలో వెలసిన పొయ్గై, భూదత్త, పేయాళ్వారు, తిరుమళిశై యాళ్వారు, నమ్మాళ్వారు, కులశేఖరాళ్వారు, పెరియాళ్వారు, తొండరడిప్పొడి, తిరుప్పాణి, తిరుమంగై యాళ్వారు మధుర కవి (నమ్మళ్వారు గానించిన పాశురాలకు రాగం కూర్చి ప్రజాహితార్థం పెండి నిలిపించినవాడు), గ్రీ గోదాదేవి అనే తరి పన్నెండు మంది నిష్ణు భక్తులకు 'ఆళ్వారులు' అనే పేరు ముఖ్యంగా ఉంది.

అందుకే తెలుగులో వీరిని సన్నిధ్ధరాళ్వారులని వ్యవహరిస్తారు. సన్నిధ్ధరాళ్వారులనే దివ్యసూరులని, నిత్యసూరులని, పరమయోగులని పేర్కొన్నారు. వీరి ఆళ్వారులు రచించిన పాశురాల సంపుటికే 'దివ్య ప్రబంధ' మని పేరు. అందులో వైష్ణవ కీర్తనలు గల వాటిని భాగాలున్నాయి. అందువల్లనే దానికి నాలాయిర ప్రబంధమని కూడా పేరు. అంటే నాలుగు వేల పాశురాలు (ద్రవిడ భాషలో ఉన్నవాటిని రచింపబడిన విష్ణు పారమ్య స్తోత్రాలు) ఉన్న గ్రంథమని అర్థం. వీరి ఆళ్వారులలో నమ్మాళ్వారు శ్రేష్ఠుడని ప్రతీతి. ఆళ్వారులలో ఏకైక మహిళ, మహా విష్ణు భక్తురాలు శ్రీ ఆండాళ్ (గోదాదేవి). శ్రీ ఆండాళ్‌కు 'కుడై' అనే పేరు కూడా వుంది. "చూడికుడుత్త నాచ్చియార్" అని తమిళం. విష్ణుమూర్తి ఈమెను స్తుతిస్తూ (32-246) సంకీర్తన కూడా రచించాడు.

ద్రవిడ దేశంలో శ్రీ మహా విష్ణువు వాహనమైన గరుడుని అంశతో పుట్టిన మహాభక్తుడు విష్ణుచిత్తుడు. ఇతనికే పెరియాళ్వారు' అని పేరు. ఇతని పెంపుడు కూతురైన గోద శ్రీరంగనాథుని మీది భక్తి పొంగివస్తున్నట్లుగా మూడొందల పాశురాలు పాడింది. ఈండాళ్ భక్తి గీతాలు భారతీయ సాహిత్యంలో ఉత్తమోత్తమాలైనవి. వీటినే 'తిరుప్పావై' అంటారు. ఈ తిరుప్పావై లోని పది పాశురాలను ముద్దుపళని స్పష్టమని రూపంలో తెలుగులోనికి కే.వి.వి. కృష్ణారావు, డి. నాగయ్యగారు వ్రాశారు.[1]

శ్రీ ఈండాళ్ భక్తి తత్త్వాన్ని చూచిన తమ అభిప్రాయాలను శ్రీ రంగవిలాసులు వారు విశదీకరించారు – 'కృష్ణుని యొక్క వధూభావం తనదను భావించుకొన్న దక్షిణ భారత [తమిళ] రచయిత్రి చేత వ్రాయబడింది. ఇప్పటికీ స్వచ్ఛమైన నిదర్శనంగా ఉంది' ["This (Krishna bhakti) is given still more direct turn by a Southern poetess (Andal) is the image of her self as the bride of Krishna."[2]]

ఈ విధంగా తమిళదేశంలోని శైవ, వైష్ణవ భక్తి కవులు సంస్కృత భాషా తెలిసినప్పటికీ వృత్త రచనలు చేసినప్పటికీ వారికి తమ తమిళభాషపై మిండే

---

1. 'తెలుగు సాహిత్య సమీక్ష' సంపు: 2 పుట: 436.
2. 'తెలుగులో పద కవిత' పుట: 26.

సోదరాభిమానాలు మెండు. ఈ భక్త కవులు వెంవరించిన పుట్టెత్త గీతాలు పెడుకోటానికి అనువుగా వుండటం విశేషం. ఇంకా తమిళనాడులో అశీతేవారమే దివ్య ప్రబంధాలు దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి నాడని పర్వదినాల్లో పారాయణం చేయబడుతుండేవి. ఇక ఈ తమిళనాడులో మలయాళం చాలాకాలం పరకు కలిసి వుండటం వల్ల స్వల్పాధికంగా భక్తి ప్రధానమైన సంకీర్తనా సాహిత్యం వెలువడకపోయినా ఓలుకుతగు సెగ్గుమాళ్ పొట్టు /పొట్టులు అంటే సీస పద్యాదులు వంటివి/[రోకటి పోటును], ఉచ్చుతగు వుగాని పాట్టు, రామకథ పాట్టు, ఐదవ కుట్టి పిళ్ళ పాఠ్ పాట్టు వంటి కొన్ని పాటలు మాత్రం మలయాళ భాషలో ప్రచారంలో వున్నట్లు తెలుస్తోంది. వీటి ఆధారంగా ప్రాచీన మలయాళ వాఙ్మయంలోని మణిప్రవాళ శైలిలో రచింపబడిన కృష్ణగాథ పేర్కొనదగినది. ఈ రసవత్కావ్యాన్ని రచించిన కవి -గోపీ పేరు తెలియకపోయినా అతడు గొప్ప భక్తుడే కాక మంచి ఉచితజ్ఞుడని తెలుస్తోంది.

తర్వాత 16వ శతాబ్దంలో 'పాట్టు కథ' అనబడే 'కృష్ణగీత' ప్రాచుర్యమయింది. 'కృష్ణ నాట్టం' అనేది జయదేవుని గీత గోవిందాన్ని అనుసరించి ప్రాచుర్యంలోనికి వచ్చిందని పండితుల అభిప్రాయం.[1]

1.4.4. కన్నడంలో సంకీర్తనా సాహిత్యం :- తమిళ దేశంలాగే కన్నడ సీమలోనికి

---

1. 'మలయాళ సాహిత్యము-దక్షిణ భారత సాహిత్యము' పుట: 143.

చెందిన సిద్ధ భక్తుల [నయనార్లు], వైష్ణవ మతంలో సిద్ధి పొందిన ప్రసన్న భక్తుల [ఆళ్వారుల] భక్తి కన్నడ దేశానికి వ్యాపించి అక్కడ కూడా ఉద్యమాలలో అభివృద్ధి చెందాయని చెబుతూ గోపువన్ గారు - 'వలనాడుకు చెందిన శివభక్తులు లేదా వీరశైవులను సృష్టించిన నయనార్లు, ఆళ్వారుల భక్తి ప్రభావం ప్రక్కనున్న కన్నడ దేశానికి వ్యాప్తి చెందింది' / "The impulse spread from Tamilnadu to adjacent Karnataka where comparable to the Nayanars and Alwars, two groups of Saints arose the Virasaivas or Lingayats and Haridasas"[1] అని పలికారు.

13వ శతాబ్దంలో ఉడిపి పట్టణ సమీపంలో ద్వైతమత సిద్ధాంతాన్ని స్థాపించిన శ్రీ మధ్వాచార్యులు [క్రీ.శ. 1199-1303] ఉపదేశించిన వైష్ణవ మతానికి బసవేశ్వరుని లాగా భాగవత ధర్మాన్ని ప్రచారంలోకి తెచ్చాడు. మధ్వాచార్యులకే ఆనంద తీర్థులని పేరు. దాసకూట నిర్మాత అయిన నరహరితీర్థులు వీరి శిష్యుడు. పద్మనాభతీర్థులు మరొక శిష్యుడు. ఈ పద్మనాభతీర్థులు శిష్యుడే శ్రీపాదరాయలు [1451-] దేవర నామాలనే పేర కన్నడంలో కీర్తనలు రచించి వాటిని భూతాసమయంలో పాడించే సంప్రదాయాన్ని ప్రవేశపెట్టిన ఘనత శ్రీపాద రాయలకు దక్కింది.[2]

---

1. 'తెలుగులో పదకవిత' పుట; 26
2. 'కన్నడ సాహిత్యము - దక్షిణ భారత సాహిత్యములు' పుట; 102.

'రంగవిఠల' మకుటంతో లభించిన వీరి కీర్తనలలోని సుదీర్ఘత, భాషా ప్రౌఢిమ, భక్తి శృంగారాలతో నిర్వహించబడి స్తోత్రమను ధ్వనింపజేస్తుంటాయి. శ్రీకృష్ణ దేవరాయల కాలంలో విజయనగర సామ్రాజ్య కర్ణాటకానికి గొప్ప తపస్సంపన్నుని స్థాపనపోస్తూ గాయకులుచేత పూజింపబడిన తపస్సంపన్నుడు వ్యాసరాయస్వామి శ్రీపాదరాయలు ముఖ్య శిష్యుడు. వీరిని వందలకొద్ది వ్యుత్పత్తిమైన కీర్తనలు రచించి దాసకూటాన్ని ఉన్నత స్థాయికి తెచ్చిన శ్రేష్ఠుడు.[1] క్రీ.శ. 11వ శతాబ్దంలో కన్నడ దేశంలో నగహతి తీర్థులుచేత ప్రారంభింపబడిన హరిదాస కూటమిని క్రీ.శ. 15వ శతాబ్దంలోని శ్రీపాదరాయలు వర్ధిల్ల జేశాడు. తత్పూర్వ వైష్ణవ భక్తి తత్త్వాన్ని కర్ణాటక వాగ్గేయకారులు సంస్కరించిన దేశం నలువైపులా వ్యాపింపజేసిన వ్యాసరాయలు ప్రియశిష్యులలో ప్రముఖులు, గమ్యుడు, మహా పండితుడు, వాగ్గేయకార చక్రవర్తి పురందరదాసు. 'దాసులంటె పురందర దాసులయ్య' అనే పొగడ్తను తన గురువుగారి నుండి పొందిన ధన్యుడు. ఇతడు ఈ దాసకూటంలో కర్ణాటక సంగీతానికి పితామహుడు, ఆది గురువు. ఇతని కాలం క్రీ.శ. 1484 - 1564 అని, 1470 - 1564 అని పండితుల మధ్య భిన్నాభిప్రాయాలున్నాయి. ఎన్నమన్న మొత్తం రెండు వేల సంకీర్తనలు రచించితే పురందరదాసు 'నాలుగు లక్షలా డెబ్భై ఐదు' వేల పదాలు [దాసర కృతిగళు] రచించాడని కన్నడ పండితులు చెబుతున్నారు

---

1 'కన్నడ సాహిత్యము - దక్షిణ భారత సాహిత్యములు' పుట: 103.

ప్రసిద్ధ కన్నడ విద్వాంసులు గడినయోగం రామక్రిష్ణ శర్మ గారు.. "పురందరదాసు వ్రాసినన్ని కీర్తనలు మరెవ్వరూ వ్రాయలేదు. కీర్తనలతోపాటు 'సూళాదిలు' 'ఉగాభోగము' లను గూడ అతడు రచించెను. జావి యొక నిర్దష్టమైన పాటలు. పురందరదాసు కర్ణాటక సంగీతాభ్యాసమునకు చక్కని ప్రణాళిక నేర్పరచి దక్షిణ భారతమునకే చిరస్మరణీయుడైనాడు"[1] అని వ్రాశారు.

అన్నమయ్య పురందరదాసులు క్రీ.శ. 15వ శతాబ్దం ఉత్తరార్ధంలో సమకాలికులైన భక్తులు. అన్నమయ్య భాష తెలుగు, భక్తి శృంగార రస భరితం. ఇష్ట దైవం శ్రీ వేంకటేశ్వరుడు. పురందరదాసులవారి భాష కన్నడం, భక్తి వాత్సల్య ప్రధానితం. ఇష్ట దైవం శ్రీ క్రిష్ణుడు. శ్రుతి, స్మృతి పురాణ రహస్య ప్రతిపాదికాలైన పురందరదాసుల వారి కృతులకు కీర్తనకారుడైన రమా రమణుడైన శ్రీ క్రిష్ణదేవరాయల గురువులైన శ్రీవ్యాసరాయలు విద్వన్మండల మధ్యంలో ప్రసాదించిన 'పురందరోపనిషత్' అనే బిరుదు పురందరదాసులు వారి సాహిత్యానికి వున్న స్థానానికి అద్దం పట్టుతోంది.[2] పురందరదాసు ప్రభావాన్ని గూర్చి విశిష్టంగా చెబుతూ రాఘవన్ గారు 'కన్నడ ప్రాంతంలో కూడ హరిదాసులుగా పేరుపొందిన ముఖ్యంగా సంగీత పరంగా స్థానం పొందిన

---

1. 'కన్నడ సాహిత్యము – దక్షిణ భారత సాహిత్యములు' పుట; 103.
2. 'పురందరోపనిషత్' 'ముందు మాట' పుట; 7.

విష్ణుభక్తుల మీద కర్ణాటక సంగీత ఔద్ధ్యమం ఆధారపడింది. మనం గొప్పదైన ఈ పద సాహిత్యకారులలో పురందరదాసు ఆధునిక కర్ణాటక సంగీత స్థాపనునిగా ఆదరించబడతాడు. ఆతని పదాలు, వాడిన సగళి, భావోద్వేగం తర్వాత త్యాగరాజుకు దోహదమయ్యాయి. నాలి భక్తి, నీతి బోధలు, ప్రసిద్ధమైన నుడికారాలు, ఆలోచనలు, వ్యంగ్యోగణాలు, తాత్త్విక సత్యాలు గుర్తింపదగినటువంటివి' [" The Karnataka movement based on Vishnu - devotion that of the Haridasas, became widely known in non - Kanarese areas also, chiefly through its association with music. The great art of the pada - Singers of this school purandara dasa [1480 - 1564] is revered as founder of modern Karnataka music . . . . His padas, the model and source of inspiration for Thyagaraja, are remarkable for their devotion, moral teachings, popular sayings, wit and satire and philosphical truths." 1] అని పలికారు.

పురందరదాసుల మాదిరిగానే వ్యాసరాయల ముఖ్య శిష్యులలో

---

1. 'తెలుగులో పద కవిత' పుట; 27.

కనకదాసు కూడా పేర్కొనదగిన వాడే. ఇతని తర్వాత 17వ శతాబ్దాంతంలో దాసకూటమి స్థాపించినప్పుడు 18వ శతాబ్దంలో ప్రసన్న వేంకటదాసు, గోపాలదాసు, విజయదాసు, జగన్నాథ దాసులు అనేక కీర్తనలు వ్రాసి, పాడి దాసకూటమిని పునరుద్ధరించి కన్నడదాసపరంపరకు సమున్నత స్థానాన్ని కల్పించారు.

1.4.5. <u>తెలుగులో సంకీర్తనా సాహిత్యం</u> :- తమిళంలో ఆళ్వారులు, నయనార్లు రచించిన పాశురాలు, సంస్కృతంలో జయదేవుని దివ్య పదులు, ప్రాకృతంలో వేంకటమఖి, మైథిలీ భాషలో విద్యాపతి, వంగ భాషలో చండీదాసు రచించిన పదావళి, హిందీలో తులసీదాసు, సూరదాసు, కబీరుదాసు, మీరాబాయి గీతాలు, గుజరాతీలో నరసింహమెహతా గేయాలు, మరాఠీలో నామదేవ్, తుకారామ్ అభంగాలు, కన్నడ భాషలో పురందరదాసు, కనకదాసు, ప్రసన్న వేంకటదాసు, గోపాలదాసు, విజయదాసు, జగన్నాథ దాసు రచించిన గీతాలు సంకీర్తన ప్రక్రియకు కొన్ని దృష్టాంతాలుగా చెప్పవచ్చు.

అలాగే తెలుగు సాహిత్యంలో భక్తి భావాన్ని తమ వాక్ప్రసూనాలతో అర్చించిన వాగ్గేయకారులలో కృష్ణమాచార్యులు, అన్నమాచార్యులు, క్షేత్రయ్య, భద్రాచల రామదాసు, మునిపల్లె సుబ్రహ్మణ్య కవి, త్యాగరాజు, సారంగపాణి వంటి సంకీర్తన కర్తలు ముఖ్యులు.

పై సంస్కృతాది భారతీయ భాషల్లోని సంకీర్తన వాఙ్మయము ఆవిర్భావ వికాసాల పరిశీలన సారాంశానుసారం ఏ సాహిత్యంలోనైనా పదపద్య కవితలలో పదమే ముందు పుట్టిందనే విషయం అందరి దృగ్గోచరాన్ని పొందిందని చెప్పనవ్వదు. అలాగే తెలుగు సాహిత్యంలోనూ పదమే ముందు పుట్టింది. తెలుగు కవిత్వం 11వ శతాబ్దంలోని నన్నయ భారతంతోనూ ప్రారంభమై నన్నయ ఆదికవిగా పరిగణింపబడినా అంతకంటె సవాడు దేసినమైన తెలుగు కవిత డికంటే ఉందని అదే పదకవిత అని దాన్ని దేశి అని గుర్తించగలని తెలుస్తుంది. మార్గ, దేశి అని కవిత్వం రెండు విధాలు. సంస్కృత లక్షణాలను గురించి పండితులచే రచింపబడిన దానిని మార్గ కవిత్వమని, లక్షణాలతో సంబంధం లేకుండా తమ హృదయ రుచిని అనుసరించి సామాన్య జనులచే వెలువరింపబడే దాన్ని దేశి కవిత్వమని చెప్పవచ్చు.[1] మార్గ, దేశి అనే రీతులు మొదట సంగీత శాస్త్ర గ్రంథాల్లో సంగీత పరంగా చెప్పబడ్డాయి.

"శార్ఙ్గ దేవుని సంగీత రత్నాకరమున బ్రహ్మోదులచే మార్గితమై [అన్వేషింపబడి స్థాపితమై] యీశ్వరుని సమక్షమున భరతాదులచే ప్రయోగింపబడినది మార్గమనియు, నాయా దేశములందు జనులకు రుచిచే హృదయ రంజకమగునది దేశి యనియు దెలియుచున్నది."[2] ఆ తర్వాత

---

1. 'మార్గ దేశి కవిత్వములు - ఆంధ్ర వాఙ్మయారంభ దశ' పుట; 3లో.
2. 'మార్గ దేశి కవిత్వములు - ఆంధ్రవాఙ్మయారంభదశ' పుట; 3లో.

ఈ పద్ధతి సాహిత్యానికి కూడా వర్తింపబడింది. మార్గదేశీ అనే పదాలను తెలుగులో కవిత్వపరంగా మొదట ప్రయోగించిన కవి 12 వ శతాబ్దంనాటి నన్నె చోడుడు.[1]

"శౌర్ణ్ణ దేవ్యాడు సంగీత రత్నాకరమున గాన గాంధర్వములను గూర్చి వివరించుచు గానము నిబద్ధము, అనిబద్ధము అని రెండు తెలుగుచున్ సూచించెను. గాంధర్వగానమును మార్గదేశీ భేదముల కపర రూపములని కూడ నాతడు తెల్పియుండెను. కవిత్వ విషయమున మార్గ పద్ధతిలోగూడ నీ రెండు తెలుంగులు గోచరించునని చెప్పవచ్చును. ఒకటి కేవల లక్షణోము సాధియైనది. రెండవది యించుక స్వాతంత్ర్యచ్ఛాయలతో గూడినది. నన్నయ కవితా పద్ధతి మొదటి దానికిని, నన్నె చోడునిది రెండవదానికిని లక్ష్యములు కాజాలును. పాట్కరికి సోమనాథుడు గుర్తించిన బసవపురాణ పండితారాధ్య చరిత్రలు ప్రధానముగా దేశి మార్గమునకు సేందినవి."[2]

"నన్నయకు పూర్వము శాసనములందు పద్యములే కాక కొన్ని పదశేష కొన్ని పదములు కూడ నుండి యుండునని తలంచుటకవకాశమున్న మాట నిజమే. . . . శాసనములందు శిలాక్షరములై కొన్ని పద్యములు కనపడ్డటయే కాక పద్య సర్వ

---

1. 'కుమార సంభవము' ప్రథమా: పద్య: 8.

2. 'మార్గదేశీ కవిత్వములు' – 'ఆంధ్ర వాఙ్మయారంభదశ' పుట: 382.

దేవాదులగు పండిత కవులు కొన్ని కావ్యములను గూడ గణించి గుణగణనలు కొందరు చెప్పుచున్నారు. మతేతరు దేశిమార్గమునకు డొంకిన సుగమముగా, పోటు లిప్పుడు విరివిగా నుండెనను కల్పనాంగమున్నది" 1

"నన్నయ భారతికి పూర్వము తెగువోడు బావా, మధ్యాక్క గవా, గగడంబు కవులు గలిస్తూగడే వాగు. సీస పద్యానికి ముడి ఛగదస్సనిపించే ఛగదస్సులా పోటులుండేవి." 2 నన్నయ కాలంలాంటి సదాలెలాగంటివో మనకు తెలీదు. కాని "నన్నిచోడుని కాలమునాటికి [క్రీ.శ. 11వ] శతకములు పెరుగగా, గౌడు గేతములు బా ఉండేవని . ఉదయన సత్కవుల వల్ల తెలుస్తుంది." 3 తెలుగు దేశీయ ఛందమైన ద్విపదను సమాదరించిన పాల్కురికి సోమనాథుడు తన కాలంలోని పదాలను పేర్కొన్నాడు. సోమనాథుడు తన బసవపురాణానికి "ఈతత సకల పురాతన భక్త గేహార్థ సమితి నిచే మాత్సక" 4 అని చెప్పి తర్వాత పండితారాధ్య చరిత్ర వాడ ప్రకటణంలో ...

---

1. 'ప్రోజ్జన్నయ యుగము - ఆంధ్ర వాఙ్మయారంభదశ' పుట; 388.
2. 'దేశి సారస్వత విభూతి' కిన్నెర [డిసెంబర్ 1972] పుట: 553.
3. 'దేశి సారస్వత విభూతి' కిన్నెర [డిసెంబర్ 1972] పుట; 553.
4. 'బసవ పురాణము' ప్రథమా పుట; 9; పాద; 180.
   [వావిళ్ళ ప్రతి]

"మది నుబ్బ సంసారమాయాస్థపంబు
పదములు, పర్వత పదము, లానంద
పదములు, శంకర పదముల్, నివాళి
పదములు, వాలేసు పదములు, గొబ్బి
పదములు, వెన్నెల పదములు, పెడ్లి
వర్ణన మణిగణ వర్ణన పదము
లర్ణవ ఘోషణ ఘూర్ణిల్ల చుండ"

అని పదాలను పట్టిక రూపంలో పేర్కొంటూ శివరాత్రి రోజు శ్రీశైల పర్వతా రోహణ చేసే శివభక్తులు పాడినట్లు చెప్పాడు.[1] కాని పొల్కురికి సోమనాథుడు పైన పేర్కొన్న అనేక పదాలకు లక్ష్యాలు ఈనాడు లేకపోయినా దేశి ఛందస్సయిన ద్విపదకు అధిక ప్రాధాన్యం ఇచ్చి కవిత చెప్పిన దేశి కవి సోమనాథుడే. అటునా తెలుగు దేశంలో నన్నయకు పూర్వం కూడా అనేక దేశి రీతుల్లో పద కవిత్వం ఉండేది. దీనికి రుజువ్వ కూడా వున్నది. తరువోజ, సీసం, మధ్యాక్కరలు అనే దేశీయ ఛందస్సులు వాడబడిన నన్నయకు ముందు శాసనాల వల్ల ఈ విషయం తెలుస్తున్నది. తరువోజ, సీసం, మధ్యాక్కరలు

---

1. 'పండితారాధ్య చరిత్ర' పుట: 511 ; పాదా: 4 నుం 11.
[పాఠ ప్రకరణం]

కొంతవరకు నిబద్ధ ఛందస్సులలో ఉండటంవల్ల వీరి శాసనాల్లో చాలను చేసుకున్నాయి.[1] కాని అనిబద్ధాలుగా పండితులచేత నిరసింపబడిన పదాలు తెక్కింపులలోకి రాని కారణంగా నిలకడలేక నశించాయి. ఇది నిస్సందేహమన్నది శ్రీ పాద గోపాలకృష్ణమూర్తిగారు — "ఏ వాఙ్మయంలోనైనా పోతనకి ముందూ పద్యాలు తరువాతానూ. కనుక తెలుగులో నన్నయగారికి ముందు పోతను పుట్టి ఉండాలి, రాజుల పోషణ గల సభా వాఙ్మయమే చాలా మన్నుకు పిలమై పోగా, జానపదుల వర్ణింపు మీద ఆధారపడిన పాటలు ఎలాగ నిలబడగలవ్వో అని స్పష్టం చేశారు. అయినా మానవుడు పుట్టి సహజ సిద్ధ సంతోష దుఃఖాల అనుభూతిని పొంది అప్రయత్నంగా వచ్చినకంగా వెలువరించిన పదాలకు పామర ప్రజలే పట్టుకొమ్మల్లా ఆధారమయ్యారని తెలుస్తుంది.[2]

"నన్నయ నాటికి తెనుగున నెలకొన్న రచనములు పోతలు, పదాలు, పిలుపు, జోలలు, అర్ధ చంద్రికలు మొదలగు గేయ రచనములును, అక్షర గణములతో గావ మాత్రా గణములలో నిబద్ధములగు అక్కరలు, గగడులు, సీసములు, గీతములు, మండిరి, తరువోజు, ద్విపద మొదలగు పద్య వచనములును, వాని ప్రకృతులునునై యుండును."[3]

---

[1] 'ప్రాఙ్నన్నయ యుగము- ఆంధ్ర వాఙ్మయారంభదశ' పుటలు: 346, 367, 413.

[2] 'దేశీ సారస్వత విభూతి' పుట: 557.

[3] 'దేశీ సారస్వత విభూతి - కిన్నెర [డిసెంబరీ 1953]' పుట: 557.

"చిత్ర కవి పెద్దన గుణాభి మద్దుగ నిల్చి విస్తరమునను కవిత్వ
భేదమునను బేర్కొని యత్యద్భుతమగు వేచ్చు సుదమూ, దగుళ్ళడు, సీగ
మొదవైనని దేశి రచనలగుచు మద్దుగ కవితాగౌష్ఠికుడు నిలిచెనని చెప్పుగను."[1]

నవీన గుట్ట సనాథుడు నాచన సోమన ఉత్తర హరి వంశాన్ని కొండుగడం వసుంధర
విలాసమనే ప్రబంధాన్ని కూడా రచించినట్లు తెలుస్తున్నది. ఈ నేటికాలపు ప్రస్తావన
శాస్త్రిగారు నాచన సోమనాథుని వసుంధరా విలాసమునకు సంక్షిప్త రూపమని
పొటను ఉత్తర హరి వంశమనే వీరికలదు చెప్పుకొనిరి.

"వేణు గానము వెన్నెల తేట
రాణి మీరగ గమణులు పలుకు
ప్రాణమైన సీన బ్రావ్ణుని నోట
వీణలు మెత్తగు శ్రీశైలమనెను"[2]

తెలుగులో సంకీర్తన వాఙ్మయం అన్నమయ్యకు రెండు శతాబ్దాలకు
పూర్వం అంటే 13వ శతాబ్దం చివర కృష్ణమాచార్యులతోనే ప్రారంభమైంది.
నియమబద్ధమైన సాహిత్యం నన్నయ భారతంతో ప్రారంభమైనవిధంగా ఆంధ్ర
వచన వాఙ్మయ ప్రథమాచార్యుడైన కృష్ణమాచార్యులు అనిబంధరూపమైన

---

1. 'ఆంధ్ర వాఙ్మయారంభదశ' పుట ;328.
2. 'ఉత్తర హరి వంశము' పీఠిక-పుట; 8.

వైష్ణవ వచన సంకీర్తనలను రచించి ప్రసిద్ధి పొందాడు. సింహాచలంలో వెలసిన నృసింహావతారుడైన శ్రీ మహావిష్ణువును స్తుతిస్తూ కృష్ణమాచార్యులు రచించిన విన్నపాలకు సింహగిరి నరహరి వచనాలని, కృష్ణమాచార్యుల వచన సంకీర్తనలని వ్యవహారం. సనస్కృతంలో శ్రీరంగ గద్యమ్, శరణాగతి గద్యమ్, వైకుంఠ గద్యమ్ అనే గద్య త్రయాన్ని రచించిన శ్రీ వైష్ణవ సిద్ధాంత ప్రతిష్టాపనాచార్యులైన శ్రీ మద్రామానుజాచార్యులు వారి తరువుగుజ్జాడలోనే కృష్ణమాచార్యులు సింహగిరి నరహరి వచనాలను రచించాడు. కృష్ణమాచార్యుని సింహగిరి నరహరి వచనాల ధోరణిలోనే పెద తిరుమలాచార్యుడు వేంకటేశ్వర వచనాలు అనే గద్యరూప సంకీర్తనలు రచించాడు. వీటిని కె.శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు 1945 లో పరిష్కరించి ప్రచురించారు. పుట 166. ఈ వేంకటేశ్వర వచనాలకే వైరాగ్య వచన మాణిక్యాలని ప్రసిద్ధి. పెద తిరుమలయ్య వేంకటేశ్వర వచనాలు కూడా సింహగిరి వచనాల మాదిరిగానే భగవంతునికి భక్తుడు చేసే విన్నపాలు. గేయగంధమైన కృష్ణమాచార్యుని సింహగిరి నరహరి వచనాలు, రాగతాళబద్ధమైన పెద తిరుమలాచార్యుని వైరాగ్య వచన మాణిక్యాలు చూర్ణపదశాఖకు చెందినటువంటివి. సింహాచల నృసింహునికి తరంగా చాతుర్లక్ష సంకీర్తనలు రచించిన కృష్ణమాచార్యులు కాకతీయ రాజైన రెండవ ప్రతాపరుద్రుని కాలానికి చెందినవాడు. 'వేదంబు తెనుగు గావించి సంసార ఖేదంబు మాన్పిన కృష్ణ మాచార్యు' డని

తాళ్ళపాక తిరుమలగళనాథుని-చే ప్రశంసపొందిన మహా భక్త నీళ్ళాముని గురుని కృష్ణ మాచార్యుని రచనలని నానానాలని, చూశానికలని తెలుస్తుంది.

అన్నమయ్య సంస్కృతంలో రచించిన సంకీర్తన లక్షణాలకి సెద తిరుమలాచార్యుడు వ్యాఖ్యానం వ్రాస్తే ఆదర్శ్యాన్ని పొందగలిగి చిన తిరుమలా చార్యుడు [అన్నమయ్య పెద్దమనుమడు] తెలుగు పద్యాల్లోకి దానిని మార్చడం చేశాడు. ఈ సంకీర్తన లక్షణ గ్రంథంలో చూశాన్ని సదాలను గూర్చి ---- "భగ కృష్ణ మాచార్యాదిక పరికల్పిత పదము తాళబంధ చ్ఛందో విశేషాతేస్మై చూశాన్ని, బరగునటి నిరుక్త నామ భాసీత మగుచున్"[1]

"ఛందో గణములు నియతిని, బొందక తాళ ప్రమాణమునఁ గడుఁ జెలువై, కొందరి చెంద చ్ఛూర్ణం, బందముగా తాళగంధిఁగొన బొగడొందుస్"[2] అని చెప్పబడింది.

". . . . దండెయుఁ డింటి తాళములు సంధించుకొని, పొగడకమూరి భాగవతుల సన్నిధిని యడియేని విన్నపించునని, యాలాప వర్ణనలతో 'నమో నారాయణా' యని మీ నామగుణ కథలు వచన భావంబునఁ గీర్తించును, ఘుమ ఘుమ ధ్వనులు మ్రోయఁగాను దండె మీటుచుఁ దాళంబు లగ్గడింపుచును,[3]

---

1. 'సంకీర్తన లక్షణము' పద్య - 54.
2. 'సంకీర్తన లక్షణము' పద్య - 55.
3. 'సింహగిరి వచనములు' పుట; 20.

అని కృష్ణమాచార్యులు చెప్పుకోవటాన్ని బట్టి అతని వచనాలు తాళగతుల్ని చూర్ణితే అనవచ్చు. రాగ భావంతో తాళానుగుణంగా అన్నీ శ్రుతి సమన్వితంగా ఈ వచనాలు గానం చేయబడేవని తెలుస్తుంది. సింహాగిరినరసింహుని వచనాలు రచించిన కృష్ణమాచార్యులు, అన్నమాచార్యులు, పెద తిరుమలాంబాచార్యులు తమ సంకీర్తనల ద్వారా ఆంధ్ర వేదాంత కర్తలని, పంచమాగమ సాధ్వాచార్యులని అనిపించుకొన్నారు. 12, 13 శతాబ్దాల్లో కన్నడ వాఙ్మయంలో కూడా వచన వాఙ్మయం ప్రబలంగా వెలిసింది. అయితే అది శైవమత ప్రచారం కోసం ఉద్దేశించబడింది. దాని విస్తృతికి బాగా సేవ చేసినవాడు బసవేశ్వరుడు. దాదాపు సమకాలంలో వెలసిన శైవుల, కర్ణాటకుల వచన వాఙ్మయం వచన శాస్త్రంగా పేరుపొందితే కృష్ణమాచార్యుని కీర్తనలు వచన సంకీర్తనలుగా ప్రసిద్ధి పొందాయి. క్రీ.శ. 13వ. శతాబ్దంలో వెలసిన కృష్ణమాచార్యుడు వైష్ణవ వచన సంకీర్తన రచన కర్తల్లోను, ఆంధ్ర వాగ్గేయకారుల్లోను ప్రథముడు అనడంలో సందేహం లేదు.

"కొత్త రచన చేసారో లేదో గాని నాటి కవులు దేవాలయములలో స్తుతులు చేస్తుండేవారని, ముఖలింగములోని 'సుకవీంద్రస్తుత్య నిత్యోదయుఁ' అన్న శాసన ఖండము వల్ల తెలుస్తుంది."[1]

---

1. 'దేశి సారస్వత విభూతి' - కిన్నెర - (డిసెంబర్ 1953) పుట: 553.

శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారిచ్చే మాటల వల్ల ప్రాచీన కాలంగ మనుచరి దేవాలయాలల్లో సంకీర్తనలు పాడుబడుతూండేవని తెలుస్తుంది. 13, 14 వ శతాబ్దాల్లో కృష్ణమాచార్యుని నామ సంకీర్తనలు తిరుపతి, సింహాచలం మొదలైన దేవాలయాల్లో సంకీర్తనం చేయబడుతూండేవని వేటూరి ఆనందమూర్తి గారు శాసనాధారంగా చూపించారు.[1] దీనిని బట్టి కృష్ణమాచార్యులతో ప్రారంభమైన సంకీర్తన పద్ధతి ఎలా వ్యాపించిందని గ్రహించవలసి ఉంది.

"కృష్ణమాచార్యుల తరువాత చెప్పుకోదగిన పదకర్త, వచనకారుడు యాగంటివారు. ఇతని పదాలు, వచనాలు, ఏలలు కొన్ని ప్రచారంలో ఉన్నాయి. వీరికి ఏగంటివారు, యాసంటివారు, ఆగనంటివాడు అని నామాంతరం ఆయా పుస్తకాల్లో పుట్టింది."[2]

తరువాత పురాణ ప్రబంధ యుగాల మధ్యగల శ్రీనాథుని యుగంలో కూడా పదకవితలున్నట్లు తెలుస్తుంది. శ్రీనాథుడు రచించిన 'పల్నాటి వీర చరిత్ర' అనే వీరగాథా పదకావ్య సాక్ష్యం వల్ల శ్రీనాథుడు పద కవితలను ముదివిటుల క్రింద తీసిపారేశాడన్న వదంతి సరికాదని తెలుస్తుంది. పల్నాటి వీర చరిత్ర తెలుగు దేశీయ ఛందమయిన మంజరీ ద్విపదల్లో రచించబడింది. ఓరుగల్లులో 14వ.

---

1. 'మన సంకీర్తన భాండారము' – అక్షరార్చన – పుట; 173.
2. 'దేశీ సారస్వత విభూతి' కిన్నెర (డిశంబర్ 1953) పుట; 447

శతాబ్దంలో పల్నాటి వీరుల కథ పాడి వూడినట్లు క్రీడాభిరామంలో వుంది.
" మండుటి ద్వేషపు కొవ్వాలన్నీ కూడితె దేశిరాగ వైఖరులలో తాళముతో ఖేతర అంగముల మేళవింపుతో పొడుకొనుటకే పుట్టెను." [1] కవి సార్వభౌముడైన శ్రీనాథునికి పదకవితలపైన అభిమానం వ్యందనడానికి 'కీర్తింతు రెద్దాని కీర్తి గంధర్వుల గాంధర్వమున యక్షగాన సరణి' [2] అని పామర ప్రజల మన్ననలను పాత్రమైన యక్షగాన పద్ధతిని భీమఖండం[1-45]లో ప్రశంసించి చెప్పడమే నిదర్శనం. శ్రీనాథునికి కనకాభిషేకాది అనేక సన్మానాలు చేసిన విడియనగర సమ్రాట్టు ప్రౌఢ దేవరాయలు కొలువ (కనికల్ప భూజం) లో సాక్షాత్సంగీత దేవత, అభినవ భరతాచార్య, రాయబయకార తొడరమల్ల అనే బిరుదాలు పొందిన చతుర కవిసార్వభౌముడు వుండేవాడు. సంగీత చరిత్రలో రాయబయకార (రాజవాగ్గేయకార) ఉద్యోగం ప్రథమంగా ఆపేరుతో ఖితనినుంచే ప్రారంభించినట్లు కనబడుతుందనీ ఖితడు శ్రీనాథుని కనకాభిషేక సమయాన బిరుదు ప్రబంధాలు పాడి వుంటాడని శ్రీ రజనీకాంతరావుగారి ఊహ. [3] కాబట్టి ఆనాడు గేయ ప్రబంధాలు వుండవచ్చునని భావించవచ్చు.

---

1. 'శ్రీనాథుని పల్నాటి వీర చరిత్ర' - కిన్నెర (డిసంబర్ 1949) పుట; 58.
2. 'అన్నమయ్య సంకీర్తనల్లో జానపద గేయ ఛణితులు' పుట; 2
3. 'ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము' పుట ; 33, 34.

సంకీర్తనా సాహిత్య వికాసం :- 15 వ శతాబ్దం తెలుగు సంకీర్తనా సాహిత్యానికి వసంతకాలం. ఆ కాలంలో వేలకు వేలుగా సంకీర్తనలు రచింపబడ్డాయి. తెలుగు సాహిత్యంలో మొట్ట మొదట లక్షణ బద్ధమైన సంకీర్తన సాహిత్యానికి పట్టం కట్టిన మహానీయుడు తాళ్ళపాక అన్నమాచార్యులు. అందుకే ఇతడు పద కవితా పితామహుడుగా, సంకీర్తనా చార్యుడుగా ప్రసిద్ధి పొందాడు. ఇతని కాలం 15 వ శతాబ్దం. అంటే క్రీ.శ. 1408 నుండి 1503 వరకు. తాళ్ళపాక వంశ ఖ్యాతికి మూల పురుషుడైన అన్నమయ్య, అన్నమయ్య సతీమణి, పుత్ర పౌత్రాదులు కూడా కవులుగా, సంకీర్తనా చార్యులుగా ఆంధ్ర సాహిత్య చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. సుమారు రెండు శతాబ్దాలపాటు తాళ్ళపాక కవులు అవిచ్ఛిన్నంగా వివిధ ప్రక్రియల్లో అనేక గ్రంథాలను రచించి తెలుగు భాషా సాహిత్యాలకు ఎనలేని సేవ చేశారు.

అన్నమయ్య శ్రీ వేంకటేశ్వరుని ముద్రాంకితంగా ముప్పై రెండు వేల శృంగార అధ్యాత్మ సంకీర్తనలు రచించాడు. మధురభక్తి భ్రాంతమైన దివ్య శృంగారం అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో చోటు చేసుకొంటే, వైరాగ్య భక్తి, జ్ఞాన మానవతా ధర్మాలు అధ్యాత్మ సంకీర్తనల్లో చోటు చేసుకొన్నాయి.

మొట్ట మొదట పద కవితను గూర్చి నన్నయ మహాభారతం, ఆదిపర్వం, అష్టమాశ్వాసంలో నాగీ గీతాలను పేర్కొన్నాడు.

కం. " నీ గుణములు దొల్లియునా
గీ గీతములందు విని తగిలి యిప్పుడు మనో
రాగమునఁ జూడఁ గంటిని
భాగీరథి యందు నిన్నుఁ బరమోత్త చరితా " [1]

ఇది అర్జునుని తీర్థయాత్రా ఘట్టంలో చేబూచి అర్జునుని తొలిచూపులలోనే మోహించి, అతనితో పలికే సందర్భంలోనిది. ఈ తర్వాత నన్నిచోడుడు కుమార సంభవంలో పేర్కొన్న అంకమాలికలు, గౌడు గీతాలు, రోకటిగొని దంచుపాటలు, చవిదలింపుగ పాడే పాటలు పదసాహిత్యానికి చక్కని దృష్టాంతాలు.

ఈ తర్వాత పొక్కలికి సోమనాథుడు తన పండితారాధ్య చరిత్ర వాద ప్రకరణంలో—

" పదములు తుమ్మెద పదములు ప్రభాత
పదములు పర్వత పదము లానంద
పదములు శంకర పదమున్ నివాళి—
పదములు వాలేసు పదములు గొబ్బి
పదములు వెన్నెల పదములు సండి
వర్ణన మతి గణ వర్ణన పదములు " [2]

---

1. 'ఆంధ్ర మహాభారతము' భుజ; 2824 పద్య; 1371.
2. 'పండితారాధ్య చరిత్ర' భుజ; 513.
(ఆంధ్ర గ్రంథమాల వారి ప్రతి)

అని ద్విపద రూపంలో పేర్కొన్న పదాలన్నీ అన్నమయ్య రచనల్లో వున్నాయి. తెలుగు పదకవుల్లో సుప్రసిద్ధుడైన తాళ్ళపాక అన్నమయ్య పద కవితాపితామహుడని, సంకీర్తనాచార్యుడని, హరికీర్తనా చార్యుడని, పంచమాగమ సార్వభౌముడని పేరుపొందిన ప్రప్రథమ వాగ్గేయకారుడు. అంతకు పూర్వం తెలుగులో బీజప్రాయంగా వున్న పదకవిత అన్నమయ్య కాలంలో మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లింది.

తెలుగు సాహిత్య చరిత్రలో క్రీ.శ. 15వ శతాబ్దం అపూర్వమైన వర్ణనలతో, కవితా చమత్కృతులతో, రసాలంకారాది విశేషాలతో, సౌందర్య సైద్ధాంతికాలతో నిండిన కావ్య ప్రబంధాలు వెలువడుతున్న కాలం. రాజకీయంగా చూస్తే మహమ్మదీయుల దండయాత్రలతో చెల్లా చెదురైన మతవ్యవస్థ. అలాంటి సమయంలో వైష్ణవమత ప్రాశస్త్యాన్ని అన్ని రకాల ప్రజలందరికీ చాటి చెప్పే సాహిత్యాన్ని సృష్టించడానికి అన్నమయ్య సంకీర్తన ప్రక్రియను చేపట్టినట్లు తెలుస్తుంది.

అన్నమయ్య కాలం నాటికి చాతుర్లక్ష సంకీర్తన సుమాలతో శ్రీ సింహాద్రి నాథుడ్ని మెప్పించి, ప్రత్యక్షం కావించుకొని, తన పాటకు ఆస్థానిచే న్యాయం చేయించిన భక్తశిఖామణి ప్రథమాంధ్ర వచన కవితా చార్యుడుగా, పదకవితా ప్రపితామహుడుగా ఖ్యాతిగాంచిన కృష్ణమాచార్యుల సింహగిరినరహరి వచన సంకీర్తనలు (అన్నపాట) ప్రచారంలో వుండటం, 12వ శతాబ్దంలో శివకవులు దేశికవిత (ద్విపద)ను ప్రజలకు అతి సన్నిహితం చేయడం,

కన్నడ వాగ్గేయకారులు జానపద గేయరీతుల్ని తమ కవితావాహికగా చేసుకోవడం, ఈనాడు వైష్ణవ దేవాలయాల్లో జరిగే నాలాయిర దివ్య ప్రబంధ పఠనానికి ఆకర్షింపబడి స్వభాషలో కూడ వాటికి దీటుగా సంకీర్తనలు వ్రాయాలనే దృఢ సంకల్పం, జయదేవుని గీత గోవింద ప్రభావం అనే అంశాలను అన్నమయ్య సంకీర్తన రచనకు నేపథ్యంగా చెప్పవచ్చు.

తొలి తెలుగు వాగ్గేయకారుడైన తాళ్ళపాక అన్నమాచార్యుని మొగటి భార్య తాళ్ళపాక తిమ్మక్క. ఈమె అసలుపేరు తిరుమలాంబ. కాలక్రమేసీ ఈ పేరు తిమ్మక్కగా మారింది. 'సుభద్రా కళ్యాణమనే' '1163' పాదాల కృతిని రచించిన విదుషీమణి తిమ్మక్క. ఈమె తన గ్రంథాన్ని కేవలం పండితులకు మాత్రమే పరిమితమైన ప్రబంధ దోరణిలో కాకుండా ఆబాలగోపాలం చదివి అర్థం చేసుకొని పాడుకోటానికి అనువైన 'మండలీ ద్విపద' ఛందోగేయరీతిలో రచించింది. [ఈమె తన రచనను కావ్యమని కాకుండా పాట అనే చెప్పింది]. ఈమె 'మిన్నంది మొరసె నరసింగన్న కవిత్వంబు పద్య గద్య శ్రేణిన్' అని తెనాలి రామకృష్ణునిచే పొగడ్తకెక్కిన నరసింగన్నకు తల్లి. ఈమె తెలుగులో మొట్ట మొదటి కవయిత్రి. 'పద్మగ పెద తిరుమలయ్య పదమున కెలిగున్' అని తెనాలి రామకృష్ణ కవిచే ప్రసంశలందుకొన్న పెద తిరుమలయ్య పద కవిత్వంలో పేరుమోసిన కవి పండిత వాగ్గేయకారుడు. ఇతడు పదకవితా పితామహుడైన తాళ్ళపాక అన్నమాచార్యులకు, అతని చిన్న భార్య అక్కలమ్మకు జన్మించి

క్రీ.శ. 1458 నుండి 1554 వరకు జీవించి వేంకటేశ్వర వచనాలు (నీటి కే విన్నపాలని, వైరాగ్య వచన మాలికా గీతాలని ప్రసిద్ధి), వేంకటేశ్వరోదాహరణం, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతస్తవం, (ఇది ద్విపద కావ్యం), శృంగార దండకం, శృంగార వృత్త శతకం, నీతి సీస శతకం, చక్రవాళ మండిరి, సుదర్శన రగడ, రేఫ ఱకార నిర్ణయం అనే లక్షణ గ్రంథం, ఆంధ్ర వేదాంతమని ఖ్యాతి గడించిన భగవద్గీత తెలుగు వచనం, ద్విపద హరివంశం, సంకీర్తన లక్షణ వ్యాఖ్య, శృంగార, అధ్యాత్మ సంకీర్తనలు మొదలయిన అనేక ప్రక్రియలు రచించి సంకీర్తనాదికర్త, శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య, శ్రీ రామానుజ సిద్ధాంత స్థాపనాచార్య, వేదాంతాచార్య, కవితార్కిక కేసరి, శరణాగత వజ్రపంజర అనే బిరుదాలతో ప్రసిద్ధి పొందాడు. పెద తిరుమలయ్య పెద్ద కుమారుడు తాళ్ళపాక చిన తిరుమలాచార్యుడు, చిన తిరుమలయ్య శృంగార, అధ్యాత్మ సంకీర్తనలు, అష్ట భాషా దండకము, తెలుగు సంకీర్తన లక్షణం అనే ప్రక్రియలు రచించి అష్ట భాషా కవి చక్రవర్తి, రామానుజ సిద్ధాంత స్థాపనాచార్య, వేదాంతాచార్య, కవితార్కిక కేసరి అనే బిరుదాలతో ప్రసిద్ధి పొందాడు.

పెద తిరుమలయ్య నాల్గవ కుమారుడు తాళ్ళపాక తిరువేంగళనాథుడు. చిన్నన్న అనేది ఇతని వ్యవహార నామం. 'చిన్నన్న ద్విపద కెలయగును' అని తెనాలి రామకృష్ణుని చాటువులకెక్కి ప్రఖ్యాతిగాంచిన కవి చిన్నన్న. ఇతడు ఉషాపరిణయం, అష్ట మహిషీ కళ్యాణం, పరమయోగి విలాసం

[ఇది ఎనిమిది ఉచ్ఛ్వాసాల గ్రంథం. ఇందులో పనిద్దరాళ్వాగుల చరిత్ర వర్ణించబడింది.] అన్నమాచార్య చరిత్ర అనే ద్విపద కావ్యాలు రచించాడు. మొదటి రెండు కావ్యాలు పోరాణికాలు. పరమయోగి విలాసం సుప్రసిద్ధ వైష్ణవ ప్రబంధం. అన్నమాచార్య చరిత్ర చారిత్రక కావ్యం. అన్నమయ్య జీవిత చరిత్రను తెలుసుకోడానికి ఇతడు ద్విపదలో రచించిన అన్నమాచార్య చరిత్ర ఆధార గ్రంథం. తాళ్లపాక జీవిత చరిత్రను ప్రామాణికంగా రచించి తెలుగు సాహిత్య చరిత్రలో ద్విపదకావ్య ప్రక్రియకు కావ్యత్వ సిద్ధి కల్పించాడు. కవి జీవితాన్ని కావ్యవస్తువుగా గ్రహించి జీవిత చరిత్రను వ్రాసే పద్ధతి అంతకుముందు లేదు. ఈ సంప్రదాయాన్ని ప్రవేశపెట్టిన తొలి తెలుగు కవి కూడా తాళ్లపాక వంశీయుడే కావడం విశేషం. ఇలా తాళ్లపాక కవులు వంశపారంపర్యంగా తెలుగు సంకీర్తనా సాహిత్యానికి, దేశి సారస్వతానికి ఎనలేని సేవ చేశారు.

16 వ శతాబ్దం పూర్వార్ధంలో మధుర కవితలు వెలిశాయి. తెలుగులోని మధుర కవితల్లో యక్షగాన ప్రక్రియ ఒక పద్ధతి. తీయని తెలుగుదనాన్ని ప్రదర్శించే దృశ్యరూపక కళా ప్రక్రియ యక్షగానం. 16 వ శతాబ్ది ఉత్తరార్ధంలో సుప్రసిద్ధులైన అనేకమంది కవులు యక్షగాన రచనలు చేపట్టారు. వారిలో కందుకూరి రుద్రకవి రచించిన సుగ్రీవ విజయం మొట్టమొదటిది. కృష్ణరాయల నాటి నిరంకుశోపాఖ్యానాన్ని రచించిన కందుకూరి రుద్రకవి 'దనుజమర్దన! కందుకూరి జనార్దనా' అనే మకుటం గల జనార్దనాష్టకంతో పాటు

'బలవదరి బలీకువార భాస్వదలీయ బలీదలీ హలీ' అనే మకుటంతో బలవదలీ శతకాన్ని కూడా రచించాడు. అదే కాలానికి చెందింది చక్రపుర రాఘువాచార్యుని కృతిగా పండితులు భావిస్తున్న విప్రనారాయణ చరిత్ర గ్రంథం లభించకపోయినా ప్రోలుగంటి చెన్నశౌరి [క్రీ.శ. 1485-1500?] సోభరి చరితం అనే జుక్కలకథ చెప్పినట్లు హరిభట్టు ఉత్తర నారసింహ పురాణ అవతారిక [ప:౩౫]ను బట్టి తెలుస్తుంది. సాళువ నరసింహరాయలు కాలంలోనే ప్రోలుగంటి చెన్నశౌరి ఈ సోభరి చరిత్రను గ్రంథస్థం చేసినట్లు తోచుస్తున్నది. చెన్నశౌరిని సత్కరించింది, పిల్లలమర్రి పినవీర భద్రుని పోషకుడని అతని భార్యలో ఒకామె అతని భక్తురాలని అంకితం తీసుకున్నది, కూచిపూడి భాగవతులు నృత్యం చూసి దుగ్ధాబ్ధిపై సంబెట గురవరాజును శిక్షించింది, అన్నమయ్యకు సమకాలికుడు, మిత్రుడు అని సాళ్వ నరసింగరాయలే. ఇతడు శ్రీకృష్ణదేవరాయల సవతితల్లి కుమారుడు.

యక్షగానం ఒక విధమైన ప్రత్యేక గాన ఫణితిగా ప్రాచీన కాలంలోనే గుర్తింపు పొందినట్లు తెలుస్తుంది. పాల్కురికి సోమనాథుడు తన పండితారాధ్య చరిత్రలో సమకాలికాలు, పూర్వకాలికాలు అయిన పాటలు రీతులను, ఉత్సవాల్లో ప్రదర్శింపబడే దేశి దృశ్యరీతులను వేష భాషలతో పాటు వగుసగా సేకరిస్తూ పేడుతూ యక్షగానాన్ని ప్రత్యేకంగా ఏ పేరుతో పేర్కొనక పోవడం వల్ల అతని కాలానికి ఇంకా యక్షగానం ఒక సాహిత్య ప్రక్రియగా రూపొందలేదని భావించవచ్చు. యక్షగానం అనే సమస్త పదాన్ని ప్రయోగించి పామర ప్రజల్లో

భండేదని చెప్పిన వారిలో శ్రీనాథుడు మొదటి వాడు. శ్రీనాథుడు తన భీమ ఖండంలో —

"కీర్తింతు రెద్దాని కీర్తి గంధర్వులు గాంధర్వమున యక్షగాన సగతి" — అని పేర్కొనడం వల్ల అంతకు ముందు నుంచి ఇలాంటి యక్షగానాలు భండేనని తెలుస్తుంది. ఐతే ఈ యక్షగానాలకు పండితుల లోకంలో సుస్థిరమైన భన్నట్టు కన్పించదు. ఈ యక్షగానంలో అనేక పదాలు, దరువులు, గేయాలు, క్లిష్టమైన భంటాయి. ఈ తర్వాత ద్విపదలు, చంపూకావ్యాలు వెలిశాయి. నిజానికి పామరుడైన ప్రయోజనం కోసం ఉద్దేశించబడినవే. అయినా కొంతవరకు ద్విపదలు పండితాధరణకు పాత్రమయినప్పటికీ పదకవితలకు ప్రాముఖ్యం వచ్చినట్లు కనిపించదు. కాని అక్కడక్కడ పండితామోదముద్ర పొందిన ప్రౌఢ కవుల ప్రబంధాల్లో కూడా నాయిక చెలికత్తెలతో కలసి భాలు సేకరించే సందర్భంలో రగడలనబడే గేయరీతులు చోటు చేసుకున్నాయి. ఈ విధంగా 17వ శతాబ్దంలో యక్షగానాలు విరివిగా రచించబడ్డాయి.

అచ్యుతప్ప నాయకుని కాలంలోని నారాయణ తీర్థులు [1580-1660]

అన్నమయ్య తర్వాత పేర్కొనదగిన గొప్ప వాగ్గేయకారుడు. ఇతడు శ్రీకృష్ణలీలా తరంగిణి అనే గేయకావ్యాన్ని సంస్కృతంలో రచించిన ఆంధ్రుడు. కళాప్రపూర్ణ శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు గారు "శ్రీకృష్ణలీలా తరంగిణిని సంస్కృతంలోని

యక్షగానం అంటారు."[1] ఆంధ్ర వాగ్గేయకారుల్లో అద్వితీయ ప్రతిభాశాలి అయిన నారాయణ తీర్థులు కృష్ణలీలా తరంగిణి కాక మరికొన్ని సంస్కృత గ్రంథాలు, తెలుగులో పారిజాతాపహరణం అనే యక్షగానం రచించాడు. ఇతడు కూచిపూడిలోనే రచన ప్రారంభించినా, రాజాశ్రయంకోసం తంజావూరుకు అంటే కూచిపూడి వారంతకు ముందే స్థిరపడిన అచ్యుతపురం వెళ్ళినట్లు తెలుస్తుంది. కూచిపూడి భాగవత మేళాలకు ఆద్యుడైన సిద్ధేంద్రయోగి ఇతని శిష్యుడు. ఇతడు తన 'భామా కలాపం' [కలాపమంటే కలత, కలసాం అని అర్థాలు చెప్పవచ్చు. వెరసి భామాకలాపం అంటే సాదవెళ్ళబోసుకోవడం అని అర్థం] తో కూచిపూడి సంప్రదాయాన్ని ప్రతిష్ఠించాడు. కాని అన్నమయ్య దగ్గరనుంచి క్షేత్రయ్య వరకూ వున్న మధ్యకాలంలో లక్షణబద్ధమైన పదకవితలు వెలయించినవారు కనబడరు. 'స్వరమేళ కళానిధి' అనే పేరుతో వున్న సంగీత లక్షణ గ్రంథకర్త అయిన రామామాత్యుడనే వాగ్గేయకారుడు రాయబయకార, అభినవ భరతాచార్య, తోడరమల్ల అనే బిరుదాలు పొంది రామరాయల ఆస్థానంలో వున్నట్లు తెలుస్తుంది. అప్పటివాడే రామరాజుచే సత్కరింపబడిన రామరాజ భూషణుడు (భట్టుమూర్తి). వీని దురదృష్టవశాత్తు అన్నమయ్యకు క్షేత్రయ్యకు మధ్య వున్నవారి కృతులు లభించలేదు. క్షేత్రయ్య దిక్కడే

---

1. 'ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము' పుట: 175.

ఈ ప్రవాహంలో దీపం వలె నిలిచి ముప్పగోపాలాంకితంగా పదాలు రచించిన వాగ్గేయకారుడు. గీత గోవిందాన్ని రచించిన జయదేవుడే నారాయణ తీర్థులుగా, ఆ నారాయణ తీర్థులే క్షేత్రయ్యగా అవతరించినట్లు ప్రతీతి వుంది. "ఇతనికి పదకవితా పితామహుడైన అన్నమయ్య దొరవడి లభించింది. తెలుగు పదకవితా కన్నకు పితామహుడు త్యాళ్ళపాక అన్నమయ్యగాగంటిని. కాని మొనకుడే క్షేత్రయ్య. తాత మొదలుపెట్టిన పనిని తలపాలము దాక మోచిన తండ్రి యితడు."[1] అని రాళ్ళపల్లి వారు అభిప్రాయపడ్డారు. క్షేత్రయ్య శృంగారభరితమైన, అభినయాత్మకమైన పదాలు రచించి తన తర్వాతి వారికి మార్గ దర్శకుడయ్యాడు. అలాంటి వారిలో కొండ్రేటి నగగ సంస్థాన విద్వాధికారి అయిన సారంగపాణి, 'పరిమళరంగ' ముద్రతో పద కవితలల్లిన పరిమళరంగడు, మూవనట్లూరి సభాపతయ్య పేర్కొనదగిన వారు. క్షేత్రయ్య గోల్కొండ పాదుషా అబ్దుల్లా తానీషాను దర్శించినట్లు తెలుస్తోంది. అబ్దుల్లా పాదుషా తర్వాత గద్దెనెక్కిన అబ్దుల్ హసన్ తానీషా కాలంలో భద్రాచల రామదాసుగా ప్రసిద్ధుడైన కంచెర్ల గోపన్న భక్తి పరవశుడై అనేక కీర్తనలు రచించి తెలుగుల ప్రశంసలకు పాత్రుడయ్యాడు. రామదాసు కీర్తనల్లో కవితా వైభవం కంటే భక్తి, ఆర్తి, మొర, ఆవేదన, శరణాగతి మొదలైన వాటికే

---

1. 'క్షేత్రయ్య పద సాహిత్యం' పుట; 68.

ప్రాధాన్యం ఎక్కువ. రామదాసు తర్వాత పేర్కొనదగిన పదకర్త శ్రీ శేషగిరిపతి ముద్రతో అధ్యాత్మ రామాయణ కీర్తనలు శేష శైలేశాంకితంగా రచించిన మునిపల్లె సుబ్రహ్మణ్య కవి (1760-1820). ఇతడు కాళహస్తి సంస్థానాధీశుడైన కుమార వేంకటప్పనాయకుని ఆశ్రితకోటిలోనివాడు. నాట్యం చేసే వారిలో కృష్ణ శబ్దం తెలియని వారుండరు. ఈ కృష్ణ శబ్దం రచించింది సుబ్రహ్మణ్య కవే. తంజొవ్వూరు నాయక రాజుల కాలంలో పద కవితలు మహోన్నత శిఖరాల నధిరోహించాయి. శృంగార రసపోషులైన రాజులు పోషిస్తుంటే ప్రతిభా వంతులైన ఎందరో కవులు, కవయిత్రులు, గాయకులు, నర్తకులు వెలసిన ఆ రోజులు తెలుగు పద కవితలకు, సంగీతాది లలిత కళలకు నెలవయ్యాయి. కళాకారులు అన్ని ప్రాంతాలనుంచి తంజొవ్వూరికి వలస పోయారని చెప్పిన రాఘవన్ గారి అభిప్రాయం గమనించదగింది. 'మరాఠా, నాయక రాజుల పాలనతో తంజొవ్వూరులో చాలమంది భక్తి ప్రబోధకులు, సంగీత వర ప్రసాదులైన రచయితలు ఆంధ్ర, మహారాష్ట్రాలనుండి అక్కడికి వెళ్ళారు. ఆ కాలంలో సాహిత్య, సంస్కృతుల కూడలిగా తంజొవ్వూరు వెలుగొందింది. అది కర్ణాటక సంగీతానికి స్వర్ణయుగం' ("With Nayaka and Maratha rule at Tanjore, many devout teachers and gifted music Composers from Andhra and Maharastra went there; it was as it for a time all literary and cultural roads led to

Tanjore, this was the golden age of Karnatak music." [1]

క్షేత్రయ్యకు ఆశ్రయమిచ్చిన విజయ రాఘవ నాయకుడు [క్రీ.శ. 1673] స్వయంగా పదకర్త. ఇతడు తెలుగులో యాభై కృతులు రచించినట్లు ప్రహ్లాద చరిత్ర పీఠిక వల్ల తెలుస్తుంది. రంగాజమ్మ మొదలైన కవయిత్రులు పగకవిశేషం వారు రచించిన యక్షగానాల్లో అధిక ప్రాధాన్యం ఇచ్చారు. 'చతుర్దండి ప్రకాశిక' అనే లక్షణ గ్రంథ కర్త అయిన వేంకటమఖి విజయరాఘవస్య ఆస్థాన విద్వాంసుడు, ప్రముఖ వాగ్గేయకారుడు. విజయ రాఘవ నాయకుడు కాళీయ మర్దనం, కృష్ణ విలాసం, నిధ్రనారాయణ చరిత్ర, రఘునాథాభ్యుదయం, (ద్విపద కావ్యం) భ్రాంతనా హారణం, ప్రహ్లాద చరిత్ర వంటి ఐదవై యక్షగానాలు రచించాడు. యక్షగాన కృతులను నాటక రీతులలో నడిపించిన కవులలో విజయ రాఘవ నాయకుడు ప్రథముడు. ఇతడు మధుర కవితలకే ప్రాధాన్య మిచ్చాడు. ఇతడు, ఇతని ఆస్థాన విద్వాంసులు రచించిన యక్షగాన పద రచనల వల్ల విజయరాఘవ నాయకుని పరిపాలనాకాలం యక్షగాన పద రచనకు స్వర్ణయుగంగా కొనియాడబడింది. విజయ రాఘవ నాయకుని ఆస్థాన కవులలోని వాడైన కోనేటి దీక్షిత కవి చంద్రుడు 'విజయరాఘవ కళ్యాణం' అనే శృంగార రస ప్రధానమైన యక్షగానం రచించాడు.

---

1. 'తెలుగులో పదకవిత' పుట; 34.

'విజయ రాఘవ పట్టభద్రుని పట్టంపు కవి' నని చెప్పుకొన్న కామరసు వేంకటపతి సోమయాజి 'విజయ రాఘవ చంద్రికా విహారం' అనే యక్షగానం రచించాడు. 'సత్రమరులు' అనే మారుపేరు గల 'తంజావూరాన్నదాన మహానాటకం' అనే యక్షగానం రచించిన పురుషోత్తమ దీక్షితులు మొదలయిన వాగే కాకుండా పెద్దిదాసు అనే పదకర్త కూడా వుండేవాడు.

క్షేత్రయ్య తరవాత చెప్పదగిన పదకర్త, వాగ్గేయకారుడు చిత్తూరు మండలంలోని కార్వేటినగర సంస్థానంలో వున్న సారంగపాణి [1680-1750]. అన్నమయ్య తరువాత చెప్పదగిన పదకర్త క్షేత్రయ్య అితే, క్షేత్రయ్య తరవాత చెప్పదగిన పదకర్త సారంగపాణి. అన్నమాచార్యునితో ప్రారంభమయిన తెలుగు పదకవిత క్షేత్రయ్యతో కొనసాగి సారంగపాణితో విస్తృతమైంది.

మాకరాజు పెంకట పెరుమాళ్ళరాజు [1719-1732], అతని తమ్ముని కొడుకు మాకరాజు కార్వేటిరాజు [1732-1752] అనే కార్వేటి నగర రాజులచే ఆస్థాన విద్వాంసునిగా, విద్యాధికారిగా సత్కరింపబడి 'వేణుగోపాలముద్ర'తో పదాలు రచించి తరించిన ప్రసిద్ధ వాగ్గేయకారుడు సారంగపాణి. మహోన్నత రాజుల కాలంలో సంగీత సాహిత్యాలకు మధుర, తంజావూరు రాష్ట్రాలలో, ఎనలేని ఆదరణ లభించింది. గిరిరాజ కవి [1684-1748], 'మున్నాగు రంగ' ముద్రతో కీర్తనలు రచించిన ఘనం సీనయ్య [1704-1781], మెగట్టూరు కాశీనాథయ్య [1740-1762], 'ప్రతాపరామని' ముద్రతో కీర్తనలు రచించిన

మెరట్టూరు వీరభద్రయ్య, 'విడియగోపాల' ముద్రతో కీర్తనలు రచించిన పట్చి మిరియం ఘటి అప్పయ్య [1740-1833]. 'త్రిశతగతి' (త్రిగుచ్ఛయతి) ముద్రతో కృతులు, ప్రతాపసింహుని (క్రీ.శ. 1739-1762) కుమారుడైన ప్రతాపసింహునికి అంకితంగా సంగీతశాస్త్రగ్రంథం వ్రాసి ఆయనచే గుర్తింపు పొందిన మాత్ర భూతయ్య [1740-1833. ఇతని పదాలు మాత్ర భూతయ్య పదాలనే పేర వెలిసాయి] మొదలయిన ఎందరో పదకర్తలు వెలిసారు. ప్రభుత్వోద్యోగులు ప్రోత్సహించి ప్రభుత్వాస్థానాల్లో గౌరవ స్థానాలు ఇవ్వడం ఆనవాయితీగా వస్తూ వచ్చిన కస్తూరి రంగకవి పదకర్తగా కూడా ప్రసిద్ధుడు. 'కస్తూరి రంగ రంగా రంగా కావేటి రంగ రంగా' అనే మకుటం గల పదాలు ఇతనివే. ఈ తర్వాత కాలంలో పదాలతో పాటుగా జావళీలు, తిల్లానాలు, సంస్థానములు మొదలగునవి రచించబడ్డాయి. ఆ తర్వాత త్యాగరాజు [1767-1874] నాదోపాసనలతో సంగీతానికి పట్టాభిషేకం జరిగింది. భక్తి భావన రసప్రధానంతోనున్న కీర్తనలు రచించి త్యాగరాజు కర్ణాటక సంగీతానికి స్వర్ణయుగం ఏర్పరచాడు. క్షేత్రయ్య, సాధారణమైనటువంటి తన పదాలలో శృంగారానికి అభినయాన్ని జోడించి పదాలు రచిస్తే, త్యాగరాజు సంగీతానికి ప్రాధాన్యతనిస్తూ కీర్తనలు రచించాడు. ఇటు త్యాగరాజు తోటి గిరిరాజు కవి [తంజావూరునాయకులనేలిన శివాజీ దగ్గర మంత్రులలో ఒకరిగా ప్రసిద్ధుడైన వాగ్గేయకారుడు] కాలంలో ప్రారంభమై త్యాగయ్య నాదంలో ఒక చక్కని రూపం పొందింది. అన్నమాచార్యుని ఆధ్యాత్మిక సంపదను కర్ణాటక సంగీత

పితామహుడైన పురందరదాసు సంగీత స్ఫూర్తిని, భద్రాచల రామదాసు భజన సంప్రదాయాన్ని తన కృతులలో మేళవించి సంగీత సామ్రాజ్యానికి ఆధిపత్యం వహించిన వాగ్గేయకారుడు త్యాగరాజు. క్షేత్రయ్య, సాధగగసంతో వంటి వాగ్గేయకారులకు అన్నమయ్య శృంగార పదరచనా విధానం మార్గ దర్శకమైతే రామదాసు, మునిపల్లె సుబ్రహ్మణ్య కవి త్యాగరాజు వంటి వాగ్గేయ కారులకు అన్నమయ్య అధ్యాత్మ సంకీర్తనలు ఆదర్శమయ్యాయి. అన్నమాచార్యుల కాలంలో సంకీర్తనగా, పదంగా ప్రారంభమైన రచన క్షేత్రయ్య కాలంలో శృంగార పదంగాను, రామదాసు నారాయణ తీర్థులు, మునిపల్లె సుబ్రహ్మణ్య కవి లాంటి వాగ్గేయకారుల కాలంలో భజన కీర్తనగాను, అధ్యాత్మ కీర్తనగాను, పరిణితి పొందింది. మార్గదర్శి శేషయ్యం గారు (కోసలముద్ర) మేగట్టూరు వీర రాఘవయ్యల రచనల్లో భాతు, కల్పన కొత్త పుంతలు తొక్కి త్యాగరాజులు నాటికి సంగీత ప్రధానమై కృతి అనే పేరు పొంది ప్రఖ్యాతి చెందింది. కనుకనే త్యాగరాజు కృతులకు 'త్యాగ బ్రహ్మోపనిషత్తు'లనే ప్రసిద్ధి కూడా కలిగింది. పర్యాయ ముద్రాకారుడైన తిరువాన్మూరు స్వాతి తిరుణాళ్ మహారాజు, 'వేంకట' ముద్రతో కృతులు రచించిన పల్లవి గోపాలయ్య మొదలైన వారు త్యాగయ్యకు సమకాలికులు, ప్రసిద్ధ వాగ్గేయకారులు. వీరిలో పల్లవి గోపాయ్యకు 'రాజ గోపాల కవి' అనే నామాంతరం కూడా వుంది. త్యాగయ్య తర్వాత ఈ సంగీతాన్ని పెంపొందించినవారు సంగీత త్రయంలో రెండోవారుగా పేరుపొంది

'శ్యామ కృష్ణ' ముద్రతో కీర్తనలు రచించిన శ్యామ శాస్త్రులు [1763-1827]
'గురు గుహ' ముద్రతో కీర్తనలు రచించి సంగీత త్రయంలో మూడవ వాగ్గేయకారుడిగా
ప్రసిద్ధి పొందిన ముద్దు స్వామి దీక్షితులు [1775-1835] వంటి వాగ్గేయకారులు
వారి కీర్తనల్లో ధాతు మాతువుల్లో ధాతువుకే అంటే సంగీత సాహిత్యాలలో
సంగీతానికే అధిక ప్రాధాన్య మిచ్చి సంకీర్తన సాహిత్యం క్రమవికాసానికి
ఆటంకం కలిగినట్లు తెలుస్తుంది.

రెండో అధ్యాయం

సంస్కృత సాహిత్యంలో అన్నమయ్య స్థానం

సంకీర్తనా సౌధ ప్రాంగణం

అన్నమయ్య స్థానం

బ్రహ్మమొకటె పరబ్రహ్మమొకటె పర
బ్రహ్మమొకటె పరబ్రహ్మమొకటీ

కందువగు మోనాధికమునిందు లేవ్వ
: అందరికీ శ్రీహరే అంతరాత్మ
ఇందులో జంతుకులమింతా నాకటీ
అందరికీ శ్రీహరే అంతరాత్మ [2-385]

సృష్టిలో ఉన్న స్థానాధిక్యతలు, ఎక్కువ తక్కువలు లేని చోటు ఒక్కటే. పశుపక్షి మత్స్యాది జీవకోటికి సమత్వం సిద్ధించేది భగవత్సన్నిధిలో మాత్రమే. రాజుకీ సేవకుడికీ తదితర పశుపక్ష్యాదులకూ ఆహార నిద్రాభయమైథునాలు

సమానమే. ఏనుగు యీడ కాసినా కుక్కపైన ప్రసరించినా ఎండ ఒక్కటే.
'గర్జిష్యం భూరు హాణాం శిఖిరి ఘుచశితాగ్రేషు తుల్యం పశంతః' అని సూర్య
శతకం మాల జోతివాడు, బ్రాహ్మణుడు త్రొక్కి నేలా ఒక్కటే. అలాగే ప్రత్యగాత్మలకూ
పరమాత్మలకూ ఇహలోకంలోనూ, పరలోకంలోనూ, ఇవ్వగలిగింది శ్రీహరి తిరునామమే.
శ్రీ వేంకటేశ్వరుడే బ్రహ్మం పరబ్రహ్మం. అదీ ఇదీ ఒక్కటే అంటూ భక్తి పారవశ్యంలో
'అలోకంబగు పెండ్లికంటి కావల' ఏకాకృతితో వెలిగే పరమాత్మని పసుగూ
విరామం లేకుండా వేలకొలదీ సంకీర్తనల్లో కొనియాడిన అన్నమయ్య సంకీర్తనా
చార్యునిగా, పదకవితా పితామహునిగా ప్రసిద్ధి పొందాడు. కలియుగ ప్రత్యక్ష
దైవమైన శ్రీ వేంకటేశ్వరుని మొట్ట మొదటిసారిగా ప్రస్తుతించిన ఆంధ్ర
వాగ్గేయకారుడు అన్నమయ్య.

తాతగారి సంకీర్తనల్ని చిన తిరుమలయ్య —

'శ్రుతులై శాస్త్రములై పురాణ కథలై సుజ్ఞాన సారంబులై
యతిలో కాగమ వీధులై వివిధ మంత్రార్థంబులై నీతులై
కృతులై వేంకట శైలవల్లభ రతి క్రీడా రహస్యంబులై
నుతులై తాళులపాక యన్నయవచో నూత్నక్రియన్ చెన్నగున్' అని స్తుతించాడు

అన్నమయ్య తన సంకీర్తనల్లో —

'పలికింతువు అక్షరముల పరగనవే వ్రాయింతువు
వెలయగ నీవే వెలిగా వేరొకటినే జేయుదువమీ' (ఉ-౨౯)

భక్తుల నోట మాట్లాడ్డాలను సలిపిస్తాడట్ట. పలికిన మాటలని /రామకోటి మొగ్గనెసగని/
భక్తి స్రవంతులతో ప్రాణమిస్తాడట్ట. అందుకనే నిన్ను విడిచి నేనొక్కనినీ ఉండలేనని
శ్రీ వేంకటేశ్వరుని ఉద్దేశించి పలికిన 'అన్నమయ్య' అసంఖ్యాకంగా పాటల్ని
గుదిగుచి పదకవితా పితామహునిగా, సంకీర్తనాచార్యునిగా ప్రసిద్ధులైనవిన విశ్వరూప
తోపి సంకీర్తన సామ్రాజ్యంలో అన్నమాచార్యుని స్థానాన్ని పరిణామింపజేసి స్వస్తుత
అధిక్షేపయోద్దేశం.

ఈ 'చక్రిచింత లేని జన్మంబు జన్మమే!
తరళ సలిలబుద్బుదంబు గాక
విష్ణుభక్తి లేని విబుధుండు విబుధుడే?
పాప యుగము తోడి పసుపల్ల గాక'

అని భక్త పోతన,

'ఆత్మశుద్ధి లేని ఆచారమదియేల
భాండ శుద్ధి లేని పాకమేల
చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా'

అని వేమన పలికిన మాదిరిగా —

హరి నెలుగని జన్మమది యేలా ఓ —
పరుస నాతడు లేని చదువేలా

దయ దొలుగిన యట్టి తపమేలా

భయములేని యట్టి భక్తేలా

ప్రియము మానిన యట్టి పెనగేలా మంచి -

క్రియా విశుద్ధస్ర కీర్తన లేలా [ఉ-414]

అని పలుకుతూ భక్తి పద రచన చేసిన అన్నమయ్య మంచి లేదనే వారిని ప్రశ్నిస్తూ

విశ్వంధరుని వినుతించని విద్య, దయలేని సిసతపాలు, భయము లేని భక్తి,

మంచి ఫలితాలివ్వని కీర్తనలు కూడా వ్యర్థమని చెబుతూ జీవ్యలు మంచి

పనులకు బద్ధులై భగవంతుని కీర్తించాలని బోధించి కీర్తి కాంక్ష లేకుండా

రాజాశ్రయాన్ని ఇహలోక సౌఖ్యాలను త్యజించి పురుషోత్తముడైన

శ్రీ వేంకటేశ్వరుని సేవించి తన రచనలనే కాక తన జీవితాన్నంతటినీ

ఆ దైవానికే అంకితం చేసి పరమ భక్తాగ్రేసరుడైన అన్నమయ్య --

" కంటి నయ్య ఖిలాండ కర్తనేనధికు,

గంటి నా యఘము నిక్కము విడు కొంటి

పావనం బైన పాప వినాశనమ్ము

కోవిదుల్ కొనియాడు కోనేటి గంటి

నావంటి దీను విన్నపము ద్దరించు

శ్రీ వేంకటేశ్వరు సేవించు గంటి "[1]

---

1. 'అన్నమాచార్య జీవిత చరిత్ర' పుట; 23.

అంటూ సంకీర్తన రచన కొనసాగించి పదకవితా పితామహుడైన స్థానాన్ని పరిశీలించవచ్చు.

2.1. <u>పదకవితా పితామహుడు</u> :- తెలుగు సాహిత్యానికి నన్నయ, దేశి సంగీతానికి పెద్దిరికి సోమనాథుడు, ఉగాది పచన వాడ్మయానికి కృష్ణమాచార్యులు ఎలాగంటే వారో సంకీర్తన సాహిత్యానికి అన్నమయ్య అలాంటివాడని చెప్పవచ్చు. తెలుగు సాహిత్యంలో అన్నమయ్యకు పూర్వం కృష్ణమాచార్యుల వచన సంకీర్తనలు భక్తప్రపత్తికి అపూర్వమైన, ఆదర్శప్రాయమైన లక్షణ సిద్ధమైన పదకవితా ఉద్భవ స్రష్టగాను ప్రారంభించి పరిణత రూపాన్ని కల్పించి తెలుగులో తగువాటి వాగ్గేయకారులు కందరికీ మార్గదర్శకుడై నిలవడం చేత అన్నమయ్య పదకవితా పితామహుడయ్యాడు. ఏ భాషా పద సాహిత్యంలోనూ ఏ వాగ్గేయకారుడూ వెలువరించని శృంగార అధ్యాత్మ సంకీర్తనలను గానించడమే అన్నమయ్య ప్రత్యేకత.

తెలుగు సాహిత్యంలోని అపురూపమైన సంకీర్తన సాహిత్యాన్ని స్పష్టించి దానికి సంస్కృతంలో సంకీర్తన లక్షణం అనే శాస్త్ర గ్రంథాన్ని గానించి ఆ లక్షణాల్ని కనుగుణంగా అధిక సంఖ్యలో సంకీర్తనలు తెలుగు సంస్కృతాల్లో గానించి తరువాత వెలసిన ఎన్నో తరాల గేయకర్తలకు మార్గదర్శనంగా అన్నమయ్య విశిష్టతను సంపాదించుకొన్నాడు.

అన్నమయ్య కేవలం పదకవితా పితామహునిగా, సంకీర్తనాచార్యుడిగా ప్రసిద్ధి పొందడమే కాకుండా జీవితం అనేక విధాల తన ప్రతిభా పాటవాన్ని ప్రదర్శించాడు.

2.2. <u>ద్విపద కావ్యకర్త</u> :- అన్నమయ్య తాను చెప్పదలచిన భగవద్భక్తి, జ్ఞానము, వైరాగ్య నీతి బోధలు ప్రజలకు సులభంగా అర్థం కావటంకోసం ప్రజలు భగవద్భక్తులు ఆబాల గోపాలం అందరూ పాడుకునేలా సంకీర్తనలు రచించడమే కాక 'ద్విపద' లాంటి కావ్యాలు రచించాడు. రామాయణభాగవత నవరస ద్విపదలా అన్నమయ్య రచించాడని చిన్నన్న పేర్కొన్నా అది మనకు లభ్యంకానందుకు అయితే సంకీర్తనాత్మకంగా అన్నమయ్య రచించిన రామకథ, భగవత్స్తుతి, మహిమలు తెలుస్తున్నాయి.

అన్నమయ్య రచించిన మరొక ద్విపద కావ్యం శృంగారమంజరి. ఇది 517 పద్యాలు గల మంజరీ ద్విపద కావ్యం. ఒక బాలికకు స్వామిపై పుట్టుకొచ్చిన అనురాగం సఫలం కావడం శృంగార మండనీయమని ఇతివృత్తం. ఇది ప్రబంధ రీతిలో వ్రాయబడిన మనోజ్ఞమైన రచనా సంవిధానంతో కూడుకొన్న నిండు రచన. ఇది తరువాత వెలసిన ప్రబంధ కవులెందరికో మార్గదర్శకమైంది. అన్నమాచార్యుని శృంగార మండిరి రచనా ప్రణాళిక మొదటే భట్టు మూర్తి వసుచరిత్ర మహాకావ్యాన్ని నిర్మించాడు.[1] ఈ కావ్యం నాయికా నాయకుల వన విహారం, విరహం శైత్యోపచారాలు మొదలైన వర్ణనలతో తేట తెలుగు పలుకులతో హృద్యంగా సాగింది.

---

1. 'అన్నమాచార్య సాహితీకౌముది' - ఉపోద్ఘాతము.

ఉదా:- 'తామంబు మేన ప్రతాపంపు దొడగె-నూర్పులు మిగుల నిట్టూర్పులైనిగుడెం
బగ లెమ్మగాక్షికి వగలుగాఁ జొచ్చెఁ రాత్రులింతికి శివరాత్రులైతోఁచె' [1]

వి.వి. <u>శతక కర్త</u> :- ఎనిమిదేళ్ల బాలుడైన అన్నమయ్య తాళపత్రాలపై గణుమాకొనగ ఎక్కుతూ తులసిటతో ఒకరాతిపై పడుకొని నిద్రపోగుసప్పుడు జొగదగగ తులసిమొ మంగ కరుణించి పెద్ద ముత్తైదువ రూపంలో చెంత చేరి అన్నమయ్యను నిదురలేపి తీసుకొని వేదపీఠి స్వామి, తనకూ ఆరగించిన ప్రసాదాన్నం తినిపించి, కొండమీద స్వామి ఆలయం చేరేదారి చూపించి అదృశ్యమయింది. జొగన్మాత వరప్రసాదంతో అన్నమయ్యలో సారస్వతాగ్ని ప్రవేశించింది. తనకు కలిగిన అనుభూతికి ఉప్పొంగిపడి ఆనంద పారవశ్యంలో వేంకటేశ్వర మకుటంతో ఉసుర్లుగా జొగన్మంగళ తులమేల్మంగను బాల అన్నమయ్య శతకపాలికలతో అలంకరించి చంపకోత్పలాలతో అర్చించాడు.

దా:- "యోగ్యతలేని కష్టుడ నయోగ్యుడనట్లిటు, జూడ గర్భని
ర్భాగ్యుడనీ కృపామతికిఁ, బ్రాప్తుడనో యలమేలుమంగ నా
భాగ్యము నీకృపాగరిమ, బ్రాప్యము కాదె మటంచుసాగె నీ
భాగ్యవతీ శిరోమణిని బ్రస్తుతి చేసెద వేంకటేశ్వరా" [2]

---

1. 'శృంగార మంజరి' పుట: 11.
2. 'శ్రీ వేంకటేశ్వర శతకము' పద్య - 70.

చందా:- అమ్మకు దాళ్ళపాక ఘనుఁడన్నఁడు పద్య శతంబు సెప్పఁగన్
కొమ్మని వాక్పు సూనములఁ గూరిమితో నలమేలు మంగకున్
నెమ్మది నీవ చేకొని యనేక యుగంబులు బ్రహ్మ కల్పముల్
నమ్మదమంది వర్ధిలుము జిహ్వని లీలల వేంకటేశ్వరా" [1]

శ్రీ వేంకటేశ్వరాంకితంగా ముప్పై రెండు వేల సంకీర్తనలను రచించిన అన్నమయ్య తొలి రచన 'శ్రీ వేంకటేశ్వర శతకం' కావడం గమనించదగినది. వేంకటేశ్వర శతకమని పున్నా ఐందులో విషయ ప్రాధాన్యాన్ని బట్టి ఇది 'మగువాంబికా శతకమే' అని కే.శే. వేటూరి ప్రభాకర శాస్త్రిగారి అభిప్రాయము. [2] ఈ శతాధిక అన్నమయ్య పదకొండు శతకాలు చెప్పినట్లు తెలుస్తుంది. కాని ఆ పన్నెండు శతకాలలో మనకు లభించిన శతకం వేంకటేశ్వర శతకం.

2.4. బహు భాషావేత్త :- 'సకల భాషలను ప్రతిలేని నానా ప్రబంధములన్ చేసి' అని చిన్నన్న అన్నమాచార్య జీవిత చరిత్రలో చెప్పడాన్ని బట్టి అన్నమయ్య బహు భాషా పాండిత్యాన్ని గ్రహించవచ్చు. అయితే అందులో చిన్నన్న 'సకల భాషలను' అని పేర్కొన్నాడే గాని ఆ భాషా వివరణాన్ని మాత్రం ప్రస్తావించలేదు.

---

1. 'శ్రీ వేంకటేశ్వర శతకము' పద్య - 100.
2. 'అన్నమాచార్య చరిత్ర' పీఠిక - పుట; 16.

అన్నమయ్య సకల భాషలలోనూ అనేకమైన ప్రబంధాలను గానంచేయడంతో అనేకమైన ప్రబంధాలను అనేక భాషలలో రచించడానికి కావలసిన సామర్థ్యం అన్నమయ్యకు కుదిరి గ్రహించవచ్చు.

అన్నమయ్య సంస్కృతంలో సంకీర్తన లక్షణ గ్రంథం, వేంకటేశ్వర విలాస కావ్యం అనే గ్రంథాన్ని రచించడాన్ని బట్టి ఆయనకు సంస్కృతంలో నిరవేశ స్వతంత్ర సామర్థ్యం ఉన్నాయని చెప్పవచ్చు.

అన్నమయ్య తేట తెలుగు పదాలను విరివిగా వాడినా ఉదాత్తమైన చాలా సంస్కృత భూయిష్టమైన రచన చేశాడు. సంస్కృత సమాసాన్ని మెప్పించడానికి సంస్కృత భాషలోనే ప్రత్యేకంగా పందలాది సంకీర్తనలు రచించాడు. ఈ సంకీర్తన లను కూడా యతి ప్రాసాది నియమాలకనుగుణంగానే రచించాడు. ఉదా:-

వరాళి

డోలా యాంచల డోలాయా హకే డోలా యాం

మీన కూర్మ వరాహ మృగపతి అవతారా

దానవారే గుణశౌకే ధరణి ధర మురుజినక

వామన రామ రామ పరశ్రీష్ణ అవతారా

శ్యామలాంగా రంగ రంగా సామ జవరద మురహరణ

దారుణ బుద్ధ కలికి దశనిధ్ధ అవతారా

శరపాణే గోసమానే శ్రీ వేంకట గిరి నిలయ [ఏ-374]

అనే ఈ సంస్కృత సంకీర్తనలో వరుసగా మత్స్య, కూర్మ, వరాహ, నాగసింహ, వామన, పరశురామ, రామ, శ్రీ కృష్ణ, బుద్ధ, కల్కి అవతారాలు వర్ణన-డంది. క్రమంగా పోటెంపబడిన ఈ అవతారాల పద్ధతి అన్నమయ్య భాషా సౌందర్యానికి, సంగ్రహ శక్తికి, ప్రతిభా సంపదనకు, ఆలోచనా సరళికి తార్కాణమని చెప్పనవ్వు.

అన్నమయ్యకు శ్రీ వేంకటేశ్వర స్వామి వలె బాగా మనసుకు పట్టిన దైవంగానో బల నరసింహస్వామి. సంకీర్తన యజ్ఞాన్ని నిర్వహిస్తున్న అన్నమయ్యకు భగవత్తత్వాన్ని ఉద్బోధించే వేదాంత రహస్యాలను తెలుసుకోవాలనే శుభ సంకల్పం కలిగింది. అన్నమయ్య అహోబల మధస్థాపకుడైన ఆదివన్ శఠకోపయతిని ఆశ్రయించి విశిష్టాద్వైత వేదాంతం అధ్యయనం చేసి, నృసింహ మంత్రాన్ని పొందాడు. మంత్ర ప్రభావంతో అన్నమయ్య వేంకటేశ్వరుని వలె విశేషంగా అహోబల నృసింహుని ఆరాధించాడు. శ్రీ వేంకటేశ్వరునిపై కాక అహోబల నృసింహునిపై రచించినన్ని సంకీర్తనలు మరే దైవంపై రచించలేదు. అన్నమయ్య ముప్పై రెండువేల సంకీర్తనల్ని రచించాడని చిన్నన్న ద్విపద ఉదాహరణంగా తెలుస్తుంది. ముప్పై రెండు అక్షరాల నృసింహ మంత్ర పఠన ప్రభావంతో ఆశ్చర్యానికి వేరు వంతున ముప్పై రెండువేల సంకీర్తనలు రచించాడని తాళ్ళపాక వాఙ్మయం

పరిష్కర్తలైన శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మగారి అభిప్రాయం.[1] అన్నమయ్య రచించిన —

శ్రీరాగం

భూల నేత్రాలు ప్రబలు విద్యుల్లతా -
కేలీ విహార లక్ష్మీనారసింహా /1-పల్లవి/

అనే సంస్కృత సంకీర్తనము ఉగ్ర నారసింహ వర్ణనకు ఉదాహరణగా చెప్పవచ్చు.

అన్నమయ్య సంస్కృత రచన ఒక స్వతంత్రమైన పద్ధతిలో ఉంటుంది.

వ్యావహారిక భాషలో ఎంత సులభంగా సరళంగా సంకీర్తనలు వ్రాస్తాడో అంత సులభంగా సంస్కృత భాషలోనూ రచనను చేసిన ఉద్దండుడు అన్నమయ్య.

2.5. <u>సంకీర్తన లక్షణ గ్రంథ కర్త</u> :- యోగ వైరాగ్య శృంగార సగటు ముప్పై గొడువేల సంకీర్తనలను శ్రీ వేంకటేశ్వర ముద్రాంకితంగా రచించి సంకీర్తనాచార్యుడుగా ప్రసిద్ధిపొందిన అన్నమయ్య సంకీర్తనలతోపాటు సంకీర్తనా పరిశుద్ధికి సంస్కృతంలో 'సంకీర్తన లక్షణ' మనే గ్రంథం రచించాడు. అందులో తన పద స్వరూపం గురించి విస్తృతంగా వివరించాడు. అయితే ఇది లభ్యం. కాని దీనికి అనువాదమైన సంకీర్తన లక్షణం తెలుగులో చిన తిరుమలాచార్య కృతమై లభిస్తుంది.

---

1. 'శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల జీవిత చరిత్ర' వచన రచన - పుట: 41.

అందులో —

" భగవత్కాములు గ్రుంగుంబులు
విగచిబాబిన లక్ష్మణములు వేంకటు భూమిం
గగవగ కీర్తన లక్ష్యము
లగు పద కవితా పితామహుండేగ్వదచెన్" [1]

ఇది చాలు వరకు భగవత్కాములు ప్రవచించిన పద్ధతేనని చిన అభిప్రాయాన్ని వ్యక్తం పేగ్గొన్నాడు.

అన్నమయ్య సంప్రదాయంలో గానించిన సంకీర్తన లక్షణ గ్రంథానికి అనేక చేయడు పెద తిరుమలాచార్యుడు వ్యాఖ్యానం వ్రాస్తే తరువాత్కాలీన సంగీతంగా పద్ధ గురించి చెబుతున్నానని చిన తిరుమలార్యు మూడు మాట చెప్పాడు. తరువాతి సంప్రదాయ గ్రంథం లభించక పోయినా మనుమడి ఉన్నక్రమతి లభిస్తుంది. సంకీర్తన లక్షణాలు చెప్పిన అనేకాలైన లక్షణాలకు లక్ష్యాలుగా అన్నమయ్య సంకీర్తనలు గుర్తించాడు. లక్షణకారుడు లక్ష్యకర్త కావడం అన్నమయ్య ప్రత్యేకత.

౩.6. <u>వ్యక్తిత్వం</u> :- " వ్యక్తికి తనదంటూ వున్న సింగ ప్రత్యేక తత్వం వ్యక్తిత్వం. ఈ వ్యక్తిత్వం వల్ల సాటి మానవులలో శాశ్వత గౌరవం, ధన్యత్వం లభిస్తుంది.

---

1 'సంకీర్తన లక్షణము' పద్య: 13

కేవలం చదువుల వల్ల, పదవుల వల్ల, అధికారం వల్ల సాధ్యమే గౌరవం తాత్కాలికమే. వ్యక్తిత్వం వ్యక్తికి అమూల్యమైన ఆభరణం. నిజాయితీ, ధైర్యం, స్థిరత్వం, నడవడి, పరోపకార సంకల్పం, మనస్థైర్యం, దయ, వినమ్రత మొదలైన పరిపూర్ణతల వల్ల, ఆచరణ వల్ల కలుగుతుంది."[1]

పద కవితా పితామహునిగా, ద్విపద కొప్పర్తకవిగా, శతక కర్తగా, బహుభాషావేత్తగా, లక్షణ కర్తగా సమున్నత స్థానం సంపాదించుకున్న అన్నమయ్య వ్యక్తిత్వాన్ని తెలుసుకోవడం ఎంతైనా అవసరం. అన్నమయ్య వ్యక్తిత్వాన్ని తెలుసుకోవటానికి ఆయన మనుమడైన తాళ్ళపాక చిన్నన్న చిట్టిపదంలో వ్రాసిన అన్నమాచార్య చరిత్రము' ఆధారం. అన్నమాచార్య జీవిత చరిత్రే కాకుండా అన్నమయ్య రచించిన సంకీర్తనల వల్ల కూడా అన్నమయ్య వ్యక్తిత్వాన్ని తెలుసుకోవచ్చు.

డా. పొన్నా లీలావతమ్మ గారు 'అన్నమయ్య వ్యక్తిత్వాన్ని తెలుసుకోనూసిన ఆధార్శనను గూర్చి, తత్ప్రయోజనాన్ని గూర్చి పేర్కొంటూ — "అన్నమయ్య వ్యక్తిత్వాన్ని తెలుసుకోవడం వల్ల ఆయనపై భక్తి విశ్వాసాలు, ఆయన వ్రాసిన సంకీర్తనలపై ఆసక్తి, అనురక్తి, గౌరవం కలుగుతుంది. అన్నమయ్య హృదయంతో మనం సంకీర్తనలు, గానం చేసుకోవడానికి గమ్యం ఏర్పడుతుంది"[2] అని వ్రాశారు.

---

1. 'పద కవితా పైతామహుడు' పుట ; 279.
2. 'పద కవితా పైతామహుడు' పుట ; 300.

డా॥ పొన్నా లీలావతమ్మ గారు తిన్నమయ్య వ్యక్తిత్వాన్ని గూర్చి వ్రాస్తూ

"తిన్నమయ్య వ్యక్తిత్వం మేరు పర్వతం అంతటి మహోన్నతం, వేంకటాచలం అంతటి మహిమాన్వితం"[1] అని అభివర్ణించారు.

శ్రీ వేంకటేశ్వరుని సందర్శనానంతరం సమస్యాపూరణ నవనీత క్షీరసాగరాల పీఠభూమి నక్షత్రంలా వెలిగించిన తిన్నమయ్యకు తిరుమలనాథుని భక్తిగానాన్ని ఆపలేని ఉద్గుపాలతో నుంచిపోసింది. తిన్నమయ్య వేంకటేశ్వరుని వరప్రసాదని కొండక్కి పురిటి ప్రాయం నుండీ కూడా ఐది సెలకన్న ప్రసాదమని చెప్పినదే గుర్తుపెట్టుకొని త్యాగేవాడు కాదు. వేంకటపతి పేరు వివరించి జోలపాట పాడుతూనే నిద్రపోయేవాడు కాదు.

"
. . . . . తల్లి జోస్తు
పెట్ట రమ్మని యుగ్గు పెట్ట బోయునను
పనిబూని తిరుమలప్పని ప్రసాదంబు
గొనుమని యనక లోగొనడు కేరుచును
నెడపక తొట్టిలో నిడి యింతపాటు -
పడి యింత వడి జోల బాడినేని యును
వేంకటపతి పేరు వివరించి పాట
పొంకించ కుండిన బోరార డిలడు"[2]

---

1. 'పదకవితా పైతృయంతి' పుట; 307.
2. 'తిన్నమాచార్య చరిత్రము' పుట; 10.

లక్ష్మమాంబ భక్తిగీతాలు శ్రావ్యంగా పాడుతుంటే -(ఆనందపడి పరవసించే
అన్నమయ్యకు స్ఫురద్రూపుడిలా బాల్యం నుండే శ్రీనివాసుని మీది భక్తి సాగరమైన
పొంగించుకు పోయింది. అందువల్లనే సుముహూర్తాలు పెట్టిపడ్డి తీసుకొని గానమాడానికి
వెళ్ళిన బాల అన్నమయ్య తిరుపతి వెళ్తున్న సనకాదులనే భక్త బృందమంతా
కలసి వేంకట నగం / వేం కట తీతి వేంకటం: 'వేం' పాపాన్ని 'కట' తొలగించేది
త్రుంచేది అని వేంకట శబ్దార్థం / చేరుకొని భక్తి పారవశ్యంలో ...

" కంటి నవ్వుచిలాండ కర్థ నేనగుకు
గంటి నా యభము నిక్కము విడుకొనగ
పావనంబైన పాప వినాశనమ్ము
కోవిదుల్ కొనియాడు కోనేటిగంటి

నావంటి దీను విన్నపముద్ధరించు
శ్రీ వేంకటేశ్వరు సేవించు గంటి
ఘనుడర్థ మలవడనా దేవునెదుట
నదుపుగా సంకీర్తనంబులు సేయ " [1]

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుట : 23.

కంటి నభిలాండ కర్తనధికుని గంటి
కంటి నభములు వీడుకొంటి, నిధిమూర్తి గంటి
మహనీయ ఘనఘనాణుల శైలము గంటి
బహువిభవముల మంటపమును గంటి
సమృడు నవరత్న కాంచన వేదికల గంటి
రహి వహించిన గోపురము లవెగంటి [11-జిభా-కీర్తి]

అని భూపాల రాగంలో సంకీర్తన రచనకు శ్రీకారం చుట్టాడు.

అన్నమయ్య బాల్యం నుంచీ కూడా స్వామి వారిపై నిశ్చల భక్తి కనిగిన వాడు. ఎప్పుడూ దండె భుజాన తగిలించుకొని పాటలు పాడుకుంటూ కూర్చోవడం వింటే వాళ్ళకు నచ్చేది కాదు. దీనికి తోడు తల్లి దండ్రులు, అన్నా నని పెద్దలూ అన్నమయ్యను పిలిచి పనుల్లలకు పచ్చగడ్డి తెమ్మని ఆదేశించారు. అన్నమయ్య కొడవలి తీసుకొని అడవికి వెళ్ళి గడ్డి కోస్తున్నప్పుడు అలవాటు లేని కారణంగా ప్రమాదవశాత్తు బిటికెన వ్రేలు తెగి రక్తం కారింది. ఈ దురవస్థకు తన తల్లి దండ్రులు, బంధువులు కారకులని భావించి బాలుడైన అన్నమయ్య వారిపై విరక్తి చెంది, కొడవలిని నేలపై పారవేసి –

"ఎన్నటి చుట్టంబు లిటు వంటి వార –
యెన్నటి బంధుండ నేను వారలకు –
నీ పట్టి వెల్లి నాకేల కావింప

భానిందనాలోనఁ బాయు కేల్గుర్రసు

తేల్లియుఁ దండ్రియును స్థైనంబు గుగున్న ..

నేల్ల సంపదులనై యిల్ల చరదములు

నను బ్రోచు శేషాద్రి నాథుని గొలిచి

మని యెద . . . . . ,, 1

ధని నిశ్చయించుకొని గోవిందా . . . గోవిందా అనుచూ తిరుమలకు

వెళ్తున్న భక్త బృందంలో కలసి తిరుమల చేరుకున్నాడు. తరి వ్యక్తిగత వల్ల

అన్నమయ్యమన్న నిశ్చలభక్తి ప్రశ్నార్థం తెలుస్తున్నాయి. గర్భ కోసం నెళ్ళిన బిడ్డ

[బాల అన్నమయ్య] తిరిగి ఇంటికి రాకపోయేసరికి తల్లి దగ్గులు దిగులుపడి

అన్ని చోట్ల వెతుక్కొంటూ కొన్నాళ్ళకు తిరుమల చేరి, స్వామి సన్నిధిలో గుడున

విష్ణువనే యతీంద్రుని చేత పంచసంస్కారాలు [తాపం - రెండు భుజాలు మోద

ముద్రికలు ధరించడం, ఫుండ్రం - ముఖం, భుజం, వక్ష స్థలాల్లో కంపి ద్వాదశ

ఊర్ధ్వ పుండ్రాలు ధరించడం, నామం - దీక్ష తీసుకొన్న గగ్గర మండి శ్రీనివాస

దాసుడని పిలువబడటం, మంత్రం - ఓం నమో నారాయణాయ అనే

అష్టాక్షరీ మంత్రాన్ని స్మరించడం, యాగం - భగవదారాధన పద్ధతి]

చేయించుకొని వైష్ణవ దీక్షను స్వీకరించి, స్వామి ఎదుట కూర్చొని

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుట: 12

తన్మయత్వంతో స్వామిపై సంకీర్తనలు పాడుతున్న అన్నమయ్యను చూసి
తల్లిదండ్రులు పరవశించి పోయారు. బిడ్డపై వున్న మమకారంతో అన్నమయ్యను
తాళ్ళపాక రమ్మని తల్లి ప్రాధేయపడింది. సభా పాలినామస్మద్గణోపక్తుడైన
అన్నమయ్య తల్లితో తాళ్ళపాక వెళ్ళడానికి ఇష్టపడలేదు. ఆనాటి రాత్రి
తల్లిదండ్రులు కోడుకుతో అక్కడే నిద్రించారు. ఆ రాత్రి స్వామివారు అన్నమయ్యకు
కలలో కనిపించి ఆదేశించి —

" పరచింతలడిగి నాపైనె విన్నప్త —
భరుడవై యుండ శుభంబు లన్నియును —
నసమాత్మ నిను డెందమునని వరంబిచ్చి
జనని వాక్యము ద్రోయ జనదు కుమార
పోయి రమ్మని నప్పుడు మేలుకాంచి
యాయచ్చుతుని గొనియాడి మ్రొక్కుచును
జననియు దాను నిచ్చలు దొంటి భక్తికి
జనుదెంచి నిజ నివాసము బ్రవేశించె " [1]

కుమారా! ఇతరమైన చింతబడని భారం నామీద వేస్తే అన్ని శుభాలూ
కలుగుతాయి. తల్లిమాట జవదాటకూడదు. వెళ్ళి రమ్మని స్వామి చెప్పిన తర్వాత

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుటలు : 28, 29.

అన్నమయ్య మేటుకొని తల్లితోపాటు ఇంటికి వెళ్ళాడు. ఈ సంఘటన వల్ల అన్నమయ్యకు స్వామిపై ఉన్న భక్తి వినయాలు వ్యక్తమన్న తాయి.

తొళ్ళపాక చేరిన తర్వాత తల్లిదండ్రులు అన్నమయ్యకు పెండ్లి చేయ దలచి పిల్లనిమ్మని బంధుమిత్రులను అడిగితే, ఎప్పుడూ శ్రీరామ, గోవింద, నారి అనుకొంటూ సంసార జీవితం పట్ల విముఖత్వ చూపించే చాపగడ్డకు కన్నలను ఇవ్వమని వారు సమాధానం చెప్పారు. వాళ్ళకి కూడా శ్రీనివాసుడు కలలో కనిపించి తన భక్తుడైన అన్నమయ్యకు కన్యనలనిచ్చి వివాహం చేయమని ఆజ్ఞాపించాడు. స్వామి ఆదేశం వల్ల సంతోషించిన వాళ్ళు సంతోషంగా అన్నమయ్యకు తిరుమలమ్మ, అక్కలమ్మ అనే ఇద్దరు అక్కా చెల్లెళ్ళయిన కన్యలనిచ్చి వివాహం చేశారు. గృహస్థాశ్రమ ధర్మాన్ని నిర్వహిస్తున్న అన్నమయ్యకు తాను స్వీకరించిన విశిష్టాద్వైత మత తత్త్వాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలనే సంకల్పం కలిగింది. వెంటనే అన్నమయ్య తన కుటుంబంతో తిరుపతికి వెళ్ళి నాటి ఆచార్యులలో ప్రసిద్ధుడైన తిరువళ్ళీ శతకోపయతిని ఆశ్రయించి అక్కడే కొన్ని ఏళ్ళపాటు గురుముఖతః వైష్ణవమత గ్రంథాలను, ముఖ్యంగా ఆళ్వారులు రచించిన 'దివ్య ప్రబంధం' అనే పద కవితా సంకలనాన్ని /ఆళ్వారులలో శ్రేష్ఠుడైన నమ్మాళ్వారు ఆదేశించగా శ్రీవైష్ణవాచార్య పరంపరలో ఉద్భవుడైన నాథముని 10వ శతాబ్దంలో ఆ కవితలన్నిటిని నాలాయిర (నాలుగు వేలు) 'దివ్య ప్రబంధం' అనే పేర గ్రంథ రూపంలో సంకలనం చేశాడు/, వాళ్ళకి శాస్త్రాలు బోధిస్తూ

శ్రద్ధగా అధ్యయనం చేశాడు. ఈ సమాచారం వల్ల అన్నమయ్య భాగవత భారత భాగవతాలను పూర్తిగా ఆకళింపు చేసుకొన్న పరమ భక్తాగ్రగణ్యుడని తెలుస్తుంది. శ్రీవైష్ణవులు గోవిందాష్టక శరణాగతి శాస్త్రంగా పరిగణిస్తారు. అహోబిలంలో నివసిస్తూ —

' అంతరంగమున తాను పాడి పలచిన చాలు
అంతటి మీది పను లాతడే యిచ్చును '

అని చాటే ప్రపత్తి మార్గ విశిష్టతను అన్నమయ్య చక్కగా అర్థం చేసుకొన్నాడు.

అన్నమాచార్యులు మానవజాతి కల్యాణం కోసం భగవద్భక్తి తత్త్వాన్ని సంకీర్తనల ద్వారా ప్రచారం చేశాడు. శరణాగతి తత్త్వాన్ని బోధిస్తూ, మధుర భక్తి సంప్రదాయాన్ని వివరిస్తూ సాగిన అన్నమయ్య సంకీర్తన పద్ధతి జిగన్మోహనమై ప్రసిద్ధి కెక్కింది. అతని సంకీర్తనలలోని పారిభక్తి తత్పరత, అనితర సాధ్యమైన అద్భుత భావన, పదలాలిత్యం, వీటితో పాటు అన్నమయ్యగాత్ర మాధుర్యం విన్న ప్రజలందరూ వేనోళ్ళ కొనియాడసాగారు. అన్నమయ్యకు లభించిన ప్రజాదరణను వర్ణిస్తూ చిన్నన్న —

" విన్న వారెల్ల సుప్పిర్యారి యిక్క
ప్రన్న వినుట నిండు పండుభ్రక్ సేయ
తుంబురుడో, నారదుడో, కాక బూవి

భూబుని తిరుగు గంధర్వుడో, కాక

మనుజుడో యన్నమయ్య" [1]

అని సర్వదినులు సంతోషించారని వర్ణించాడు. తాళ్ళపాకను సమీపంగా

చేరే టంగుటూరును పాలించే విద్యానగర దండనాథుడు సాళ్వ నరసింగరాయుడు

అన్నమయ్య విద్వత్తుని విని, తానే సకల పరివారంతో వెళ్ళి అన్నమాచార్యుని

దర్శించి వెలగేని కానుకలు సమర్పించి చేతులు మోడ్చి ---

"శ్రీ కృష్ణ మన్ననఁ గ్రీడి భూచక్ర ..

మేక శక్రంబుగా నేలిన పగిది -

నాలాగు మీ సహాయము నాకు గలుగ ...

నేటు భగ్నమొక్క నేక చక్రముగ

నన్ను మన్నించి విన్నపమాలకించి

కృష్ణ మాయాధికుడ కీగు దెంచి

మాకు బుద్ధులు సెప్పి మా చేయుప్యుడి

చేకొని మమ్ము రక్షింపరే ....." [2]

అని తనకు గురువుగా తోడు నీడగా నిలిచి ఆశీర్వదించమని ప్రార్థించాడు.

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుట; 30
2. 'అన్నమాచార్య చరిత్రము' పుట; 31

నరసింగరాయని వినయశీలానికి మెచ్చి వైష్ణవ దీక్షాస్వీకారానికి గాఢోపదేశం
కుపకరిస్తుందనే అభిప్రాయంతో అన్నమయ్య భగవత్సేవాంకర్యానికి దివిటీలపట్టగా వీరుడ
నంతవరకు చింతాపరని మాట ఇచ్చి నరసింగరాయని దీక్షాస్వీకారానికి ప్రోత్సహించాడు.

నరసింగరాయులకు తొట్టతొలినుంచి అభ్యుదయ పరంపరగ సంప్రాప్తిస్తూనేవుంది.
క్రమంగా అభికారం విస్తరించి, విజయనగర సామ్రాజ్యానికి పెనుగొండ దుర్గాధి
పతి అయ్యాడు. తన అభివృద్ధికి అన్నమాచార్యులు ఉపకరిస్తారని
భావించి, అన్నమయ్యకు పెనుగొండలో తన నగరు సమీపంలోనే ఇంక నగరు
నిర్మించి అన్నమయ్యను పెనుగొండకు ఆహ్వానించాడు. నరసింగరాయని కోరిక
ప్రకారమే అన్నమయ్య పెనుగొండలో తనకై నిర్మించిన నగరంలో నూతనమై
తన సంకీర్తనల ద్వారా విశిష్టాద్వైత మత వ్యాప్తి చేసుకొనసాగాడు.

అన్నమయ్య పదాలు శ్రుతులై, శాస్త్రములై, వేంకటేశుని వల్లభ గతి
క్రీడా రహస్యాలై కీర్తనలై పొంగాయి. ఇంక గోడు సోల్వ నరసింగరాయలు
అన్నమాచార్యుని తన కొలువుకు ఆహ్వానించి వేంకటపతిపై మధురగ పదాలను
పాడి వినిపించమని సభాముఖంగా ప్రార్థించాడు. సభలో కవులు, నిష్ణాతులు,
గాయకులు, సామంతులు, దండనాథులు కొలువుతీరి వున్నారు. అన్నమాచార్యుడు
రాజు కోరికను మన్నించి —

" చెలులార వేంకట శిఖరి నాయకుని
కలికికీ గడగంటి గనుపట్టు నెయ్యపు

-బెబవమీ గతినుగాఁ, డెప్పుడే గురిన
నబున్పునఁ బ్రాణేశునాటిన చూపు
నిలుపునఁ బెలుకఁ నుంచిన సోనితంబు
తలపోయుఁగాదు గదా" [1]

" ఏమొకో చిగురుటధరమున నొడనెడఁగస్తురి నిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదుగదా
కలికి చకోరాక్షికిఁ గడ కన్నులగెంపై తోచిన
చెలువం బిప్పుడి దేమో చింతింపరె చెలులు
నబువునఁ బ్రాణేశ్వరు పై నాటిన యాకొన చూపులు .
నిలుపునఁ బెరుకఁగ నుంటిన నెత్తురు గాదుకదా " [2]

అనే మధుర భక్తి సంభరిత పదాన్ని భావబంధురంగా పాడి వినిపించాడు.

రాత్రివేళ శ్రీనివాసునితో శృంగారం నెరపిన పద్మావతి (పద్మం తాల్చిన దేవి)
కువ వేళ శయ్యా మందిరం నుండి వెలుపలికి రాగానే ఉమెము నుసిసిు పర్యంతం

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుట; 36.
2. 'శృంగార సంకీర్తనలు' — సంపు; 12 సంకీ; 81.

గుచ్చి గుచ్చి చూస్తూ చెలికత్తెల పరిహాసం చేయటం ఈ పాటలోని ప్రత్యేకత. (దక్షిణ దేశంలో అమ్మవారిని 'అలర్ మేల్ మంగై'; పుష్పంపై ఉద్భవించిన తరుణి అనే తమిళ నామంతో వ్యవహరించబడం కనిపిస్తుంది.) ఈ పాట విని రాజు, సభలోని వారు తన్మయులయ్యారు. నరసింగరాయలు ఈ పాటలోని శృంగార భావానికి ముగ్ధుడై తిరిగి తిరిగి ఈపాటను పాడించుకొని 'ఖని కవిత్వం' అని ప్రశంసించాడు. ఈ పాటలోని కవితగాని, శృంగార భావం గాని కాళిదాసాది మహా కవుల కావ్యాలలో కూడా కానరాదని పొగడి అన్నమాచార్యుని కాంచన సాంబరాలతో ఘనంగా సత్కరించి, తనపై కూడా ఇలాంటి పాట రచించి పెట్టమని కోరాడు. వెంటనే అన్నమయ్య 'హరిహరీ!' అని చెవులు మూసుకొని —

"హరి ముకుందుని గొనియాడు నా జిహ్వ
నిను గొని యాడంగ నేర దెట్లైన"[1]

"నరహరి కీర్తన నాసిన జిహ్వ
వొరుల నుతింపగ నోపదు జిహ్వ"[2]

అని తన దీక్షను తెలిపి రాజు కోరికను తిరస్కరించి సభనుండి బయటకు

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుటలు; 36, 37.
2. 'అధ్యాత్మ సంకీర్తనలు' — సంపు; 2 సంకే; 144.

నడిచాడు. తన పోషణలో ఉంటున్న సంకీర్తన పగుడు నిగుసుబట్టగా తన పరిజనం ఎదుట తన మాటను ధిక్కరించి వెళ్ళడం తీవ్రమని భావించిన నరసింగరాయలు భటులను పిలిచి అన్నమాచార్యునికి 'ముసుగు రాయర గండ' సంకెల బిగించి చెరసాలలో వేయించాడు. అప్పుడు అన్నమయ్య --

"సంకెల లిడువేళ, జింపెడు వేళ—
సంకీర్తి బుణదండ లాగెడు వేళ
వదలక వేంకటేశ్వరుని నామంటె
విడలింప గతిగాని వేరొండు లేదు
వసమాయె నుతగాడె నావగ పెల్లసుడుప్ప ---"[1]

"
ఈకటి వేళల అలపైన వేళలను
తీకువ హరినామమే దిక్కుమరి లేదు
. . . . . .
సంకెల బెట్టిన వేళ, చంప బిరిచిన వేళ
అంకిలిగా అప్పుల పారాగిన వేళ
వేంకటేశు నామమే విడిపింపగలిగాక
మంకు బుద్ధి బారిన మతిలేదు తెలిగు"[2]

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుట; 38.
2. 'అన్నమాచార్య అధ్యాత్మ సంకీర్తనలు' సంపు-1 సంకీ; 158.

అని ఆర్త త్రాణ పరాయణుడైన శ్రీ వేంకట పెద్దయ్య ప్రార్థించగా సంకెళ్లు ఫూడి పడ్డాయి. ఈ అద్భుత దృశ్యాన్ని చూసిన గాణభటులు వెంటనే వెళ్ళి నరసింగరాయలతో చెప్పారు. అహంకారం, అధికార దర్పంతో విర్రవీగే నరసింగ రాయలు నవ్వి భటుల మాటలు నమ్మక లంచానికి ఆశపడి ఆ పని చేసినట్లు భావించి, ఏం జరుగుతుందో స్వయంగా తానే పరిశీలించాలనే ఉద్దేశంతో చెరసాలకు వెళ్ళి అన్నమాచార్యుని చూసి ఏమయ్యా అన్నమాచార్య! దగ్గరున్న వారికి లంచమిచ్చి వేయని సంకెళ్లు ఫూడిపోగారూడుతు నీ వెన్ని మాటలు చెప్పినా నిన్ను నేనిలా పోనిస్తానా. అదే నిజమైతే నేనుగూడ సంకెళ్లు మళ్లీ వేయిస్తాను. నీ సంకీర్తనకు అది ఫూడిపోతే నిజమని నమ్మి నీ పట్ల ఫుణ్య దైవాన్ని, నిన్ను, నీ మహిమను 'బాఫురే' అని మెచ్చి పోతిరానవచ్చునని తిరిగి సంకెళ్లు వేయించాడు. రాజు అజ్ఞానానికి అన్నమాచార్యులు బాధపడి, వేంకటేశ్వర మహిమను చాటి చెప్పే ఆ సంకీర్తన తిరిగి పాడాడు. వెంటనే మదాంధుడైన రాజు ఎదుటనే అన్నమాచార్యుని సంకెళ్లు ఫూడిపడ్డాయి. ఆ అద్భుత చర్యకు రాయలుదిగి పడి భయకంపితుడై తన తప్పిదాన్ని తెలుసుకొని అన్నమాచార్యుని అవతారపు రుషునిగా భావించి ఈయన పాదాలపై పడి —

'అపరాధినపరాధి నన్నమాచార్య
క్షమియించు నరసింహ క్షమణ శరణ్య'[1]

---

1. 'అన్నమాచార్య చరిత్రము' పుట: 37.

తెల్లమి జీవుఁడు దేహము మోచుటఁ
బొల్ల నన్నఁబోదున్నంతగాలము
మల్లాడి వారినే మఱవఁగవలదు [3-45]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

రాట్నము నిలువక గుండ్రలు నిల్చునా :– రాట్నమే (సాలెవారు నూలువడికే యంత్రం)

నిలువకపోతే ఇంక బుణ్ణడి సుద్ధ కదులుకోవడం ప్రారంభమవుతుంది. దాన్నిమార్చడానికి
కోసం పెట్టిన సుంద్రాళ్లు పాడవడం తెలియదు. ఇలాగే నీ గుడ్డి తేకపోతే ఫుల్లుకర్ర
ఆగమని శ్రీ వేంకటేశ్వరుడి ఉద్యోగంలో పోయే సమయానికి ఎన్నో మార్పులు . .

. . . . . .

. . . . . .

వన్నులు గోల్పును నిలువున గుణగ్రహణ మొసగిన
సన్నుతి నీ యుప్పణ తేక భువనమును మానునా [౫-౧౭౧]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించి తద్వారా సకలమునకును
కారణం శ్రీ వేంకటేశ్వరుడేనని, అతని అజ్ఞకు లోబడే డుగ్గన్న గుణావస్థ
వర్తిల్లుతుందని నిరూపించాడు.

3.10. వ్యాప్తిలోగ సంబంధమైన సామెతలు : (అంగడి - సంత)

అంగడి బేరాలు కొసరడుగక మానదు :- సంత బేరాలలాగ కొసరు అడుగకుండా ఉండదు. అలాగే అందాలు బావున్న లేకున్న కొనగలిస్తే వ్యంగంగా నయినదని ఎవరినో మోహాస్తున్నాడు. శ్రీ వేంకటేశ్వరుడ కరగి వచ్చి నన్ను కరిగాడా లేదా అని నాయిక అలమేల్మంగ పలికే సందర్భంలో అన్నమాట్లు.

సింగారపు దొళనమ్మ కొనసుపై నుండగాను
ముంగిట నెవ్వరి కోయి మోహించేనే
ఇంగితాన శ్రీ వేంకటేశ నన్ను గూడితివి
అంగడి బేరాల కొసరడుగకి మానదు (27-2182)

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

అమ్మే దొకటియును అసిమలోని దొకటి :- ఒకటి ఖంటే ఒకటి పైకి చెప్పడం అని అర్థం. అసిమి/అద్దు మాద రెండు వైఖ్యలా సరుకులు వేసేందుకు గోనెలా కుట్టిన సంచిలోని మంచి సరుకు చూపించి తర్వు సరుకు అమ్మి వ్యాపారులు మోసగించేవారని ఈ సామెత చెబుతుంది. ఇక్కడ మాటకు తీరు మనసాక తీరుగా వున్న నాయకుని నిలదీసి నాయిక - నీవు చెప్పే దొకటి సంచిలో దొకటి. వేడుక పుట్టించే

నీ మాటంటే నివగాని వేదాంతం, పలికేటి రొట్టకొట్టుడు గుర్రపు వైరాగ్యం
నెలపురాయి నుర్కరడు నాటలాగ చెవ్వేట్ట మయిపోతుంటే నిజమయిన వేదాంతులు
నీ మాటలాస్తే పడుతుంటేనని సుతిమెత్త పరాయిపక్షాలు ఉన్నమయిపోవు...

నిక్కమైన వలపొక్కటి వగ్గటి నేర్చినవు
పక్కన నీ సుద్దులు చెల్లా డుచ్చి దేలి నిశ్చలుడు

వేడుక నీ సలుపులు నివగాని వేదాంతం
కుండేది గొల్లెతల గుంపుగ గూడి
ఆడేటి దొకటి నీ గుసగుసలాడని దొకటే
యీడనాతో నాడు మాటనిలిచ్చినా నిజమా /కెం-భం/

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించి డింకడని తగిని వేగొకటి
విక్రయించే వ్యాపారుల మోసాన్ని స్ఫురింప చేశాడు. ఇంకా...

పిలిచితే రారాదా ప్రియుడను నా కంటా
చెలరేగి చెలగేగి చెప్పుకొందువు
అలరి యమ్మో దొకటే నసిమలో దొకటైతే
వెలదుల కెటువంటె వేగిగుచ వచ్చును /కీ-3౧౪/

పిలిచినా రాన్న ప్రేమము, జేసేన్న
యెలమి రెండుం నడిసేవిడి గోటిదే
గలరి యమ్మే దొకటి యసిమాలు (లు?) దొకటంగను
చెలి యాతని కేమని చెప్పదుమే నేము /౭౫-౫/

అమ్మేది వొకటి అసిమాలు దొకటి
నెమ్మది నీ యుతేసి నేగనే నేను
కమ్మి శ్రీ వేంకటు పతి, గలసేటి వేసేతి
కమ్మర గమ్మరనిదే కలదింతేకాన్ని /౭౫-౩౮.౩/

అమ్మేటి దొకటియు నమసిమలాని దొకటి
యిమ్ముల నీ యండే కంటి మినివోదిష్టాంతము

మతిలో నొకటి వెట్టి మాట వేగొకటాడేటి –
మతకారి నిన్ను దూరమావసములా
తతి సగము సంపాము తగునరు డొసగ –
మితళ్ళగగై కొంటి విదివోదిష్టాంతము /౭౭-౩౭/

అమ్మో దొకటిగాను అసిమాఱు దొకటి
జిమ్ముల మా గుణాములు గొనవ జోటేదయ్యా /3-176/

అమ్మిడి దొకటి అసిమాఱు దొకటి
బిమ్మిటి నిండేటి పెద్దలమయ్యా /1-98.3/

అమ్మో దొకటియును (యని!) యసిమాఱు దొకటిగాని
కమ్ముకొని నీయగదె కనిగె నీ మాట /11-1భా..103/

అనేవి అన్నమయ్య శృంగార అధ్యాత్మ సంకీర్తనల్లోని ఇతర ప్రయోగాలు.

అలాగే భక్తి సామెత ప్రయోగానికి సంబంధించి...

అమ్మో దొకటియును నసిమలా దొకటియు
నమ్మిన నీ మోహమింతా కానరాదా నాకును /23-284/

అనే పెద తిరుమలయ్య ప్రయోగం కనిపిస్తుంది. ఇంకా—

'యాడేది యొక్కటి యసమిలా నొకటి
కూడునే యిటులాడ గురునాథు తోడ' అనేది

చిత్తూరు గంగాధర కవి ప్రయోగం.[1]

ఏవల భయపడ్డ వారంగడీ బడితే దొర—

లోవల విచారించి వూరడింతు రంతలోనే:— భయపడి వీధిలో పడిన వారిని

1. 'శృంగార భల్లాణ చరిత్ర', ద్వితీయా శ్వాసము: 36.

గ్రామాధ్యక్షులు కారులు వివాహించి శృంగరించుటలాగున్నది గనుక గుహ్యోక్తిగానున్నది.

అలాగే ఈ సృష్టి కంతటికీ పాలకుడవైన వేంకటేశ్వరా నీవు శ్రీదేవుల మధ్య అనిపనికి సరిపడ్డవాడవు అన్నమయ్య.

ఈవల భయపడ్డ వారంగడి బిగితే దొర-
లావల వివాహించి శృంగరించుటగునటనే
శ్రీ వేంకటేశ నీవు సృష్టికంతా నేలికవు
వేవేలు మా మొర నీవు వివాహించ కూడేవా ||౧౦౪||

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

<u>కోరిన దొకటుండగా గొసరు వేరొకటాయె</u>:- సంతలో ఏదైనా ఒక వస్తువు కొన్నప్పుడు పెచ్చుగా ఇచ్చేది కొసరు. అయితే కోరిందే కొసరుగా పొందడం సంతోషకరం. కాని ఒకొసారి కోరింది ఒకటైతే కొసరుగా లభించేది వేరొకటి అవుతుంది. కొసరు కాదనలేక కోరింది గాక అప్పుడు ఆయా వ్యక్తులు పడే అవస్థ అంతా ఇంతా కాదు. అదే పరిస్థితి అన్నమయ్య శృంగార సంకీర్తనల్లోని నాయకుడికి వచ్చింది.

దక్షిణ నాయకుడైన శ్రీనివాసుడు ప్రేమతో పేరుపెట్టి ఒక ప్రియురాలిని -చేర రమ్మని పిలిస్తే అతని కటాక్షంకోసం కాచుకొని వున్న

మరొక స్త్రీ మాగుపేగుతో నెమ్మదిగా -డీకొట్టి గగిసిగు గొడుగుతెల
-చెలికత్తె గమనించి శ్రీనివాసుని పట్టిస్థితిని ఉద్దేశించి పాడే సంకీర్తనలో

పేగుకొని గయ్యాళితెసు స్త్రీవధమాటలు జిలిమగా
మూడు పేదు దొకతె నెమ్మది మాటలాడె
కోరిన దొకటుండగా గొసగు వేరొకటుండదు
యీతతి నీ భాగ్యము లేమి -నెట్టిదన్యుల్ (పగ.వగ)

అనే చక్కి సంకీర్తనలో అన్నమయ్య శ్రీ సతీమణి ప్రయోగించు (పతాపము
స్మరింప చేశాడు.

-చేరి ఫుప్పమ్మే వాడు చిట్లు వేగనడటు:- ఉప్పు అమ్మే వాడు తాను
ఉప్పు కొలిచే కొలమానిక చిట్లు (పగుళ్లు) పట్టించుకొని విధంగా
శ్రీ వేంకటేశ్వరా! నన్ను పుట్టించిన వాడవ్వ పగుళ్ల వంటి నా దోషాలెంచక
ఓర్పుతో నా భారం ఎలాగైనా నీవే మోయక తప్పదంటూ పలికే
సందర్భంలో అన్నమయ్య -

-చేరి ఫుప్పమ్మే వాడు చిట్లు వేగనడటు
భూరకే శ్రీ వేంకటేశ వోసిక తోడ

ఊరయ నన్నూ బుట్టించినట్టి వాఁడవ్వ నాఁబాంగ.
మేలీతివైన మోక్షమిఁక నుంత్యగ్నము (౭-౩౪)

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాఁడు.

౩.౩. నాలుగేలు, కొలఁతలు, తూనికలకును సరిపోగడగాని సామెతలు :-

ఎన్నగ సౌర్ణాటుంక మిలతేటాము జెల్లినట్లు
సన్నపుఁ దోట బిళ్లలు సరిగా జెల్లునా :- వాడుకలో నుంగరాలు నాలుగేలు (సౌర్ణాటుంకము) చెల్లినట్లుగా తాఁటి బిళ్లలు (వెర్రితలలు వేసిన తుంగమ్మ ప్రభువొకడు తాఁటి బిళ్లల నాణేలు అచ్చొత్తించి ప్రచారానికి తీసుకురా ప్రయత్నించాడని చరిత్రకారులు చెబుతారు. ఈ తాఁటి బిళ్లలు అవేనేమో అంటారు వేటూరి ఆనందమూర్తి గారు.[1]) చెల్లుతాయా. అలాగే అన్ని మతాలు ఒకటే అయినా వాటిలో మేలుకోళ్ళ తేడా లేదా. అందరిలో భగవంతుడున్నా యోగ్యతల్లోని తేడా గుర్తించాలంటూ అన్నమయ్య –

అన్ని మతములు సరియైతేను వాసి లేదా
చెన్నగు బురాకొలు చెప్పఁగాఁ

---

1. 'తాళ్లపాక కవుల పద కవితలు - భాషా ప్రయోగ విశేషాలు' పుట; ౫౦౦.

యెన్నఁగ సొగ్గాటుంక మింతఁజాలము జెల్లినట్లు
సన్నపు దోఁవ బిళ్లలు సలిగాఁజేసినవా /జో.గా/

అనే సంకీర్తనలో ఈ సొమ్మెతనము ప్రయోగించాఁడు.

కల్లమాడ దొడ్డ ముద్ర :- అన్నమయ్య కాలాన నాఁటి నకిలీ నాణేలు ప్రస్తావన ఈ సొమ్మెతలో వినబడుతుంది. నకిలీ నాణేలు తయారుచేసేవాఁడ్ని 'యెట్టు కొట్టడం' అంటారు. సరిదిద్దిన నాణేలమీఁదే ముద్రా దోషాలు వుండటంచే నకిలీ వాటికే మంచి ముద్రా దోషాలుండటంయని వీఁడు ఈ సొమ్మెతను బట్టి తెలుస్తుంది. అదే విధంగా లోకులు సొగుబడి చెబుతున్నాఁగని, ఇప్పుడు లోకాచేవే బ్రహ్మదేవుఁడు భండఁగా, తెరువాఁడి బ్రహ్మపదవి ఒకరికి కట్టఁబెట్టి అప్పటి త్రిమూర్తులలా వారికి సొంటి చెప్పబోయే ఈ మాటలు లోకులకు చెల్లుతాయా అని పలికే సందర్భంలో అన్నమయ్య -

కల్లమాడ దొడ్డ ముద్ర కటకటా
చెల్లుబడి కల్లలు చెప్పేరు లోకులు

యిప్పుడేవే బ్రహ్మదేవుఁడిట్టే భండఁగమీఁదటి -

వొప్పగు బ్రహ్మ పట్టమును వొసగికి వెచ్చవెట్టి
అప్పటి మూడు భుర్జులు గుణములా నీతని సరి.
చెప్పఁ బాయ్కొ నీమాట చెల్లునా లంకేశుకు /2-18/

అనే సంకీర్తనలో ఈ ప్రసిద్ధమైన సామెతను ప్రయోగించాడు. అంతే.

చెల్లబడి గలవాని చేత చెల్లు వింతవే
చిల్లర వారి చేతలు చిరు చేదుచే
బిల్లిదుని చేతనుంటే పచ్చఁ బూస మాణిక మే
కల్లమాడ దొడ్డముద్ర కతకుఁ గాళ్యున్నవా /20-377/

అనేది అన్నమయ్య శృంగార సంకీర్తనల్లోని మరో ప్రయోగం.

కామధేనువ్వ దెచ్చి కాసుకె వెలకొసగ

కామించ నదికుల కడుఁ గొరత గాదా :-- కామధేనువును తెచ్చి ఓ కాసు (దుగ్ధానిలో నాల్గో భాగం. రాగినాణెం) కు అమ్మితే ఈ కామధేనువ వల్ల ప్రయోజనం పొందుతున్న వారికి తీరని లోటు కలుగుతుంది. అలాంటిదే మోక్ష సాధన కోసం ఉద్దేశించబడిన ఈ శరీరాన్ని తుచ్ఛమైన వాటికి లోను చేయడం. అది మోక్ష సాధకమైన ముముక్షువుల కెంతో మనస్తాపాన్ని కలిగిస్తుంది. నియమాలతో శ్రీనాథుని పాద కమలాలను

సేవించి నీచమైన కోర్కెలు కోర తగదని పలికే వాడుగాను (స్వగతం)

కామధేనువున్న దెట్టి కొసుకె వెలికొసగ

కామిగాన నట్టకులకు కడు గొరగాక గాదా

శ్రీమంతుడైన శ్రీ వేంకటేశ సామి

సేమమునఁ గొలిచి యిచ్చెనములడుగఁదగునా /కే. కర్ణ/

అనే సంకీర్తనలో తరిగొండ వెంగమాంబ ప్రత్యక్షంగా చెబుతోంది.

కాసు వీసు బడి యుంటే కైకొని యెత్తుదురు :- నాలుగేళ్ళ పసివాడైనా

ఇంట్లో వున్నా వీధిలో కాసు పడి వుండటం చూస్తే చేతిలోకి తీసుకొని

పోతారు. అదే విధంగా చేతులు మోడ్చి లక్ష్మీదేవి ప్రక్కనే వుండగా

పొరుగింటి పుల్లకూర రుచి అన్నట్టు మరెవ్వరి కోసమో ఆశపడుతున్న

శ్రీనివాసుని చూసి ఓక చెలికత్తె నాగరుని వుద్దేశించి పలికే

సందర్భంలో అన్నమయ్య --

సేస వెట్టి లచ్చి మమ్మ చెంగటనే వుండఁగాను

ఆసపడే వెవ్వరికో అప్పటి నీవు

యీటు లేని సిరులెల్లా నింటిలోనే వుండఁగాను

కాసు వీదిఁ బడి యుంటే కైకొని యెత్తుదురు /27-28/

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించడం ద్వారా భక్తి కొద్దీ భగవంతుని అనుగ్రహం ఉంటుందనే విషయం తెలియజేశాడు.

ధరణీ శునాజ్ఞల తమ దేశములందు

సిరుల నాణెపు ముద్ర చెల్లినట్లు :- ప్రభువు ఆజ్ఞతో ముద్రింపబడిన నాణేలు రాష్ట్రాల్లో చెలామణి అవ్వతుండగా శ్రీపతి ముద్రలు తిరునామం, శంఖు చక్రాలు ధరించిన హరిదాసులు మూడు లోకాలలో చెలామణి (శ్రేయస్సులు పొందడంలో) కావడంలో విడ్డూర మేముంది శ్రీనివాస ముద్రాధారులు ముల్లోకాలలో పూజ్యులేవని పలికే సందర్భంలో అన్నమయ్య –

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించడం ద్వారా భక్తి కొద్దీ భగవంతుని అనుగ్రహం ఉంటుందనే విషయం తెలియజేశాడు.

ధరణీ శునాజ్ఞల తమ దేశములందు

సిరుల నాణెపు ముద్ర చెల్లినట్లు :- ప్రభువు ఆజ్ఞతో ముద్రింపబడిన నాణేలు రాష్ట్రాల్లో చెలామణి అవ్వతుండగా శ్రీపతి ముద్రలు తిరునామం, శంఖు చక్రాలు ధరించిన హరిదాసులు మూడు లోకాలలో చెలామణి (శ్రేయస్సులు పొందడంలో) కావడంలో విడ్డూర మేముంది శ్రీనివాస ముద్రాధారులు ముల్లోకాలలో పూజ్యులేవని పలికే సందర్భంలో అన్నమయ్య –

తులా దూచ బ్రేడెంత తూకమనగలదే :- ఉన్న బంగారానికి తగినదే

తూకం ఉన్న నిధంగా మనసులో వలిసెనంత తాపత్రయమెల ఉంటే సొమ్ము

చేతుగులకుందని పలికే సందర్భంలో అన్నమయ్య –

తలపులో వలిసెంత దలంచెనేడి వాని –

కలిమిగయు సుఖమును గలదంతే

తులా దూచ బ్రేడెంత తూకము సనతే

. . . . . [1.213]

ధరణీశునొడ్డాల తమ దేశములగదు
సిరుల నాటెప్ర ముద్ర చెల్లీనట
తిరువేంకటాద్రి శ్రీదేవని ముద్రలు
ధరియింపగ నింతేటి జెల్లుటరుదా /1-3౫/

అనే సంకీర్తనలో ఈ సొమెతను ప్రయోగించాడు.

మంచునీరు కుంచాల బోయుట :- ఉపయోగమైన కార్యాన్ని నిర్లక్ష్యం చేయడం

కడు నేర్పరి అనే అర్థంలో ఈ సొమెతను వాడుతుంటారు. భ్రమర మొహనమైన వేణుగానంతో విరహులను పరితపింప -చేస్తూ చేతికి దొరికినట్లే దొరికి ఉంతలోనే మాయమయ్యే వేంకట కృష్ణునిపై అలిగిన నాయిక పద్మావతి అతనితో 'ఏమి చేసినా -బెల్లు తుందని -బేస్తున్నావ్ర కుదురుగా భ్రంటూవో భ్రండవోగాని నిన్ను నేను భరించలేను. బంగారంలాంటి గొల్ల పడుచులను ప్రేరేపించి తొలగిపోలేదా అదే విధంగా మంచునీరు కుంచాల (కుంచం అంటే నాలుగు మానికల ప్రమాణం) లో పోసే నీ వట్టి మాటలతో నన్ను సంతృప్తి పరుస్తూ వేధించక పోతావా పో' అని నాయిక నాయకుని ప్రయత్న కోపంలో పలికే సందర్భంలో అన్నమయ్య —

సెట్లనంటా నేమైన చేయ నచ్చేశనే.
నొల్లనిన్ను సక్కసాయు నుడేవో భండవో
. . . . . .
. . . . . .
పొయశ్ర వాగ్శలనే ప్రైడివంటి గొల్లెతలు
సొయసంపే తోలుగవా సటుకాడ
మాయలు బెట్టుచు నీశ్ర నుంచు నీరు కుచాలు
బోయుచు నన్నేపక పోయేవో పోవో [12-285]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

ఈ సామెత ప్రయోగానికి సంబంధించి --

'గలి వెన్న బుచ్చ గొండలు దొంతి వేర్వ
నిల మంచు గుంబాన గొలువ రేవగలు'

అనేది పొబ్బరికి సోమనాథుని పండితారాధ్య చరిత్ర, పురాతన ప్రకరణం, మల్లాణుని కథలోని ప్రయోగం.

3.12. ఉద్ధర్షణికి సంబంధించి సామెతలు :-

ఓడ గట్టిన దూలము

అటు నిట్టు బారలినీ నండవాయదెప్పడు :- నీనికి అనుకూలమైనదని భావము.

ఓడ అటూ ఇటూ పొల్లినా దాని మధ్యలో గట్టిగా ఫుగడే గూటాలు కదలవు.

మునుగనీయకుండా కాపాడుతుండుగదు. అలాగే మానవుడెన్ని తప్పులు చేసినా

త్రోక్కినా వారిని అధోగతి పాలు కానీయకుండా వారి పుట్టు పెరుగులను

కారకుడైన శ్రీనివాసుడు దయతో కాపాడవలెనని మనికే సందర్భంగా

అన్నమయ్య –

పుట్టించే వాడవు నీవు పొదలే వారము నేము
యెట్టుండినా నీకు బాదు యెన్నటికిని
వాట్టుక శ్రీ వేంకటేశ వోడ గట్టిన దూలము
అటు నిట్టు బారలినా నండవాయదెప్పడు [3-97] 2ర-166]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. ఈ సామెత ప్రయోగానికి సంబంధించి—

ఉ. ఈడకు దూరి మాటలిక నాడకు వత్తువుగాని భూరకే
వాడకు మోము జవ్వనము వాడకు మెవ్వతె పట్లు వైనసే

వెండకుఁ బూఁక కై దొనకు దాఁడుగు పొక్కిరు లేల పుట్టుఁగా
నోడకు దూలమైన క్రియ నోడఁక కూడుమ మేకటేశ్వరా

అనేది పెదతిరుమలయ్య శృంగార నైషధ సత్కృతి కర్తృత్వాన్ని స్వయముగా.

అలాగే —

కం. ఈ లింగము లోఁ బ్రాణము
గాలము గడ వాఁక, నోడఁ గట్టిన దూలము
బ్లై లంకె నుండఁ జేసితి,
నేలా తుందుడుకు? పల్లె కేఁగుఁడు మీరల్

అనేది మహాకవి భూర్జటి శ్రీకాళహస్తి మహాత్మ్యం తృతీయాశ్వాసంలోని ప్రయోగం. —అలాగే —

కీ. ఓడ గట్టిన దూలమై యుండవలయు
మీకు మాకును నెనరైన మిత్ర భావ
మింటికిని వచ్చుచుం బోవ చుంటమేలు
నీకు మేమెంత వారము నీతి దెలుప

అనేది కుమార భారతి, సరస కవి సనాథ బిరుదాంకితుడైన తెనాలి రామకృష్ణుని ఉద్భటారాధ్య చరిత్ర ద్వితీయాశ్వాసంలోని ప్రయోగం.

ఓడఁ బండ్లవచ్చు నొక్కవేళ దానికేమి :- దీనికి తారుమారవడం అని అర్థం.

తరి సామెతల మువ్వల అంక స్వామివారిగురించి చాలా స్తుతించడమైంది. ఇలాంటి సామెతలు సుమతి శతక పద్యం ఖండించవ. ఓడలు బళ్ళ మీద బండ్లు, బండ్లు ఓడల మీద ఓడలు నడిచినట్లు నిన్నటిది పాతబడి పోవడం, పాతబడి పోయిన దానిని మళ్ళీ నూతనంగా చేయడం ప్రపంచ నియమం -చెబుతూ -.

ప. ఓడలు బండ్లయ్యెను బండ్లయ్యను
ఓడలు నాడు బండ్ల మీద నొప్పుగ నడ్చినట్లుగా
ఓడలు బండ్లును వనెచే
వాడుగ బడుగ లేమి వసుధను సుమతీ

అనే పద్యంలో ప్రయోగించాడు. అలాగే మానవుని నెలకన్నట్లుగాను ఖగోళ్ళ శతకంలో ఒక్కోసారి నీటిలో పడవల మీద బండ్లు, మెరక భూమిపై బండ్ల మీద పడవలు రావడం జరుగుతుంది. అలాగే అవసరాన్ని బట్టి బంధువులు ఒకరికొకరు సహకరించుకోవడం మంచిది. ఇది బంధుత్వ ఫలమని చెబుతూ -.

ఉ. అక్కలపాటు వచ్చు సమయంబున జుట్టము లొక్కరొక్క
రిన్నడక్కువ నుద్ధరించుటలు మైత్రికి జోడగ యుక్తమే సుమీ
యొక్కట నీటిలో మెరక నోడల బండ్లను బండ్ల నోడలన్
దక్కవ వచ్చు చుండుట నిదానము గాదె తలంప భాస్కరా

అనే పద్యంలో ఈ సామెతను ఉపయోగించాడు.

అలాగే అన్నమయ్య కూడా ఈ సామెతను తన శైలిలో సందర్భానుసారం ప్రయోగించాడు. నాలుగుకు అయిన పద్మావతి ప్రియుడైన శ్రీనివాసుడు తప చెంత చేరే వరకు ప్రియాలు పడి, చేసిన మీదట, ఇంతింత పేనలు చేయించుకొంటున్న దృష్టాన్ని అన్నమయ్య భావించాడు. అప్పుడు శ్రీనివాసునితో జోనిపడి -

డీడలు బండ్లవచ్చు నూక్కే చేళ దాసికేమి
కూడిన మీదటగాని కూరిమి లేదు

నీవు విచ్చేసిన దాకా నెలత ప్రియము చెప్పే
సేవలు నీవాకె కీక జేయ వలసె
ఆవులు దగులయిన దాకానే పోయెవ్వరికి
యేవలు జారక లాగ తెఱిగ రాదు (30-101, 25-1122)

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. ఈ సామెతలోని భౌతికార్థం ఇదే అయినా ఆధ్యాత్మికంగా చూస్తే జీవితమనే నౌక సక్రమంగా సాగితే అదృష్టం ఫలించి సామాన్యుడు కూడా ధనవంతుడయిపోతాడు. లేదా జీవితనౌక సంసార సాగరంలో మునిగిపోతే ఎంత ధనవంతుడైనా

సామాన్యుడై పోతాడని తెలియజేస్తుంది

పెద తిరుమలయ్య కూడా తన సామర్థ్యము తన పరిధిలోనంత వరకూ సరిగ్గా
ఇదే భావంతో ప్రయోగించాడు. కీడును నీటి మీద రాతలతో పోలిస్తే
చేస్తాయనేది అందరికీ తెలిసిన విషయమే. కీడును గురించి మీద వ్రాయాలన్న
చేయాలంటే బలమైన ఆధారం కావాల్సి. అలాగే బండ్లు నీటి మీద వ్రాయాలన్న
చేయాలంటే కీడులను ఆశ్రయించాలి. అంటే నిద్ర ఎప్పుడు పరిపక్వంగా
ఉంటుందో తెలుసుకోవడం ఎవరికీ సాధ్యంకాదు. రాజును పేదవాడు, పేదవాడు
రాజుగా చేసే శక్తి దీనికి వుంది. అందుకే అవసరంలోగాని పనికిరాదని
పెద్దలు చెబుతుంటారు. 'బలవంతుడ నాకేమని, పలువగలతో నిగ్రహింపగ
పలుకుబడేలా' అని సుమతి ప్రయోగం కూడా. దైవానుగ్రహం వుంటే
ఎలాంటి వారికైనా ఉపకారంచేసి జీవిస్తారు. లేకపోతే తనువు చాల్సిందే
కాపు. ఒక్కోసారి పడవ బండి మీద ప్రయాణం చేస్తుంది. ఆ బండి కూడా
మరొకప్పుడు పడవపై ప్రయాణం చేస్తుంది. ఈ విధంగా లోక వ్యత్యాసమంతా
క్రింది మీదులుగా ఉంటుంది. కాని శ్రీ వేంకటేశ్వరుని కొలిచే వారికి
ఇహపర సుఖాలలో ఎలాంటి హెచ్చు తగ్గులు కలుగవు. కనుక భగవత్సేవ
ఒకటే క్రింది మీదులు లేని ఇహపర సౌఖ్యాలు సమకూర్చుతుందని
చెప్పే సందర్భంలో తిరుమలయ్య —

ఓడలు బండ్లవ్వాస్సు నాడగి బండ్లోడ నెక్కు.
యేడానవలంకాగమేల యెఱుగిన వాడనీ [సంకీర్]

అనే అధ్యాత్మ సంకీర్తనలు ఈ సామెతను ప్రయోగించడం..

'అనుభవ గాని చూడు వడ్డికూలు మువరాదు
కొంచెమైన నదియు కొదువ కాదు
కొండ యుద్ధమందు గొంచెమ్మి గనుగొనగా'

అనే వేమన పద్యాన్ని స్మరింప చేసాడు.

ఇంకా ఈ సామెత ప్రయోగానికి సంబంధించి —

. . . . . .

నేడు వచ్చిన నెనర నెల తవన్నా రతులు
గూడిన ముచ్చట గురుతెరుగవా
ఉడి కులకులాసెదున బాగాయ
ఓడల బండ్లొచ్చు బండ్లు నోడల బోవ్వ [సంకీర్]

అనేది సారంగపాణి ప్రయోగం. అలాగే —

శా॥ కోడున్ మేలును వచ్చు గర్వవశతన్ క్రీడాగతిన్ జోకలై
యోడన్ వచ్చును బండ్లు నొక్కొడ ధరన్నొక్కప్పుడున్ బండ్లపై

నాడుఁ నేఁగద దేవ కాలగతి శ్రీతోష్ణంగము లీ గీతివే
వాడున్ వచ్చును దుఃఖ సౌఖ్యములు క్రమ్మిన్ దేవకీ సంభవా
అనేది వెన్నెలకంటె డిన్నయ్య మాటల్ని స్మరణ దేవకీ సంభవ (శ్రీకృష్ణుని)
ప్రయోగం. ఇదే విధంగా —.

ఓ! పాడి దొంగ డిన్నె గొంక సట్టునఁ గొట్టెద నంగము నేఁగితేమి
టాడితి! సర్వ దైవత మూర్తిపు! యోడలు బిగ్గ వచ్చు డిగ
డ్లోడల వచ్చు నొండొరుల కొక్కొక టూ నసమైన లొల్లలాగ
గూడుట యిట్ట బుద్ధులను, గ్రొత్తయె! యిత్తఱి నీ సంత (శ్రీవేంకటేశ)కీ
అని పింగళి సూరన ప్రభావతీ ప్రద్యుమ్నము ప్రథమాశ్వాసంలోని ప్రయోగం.
గొట్టెల మందలో తోడేలు పుడ్డట్లు (లు.సా)
కొండల మీద పిడుగు పడ్డట్లు
గొల్లియలలోన పులి బొచ్చినట్లు (అ.సా) :— మానవుడు కొదవ లేకుండా
కోటాన కోట్లు పాపాలు చేసినా వ్యాదయం హరి మీద వుంటే పెద్ద పులి
గొర్రెల మందపై పడ్డట్లు పాపాలన్ని తొలగిపోతాయని, చెడ్డ పనులు ఎన్ని
చేసినా శ్రీ వేంకటేశ్వరుని మనసులో తలచితే కొండలు మీద పిడుగు పడిన
చందంగా పాపాలన్నీ బ్రద్ధలౌతాయని చెబుతూ భగవన్నామ మహిమను
ప్రశంసించే సందర్భంలో అన్నమయ్య —

కొదనేని దురితములు కొండలను గొట్లును
చెదరకెప్పుడు బ్రాణి చేయుగాకేమి
పొదరి గొరియలలోన పులి చొచ్చినట్లైను
వ్యాదయము వారిమీద నుండి నూతటను

సరికేని దుష్కర్మ సంఘములు రాసుచై
పెరుగఁ జేయుచు ప్రాణి పెంచుగాకేమి
బెగసి కొండల మీఁదఁ బిడుగు పడ్డట్లైను
తిరు వేంకటా చలాధి పునిఁ దలఁచినను 2/1-64/

అనే సంకీర్తనలం ఈ సామెతలు ప్రయోగించాడు.

గాడు బూస గరిమ మాణిక మంటూ గట్టు కొంట :- శ్రీపతిని మరచిపోవడం

అనే తప్పు మనదీ కాని, ఒక్కమాట శరణంటే ఆయన అన్ని వరాలు మనకిస్తాడు.

భక్తి మార్గాన్ని కాదని ఇతర మార్గాలలో ప్రవర్తించడం గాడు పూసను

గొప్ప మాణిక్యం అని భ్రమపడి ధరించడం వలె దండుగ అని వీరి

చెబుతూ అన్నమయ్య —

శేషణ్ణ మాత్రమున సకల వరములిచ్చు
నిరతి మరచినట్టి నేరమే కాని
పొరిని తేరొసొగుననఁ బొరలుటఁ గల్గిన బుణ్యపు
గరిమ మాణిక మంటాఁ గట్టు కొనఁట సుండీ [3-167]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

గుడి కొంచమయిన గుడిలో దేవుని మహిమ ఘనమగుగు:-

గుడి చిన్నదే అయినా అందులోని దేవుడు నిక్కిన మహిమ కలవాడై ఉంటాడు. గుడిలాగా నా భక్తి కొద్దిపాటిదైనా అందులోని దేవుని మహిమ ఘనమైన విధంగా వేంకటేశ్వరుడిచ్చే కడు దొడ్డవైన వరాలు చెక్కు చేసి అంటూ అన్నమయ్య –

కాయకపు నా భక్తి కడుఁ గొంచమైనాను
ఆయపు నీ వరములు అతి ఘనమే
యీ యెడ గుడి గొంచమయిన గుడిలో దేవుని
కాయడ మహిమ ఘన మందురు గదవయ్యా [2-207]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

-చెంతల పరుసవేది -చేతిలోనే భుగగగాము...

దొంతర విద్యలతోడి దోవనేల :- సంపదని-చ్చే పరుసవేది -చేతిలోన భుగగగాం వరుసపెట్టి విద్యలు నేర్పవలసిన అవసరం లేదు. అంతే కాకుండా అనవసరంగా భారమవుతుంది. భగవన్నామమనే భుగగాన్ని చేతిలో పెట్టుకుంటే భుండగా నిలిచే విచారాలను పరిహరించే వెర్రి అవసరం. ఆ నేర్పు శ్రేష్ఠులవారి అంతేవాసివాడు వ్యాధయ నివారణ కాలంగా వ్యాకరణమైన వాటికి గ్రంథాలు వ్రాశారు. వెర్రి తనమని మందలిస్తూ అన్నమయ్య...

-చింతకాయతోడు పతి చిత్తమోలా నుగడగాము
వింత వింత విచారాల వెట్టి మాకేలా
-చెంతల పరుసవేది -చేతిలోనే భుండగాను
దొంతర విద్యలతోడి దోవ మాకేలా [3-170]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించి తద్వారా -అన్నమాచార్య శ్రీహరి భుండగా అతనిని కాదని పనికిరాని -చదువులు -చాలనేర్చినా భుణితం శూన్యమనే విషయాన్ని ప్రబోధించాడు.

నుడుగులు తప్పినా నోము భుణము తప్పని యట్లు :- ఒకటి రెండు పొరపాట్లు జరిగినా -చేసిన మంచి పనికి ఎప్పుడూ భుణితం ఉండనే ఉంటుంది అనే సందర్భంలో ఈ సామెతను వాడుతారు. మంత్రోచ్చారణ తప్పినా నోము

ఫలమిచ్చిన విధంగా వేంకటేశ్వరా తుదితేని నా పనులు కళ్ళగా చూసి
కుండా నాపై దయచూపాలన్న. నీ సంకీర్తనలు (తిరుమలమాల) నాకు
లభించాయి. ఇక నిన్ను చేరేటందుకు తానతి నిమ్మని వేడుకొని
వేంకటేశ్వరుని ఉద్దేశించి పలికే సందర్భంలో అన్నమయ్య -

కడతేని నా విధులు కన్నులాగ జిలాచి నీవు
నడుమ శ్రీ వేంకటేశ నన్ను నేలితి
నాడుగులు దప్పినాను నోము ఫలమును దప్పని-
అడియాల మబ్బె నాకు నానతిచ్చి తేట్లు /1-376/

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

ఇంకా —

నుడుగులు దప్పినా నోము ఫలమిచ్చినట్టు
కడుగి వేడు కొన్నాగా నిమ్మనరు లోకులు
తడవేరు తగిలేరు తామే శ్రీ వేంకటేశ
బుడి బుడి సంగాతాలు బారలనే నోపను /3-220/

కడు బాసి వున్న నన్ను గరుణించి తాను గూడె
అడరి సంతోసించితి నందువంకనే

యొడయుడు శ్రీ వేంకటేశుడు నమ్మ నేనే
నుడుగులలోనే కొండాం నామముల స్థలాములు /జం-36/

ఆకొండికేళ్ళ నిడుములు ఆకొన్నయీ చిరాకులు
బడిసె వాటువ్వ నీకు బంసులనేలు
నుడుగులు దప్పినాము నామము స్థలము దప్పదు
అడరంగ నమమాటు గటి నీ యందున్నది /37-12/

తడవి శ్రీ వేంకటేశు దక్కనిచ్చె నాకు నేడు
నుడుగులు (లం!) దీ వున్నది నామ స్థలము
పడతుల చేత నెల్లా సంతము నాకిప్పించితీ
కడగి తన పెద్దరికము గొదాయికను /37-310/

అనేవి అన్నమయ్య అధ్యాత్మ, శృంగార సంకీర్తనల్లోని ఇతర ప్రయోగాలు.

పండిన పండ్లు తొడమ, బాసి వ్రాడిన యట్టు :- తొడిమ నుండి ఊడిన పండ్లు నేలరాలిన విధంగా ప్రతి వాలికి మరణం తథ్యం అంటూ అన్నమయ్య –

పండిన పండ్లు తొడమ, బాసి వ్రాడిన యట్టు
అండనే మరణములు అందరికి సరిరే /2-140/

అనే సంకీర్తనలో శశి సామెతను ప్రయోగించాడు.

వివరంగా చెప్పాలంటే నిప్పటి యున్నట్లు:- ఈ సామెత చాలా సన్నివేశాలలో ప్రయోగించవచ్చు. మనం ఎంత కష్టపడ్డా తక్కువే అనుకున్నప్పుడు, ఇంకా సాధారణంగా ఈ సామెతను వాడుతుంటారు. (వంటింట్లో పనిచేసే అత్తలు కోడళ్ళతో అనే మాటలు) నిప్పులు వేసి కాల్చే గుడ్లు' అని సహాధ్యాయులు అన్నప్పుడు నిప్పులాంటి వాడు అన్నట్లు ... ఎంత మాత్రమున నెవ్వరు దలచిన అంత మాత్రమే వీళ్ళ అంతరాంతరము లెంచి చూడ బిండంతే నిప్పటి యున్నట్లు /సా-3132/

అనే సంకీర్తనలో శశి సామెతను ప్రయోగించాడు.

ఇంకా— తాము ఏవారినెంతగా భ్రమింపజేస్తే అంతగా మోసపోతారని ప్రజలకు చెప్పడానికి అన్నమయ్య ఇదే సామెతను —

తలపులో వారినెంత దలచెనేడే వాని—
కలిమియు సుఖమును గలదంతే

తులా దూఁచవఁ గ్రొఁదలంత తొడుగనుఁ గానఁదే
నెలకొన్న బిండెంత నిప్పటికే సాఁతే /1-213/

అనే సంకీర్తనలోఁ గూడ ప్రయోగించాఁడు.

ఇంకా...

సొరనే నవ్విన నవ్వ నేలుచూఁ వేఁడో
ఱ లీతి నీమతిఁ గల ట్లాన తీవయ్యా
నీరు కొద్ది తామరపై నీఁటఁ బొందుఁ జేసేను
సేర బెట్టితే నలసి పండుంతే నిప్పటి /14-203/

ముసుకొని నవ్వితేను మొగమెట్లా నవ్వనే
కనుఁగొంటే నిండు కొనుఁగను చూపులు
పెనఁగనేటికే నీవు పిండెంతే నిప్పటి
దినదినము నెంతని తెలిపే నే నీకు /18-423/

అనేవి అన్నమయ్య శృంగార సంకీర్తనల్లోని ఇతర ప్రయోగాలు.

కొత్తనీరు వచ్చి పాతనీరు కొట్టుక పోయినట్లు /లోసా/

పాత-చీర మాని కొత్త-చీర గట్టినట్లు /అ:సా/ :-

"వాసాంసి జీర్ణాని యథావిహాయ నవాని గృహ్ణాతి నరోపరాణి
తథా శరీరాణి విహాయ జీర్ణాన్యన్యాని సంయాతినవాని దేహీ

నైనం ఛిందన్తి శస్త్రాణి నైనం దహతి పావకః
న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః

అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్య ఏవచ
నిత్యః సర్వగతః స్థాణురచలోఽయం సనాతనః

అవ్యక్తోఽయమచింత్యోఽయమవికార్యోఽయముచ్యతే
తస్మాదేవం విది త్వైనం నానుశోచితుమర్హసి " (2-22 శ్లోకం)

అని భగవద్గీత సాంఖ్య యోగంలో చెప్పబడింది.

శరీరం లోపలి జీవుడు నిత్యుడు. మానవుడు చినిగిన వస్త్రాలను వదిలి పెట్టి క్రొత్త దుస్తులను కట్టుకొన్నట్లుగా కర్మ ఫలానుభవం పూర్తికాగానే జీవుడు జీర్ణమైన దేహాన్ని వదలిపెట్టి నూతన శరీరాలను ధరిస్తుంటాడు. ఈ జీవుడు ఆయుధాలచేత చంపబడడు. నీరు, గాలి, అగ్ని ఈ జీవన్ముక్తి ఏమీ చేయలేవు. అతడు స్థిరమైనవాడు. చలనం లేనివాడు. అంతటా ఉన్నవాడు. ఎంత ప్రయత్నించినా చూడటానికి, ఆలోచించడానికి సాధ్యం కానివాడు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాల వికారాలు లేనివాడు. మొదలులేని వాడు. ఈ జీవుడు శ్రీపతికి అధీనుడని

తెలుసుకోవడమే నిజమైన తెలివి అని జ్ఞానాన్ని సగమాత్మకం గా భగవద్గీత తెలియజెప్పే సందర్భంగా అన్నమయ్య --

దేహంనిత్యుడు దేహములు నిత్యాలు
యీపాటి నా మనసా యిది మగవసు మీ

గుడిబాత చీరమాని కొత్త చీర గట్టినట్టు
ముడిమేను మాని దేహి మొగి గొత్త మేను మోహము
అదన జంపగ తేవ్య గాయుధము లీతని
గదిసి యగ్నియు నీరు గాలియు జంపగ తేవ్య /2-41/

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. అర్జునుడికి శ్రీకృష్ణుడు ఉపదేశించిన విద్యాసారమే పై సంకీర్తనగా రూపు నిద్దుకున్నది.
ఇదే విషయానికి సంబంధించి --

చ। చిరిగిన చీరమాని మఱి చీర గరించిన మాడ్కి మాటికిన్
విరివిగ దేహమున్విడచి వేఱొక దేహములోన జొచ్చుతా
దరలని మాయలోన బడి తల్లడ పాటున దన్ను కాచుచున్
దరిగన వేల శ్రీహరి పదమ్ములు కోరి భజించు చిత్తమా

ఇది అనాడేసుట్టి పలుపేర్లు పిలుచు కనిక్కలో దిట్టలేకుండా వేలాదిమంది ప్రజలు
తమ తలతోచ్చిన రీతి పేరుల స్తుతులతో పరవశులై యుండిరి. ధీరుడగు

ప్రాతఃకుట్టు నిడుదని కొప్పటి దుమ్ములనిండ్లు
మేను నిడుదని క్రొత్తపేరి కరుగరు
నాత్మ నిత్యమ్మ మరుగు నాత్మగుణమ్ములు పేర్మ
మంచిమాటు లెప్పుడు మణిమయవర్ణు

అనేది సూక్ష్మ సుధలొలుకు ప్రయోగము.

పొగవేసిన ఫుల్లాకు బండికట్టెమించినట్లు :- పొగవేసిన ఫుల్లాకు బండి
చక్రమైన విధంగా స్వల్పమైన ముద్రలు ధరించి గొప్పదైన మోక్షమొసగే
కొనగల్గాము. శ్రీపతి శంఖ చక్ర ముద్రలు, ఊర్ధ్వ పుండ్ర ధారణచే, దొప్పం
వల్ల ధన్యుడనయ్యానని ఆనందించే సందర్భంలో అన్నమయ్య --

పొరవేసిన ఫుల్లాకు బండికట్టె మించినట్లు
కోరి నీముద్రలు మోచి కొండ గొంటి నిదివో [3-466]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

పుట్టించిన దైవము పూరి మేపునా :- 'నారుపోసినవాడు నీరు పోయక మానడు'

అనే లోక ప్రసిద్ధమైన సామెతకు జొబ్బిని స్వతి సంగబంగాని (బ్రహ్మమాట్ల.
ఈ సామెతను ప్రయోగించాడు. భూమ్మీద జన్మించిన మనుషులను చేసిన కర్మలను
వాటిని విడిచి పెట్టక్క. సంసారం సాగినంతవరకు చూడాలి. వీరికి కన్నవాళ్ళని
నిందించనవసరం లేదు. పుట్టించిన శ్రీహరి మనవళ్ళకి గడ్డి మేపుడు.
మానవులకి అన్నపానాలను భగవంతుడే ఎలాగొలి పొలంలోగాని గట్టిస్థలంలో
చెప్పే సందర్భంలో అన్నమయ్య —

పుట్టించిన దైవము పుంటి మేళ్ళనా మమ్ము
బట్టిన పుణ్య కర్మము సెలసి పొగ్యానా
మెట్టిన సంసారము మెదిగిన పాటే చాలు
తొట్టి కన్నవారి నెల్ల దూర నోపమిందుకు [3-7]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

పెదతిరుమలయ్య మాడా —

పుట్టించ నేర్చిన మారి పుంచి రక్షింపనేరడా
వట్టి చింతతో జీవులు వగవనేల [2-162]

అనే సంకీర్తనలో ఇలాంటి సామెతను ప్రయోగించాడు. కష్టాలు వచ్చినప్పుడు
జీవులు బాధపడనక్కరలేదని, పక్షాలకు లోకాలనూ పాలించే దైవానికి
సృష్టిలో ప్రతి ప్రాణినీ రక్షించడం తెలుసని, కాబట్టి అనవసరమైన

ఆలోచనలతో జీవులు దుఃఖించక సహజంగా వేదన కలిగినట్లు తెలియజేస్తున్నాడు.

పెను గాఢనిద్రలో గడప పెట్టగా కుదురైనట్లు :-

'తినగ తినగ రాగమతిశయిల్లు-దగు నుగ్గడు
తినగ తినగ వేము తియ్యనయగు
సాధనమున పనులు సమకూరు ధరలోన'

అని వేమన చెప్పిన ప్రసిద్ధమైన గుప్పెడన్నమునకు అభ్యాసంతో అసంతృప్తిని కూడా సాధించవచ్చని భావం. ఇదే భావంతో అన్నమయ్య పైన పేర్కొన్న ప్రయోగించాడు. పెద్ద బండరాయి మీద మేడను ప్రతిరోజూ నిర్మించగా నిర్మించగా సహజం ఏర్పడ్డట్లు తనను గూర్చి తాను ధ్యానించగా ధ్యానించగా తెలుపు నిలబడుతుంది. (అనగా ఏకాగ్రత అలవడుతుంది) సర్వ దేవతాధికుడైన శ్రీ వేంకటేశుని దర్శించి అడియాస (దాసోహం) మాటే చాలు. సూర్యోదయమనగానే మాయ మాయమైన విధంగా అంతవరకు చేసిన పాపాలన్నీ తొలగిపోతాయని పలికే సందర్భంలో అన్నమయ్య -

పెనురాతిపై గడప పెట్టగా గుదురైనట్టు
తనుదానే చింతింప దలపు నిలుచు గా
ఘనుడు శ్రీ వేంకటేశు గని శరణన్న జాలు
పెనుపాపాలు మంచు విచ్చినట్టు విచ్చుకే [2-140]

అనే సంకీర్తనలలో ఈ సామెతను ప్రయోగించాడు. అలాగే మరో సంకీర్తనలలో కఠినమైన రాతి మీద కుండను ప్రతి రోజూ తోమితేనే ఆ ప్రయోజనంలో కుదురు పిర్పడుతుంది. ఈ విధంగానే ఎప్పుడూ హరినామం నోటిలో పలుకుతూ నిలిపి జపిస్తుంటే క్రమేణా జ్ఞాన బీజం మొలకెత్తుతుందని భావం సందర్భంలో —

మించి కఠినపు రాతి మీఁదఁ గడవ వెట్టితే
యించెలఁ దానే కుదుగైన యట్లు
పొంచి హరినామమే యెపొద్దు నాఁటక త్రుదను
యెంచి తలఁచఁ దలఁచని రవే సుజ్ఞానము /1-428/

అని ప్రయోగించి అభ్యాస వైరాగ్యాలతో సాధకుడు దేనినైనా సాధించవచ్చనే విషయాన్ని తెలియజేశాడు.

"విష్ణు మూర్తి నే నెంత మూఢ చరిత్రుండనైన నీవు నామాదగ్గఁ వెట్టిన
నేను సాత్వికుండ నగుదునది
యిట్లనిన రాతి మీదఁ గడవ వెట్టినఁ గుదురు గాదె"

అని పెద తిరుమలయ్య వైరాగ్య వచన మాలికా గీతాల్లో ఈ సామెతను ప్రయోగించాడు.

గ్రావంబంత గర్జింబును మావటి వాడెక్కినట్లు /అ॥సా॥/

మదించిన యేనుగను మావటీడు సిద్ధినట్లు /అ॥సా॥:-- మదించిన

ఏనుగును మావటివాడు అంకుశంతో పొడిచి లోబరుచుకొని నుండి

దారిలో నడిపించే విధంగా భగవంతుడవైన నీవే నామనసును నీవైపు

త్రిప్పుకోమని వేడుకొనే సందర్భంలో అన్నమయ్య --

మదించిన యేనుగను మావటీడు సిద్ధినట్లు

త్రిదశ వంద్యుడ నీవే తిప్పగదే మనసు /3-107/

అనే సంకీర్తనలో బింబ ప్రతిబింబంగా ఈ సామెతను ప్రయోగించాడు.

మదించిన ఏనుగులకు మట్టు మేర ఫన్నదా:- మదించిన మదపుటేనుగు

లకు హద్దూ పద్దూ లేని విధంగా విష్ణుభక్తులు ఎదురు లేకుండా సర్వవిధాల

చరింతురని నిశ్చయార్థాన్ని ప్రకటించే సందర్భంలో అన్నమయ్య --

ఎదురు లేక చరింతు రెట్టిదనా శ్రీవైష్ణవులు

మదించి నేనుగులకు మట్టు మేర ఫన్నదా /3-40/

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

మొక్కే దైవ మెదుగుగా వచ్చినట్లు :- నిండు -గుడిలోపలను లక్ష్మీ నిల్చినట్లు
అనే సామెతకు ప్రతిబింబాలలాగానుంది. కోటిన వస్తున్నా సుబ్బారావు లక్షాధికారు
నశ్శుడు -తీ సామెతకు వెతుకుతున్నారంట. పేదవాడు నిధిగని పెక్కున బతికినట్లు
అతిశయించిన -ఆనందంతో బ్రతికినట్లు మేమిద్దరం మొదటిసారిగా కలిసినప్పుడు
-చాలా సంతోషించాం. మా మొక్కులు అందుకునే మొదటిసారిగా
మా అంతరాత్మ అయ్యాడు. -ఇరువైపులకు -చిక్కి ఉనుమండగానే ఖుషీ అయ్యారు.
-చివరికి శ్రీపతిని దర్శించి సౌందర్యని పొందుతాడని పనికే సంబరపడ్డారు
అన్నమయ్య ---

పేదవాడు నిధిగని పెక్కున బతికినట్లు
గాదిలి శ్రీ వేంకటేశుఁ గని -చెలఁగితిమయ్య
యీదెస మొక్కే దైన మెదుగుగా వచ్చినట్లు
-ఆ దేవుఁడే మాకు సంతరాత్మఁడాయనయ్య /౩-౩౬౬/

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

పక్కతోడ పట్టుకొని గోదావరి -తడిసినట్లు /లా.సా/
పొట్టిక వట్టుక పోయి పెనగొండ వాకిట /అ.సా/ ముక్కు మూసుకొని

ఉచ్ఛ్వాస నిశ్వాసాలను బంధించడానికి ప్రయత్నించడం ముళ్ళపై కూర్చొని

సుఖంగా -ఉన్నానమకోవడం నంటిని అలాగే కర్మ మార్గంలో భగవంతుని
సన్నిధి చేరుకోవడమనేది వెంటనే ఉపకరణం పుట్టుకొని కొరడ్డానికి ఎలా ఉపకరణం పుడుతుంది.
అందువల్ల భగవంతుని కృప పొందడానికి భక్తి మార్గమే సులభం అని భక్తి మార్గాన్ని
-చెప్పే సందర్భంలో -అన్నమయ్య --

ఏవీ నుపాయాలు-గాన్న యెక్కువ భక్తే కావలి
దావతిఁ బడక యిది దక్కితే సులభము

ముంటిపై సుస్థిమందుట ముక్కున నుండుస్న వట్టి
దంట వాయువ్న గెలువఁ దలఁచే దెట్లా
వెంటిక పట్టుక పోను వెసఁ గొరడ వాఁకుట
వెంటఁగర్మ మార్గమున విష్ణుని సొచ్చించుట /౭-౪౫/

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. ఈ సామెత వేమన
పద్యంలోని ---

-ఆలి మాటలు విని యన్న దమ్ముల బాసి
వేరె పోవ్నవాడు వెఱ్ఱివాడు

'కుక్క తోక బట్టి గోదావరీదునా' అనే సామెతకు బిబు ప్రతి బింబంగా
వుంది. వేమన ప్రయోగించిన ఈ 'కుక్క తోక బట్టి గోదావరీదుట' అనేది

సింగన కాలంలో 'కుక్క తోక బట్టుకొని మహానుభావులు దాటడం' అనే
నానుడితో వున్నది. ఉదా:

ఉ। 'నదను నెయ్యిగ జేసి నట్టి సేనాపతి
కొసి డొగుంటు కలనగనిదు నమ్మము
గుక్క తోక బట్టుకొని మహానుభావులు
దాటు దలచినట్లు కాదె గగనజ సతికి' 1

శిరసుగుడగాం మొకాల సేస వట్టు వచ్చునా :- ఈ సామెత్త లాంక
శ్రవహారంలో చాలా ప్రసిద్ధమయింది. ప్రధానమైన వస్తువును వదలిపెట్టి
అప్రధానమైన దాన్ని ఆరాధించడం అని దీని అర్థం. ఈ సామెతను
నవీన గుణ సనాథనాచన సోమనాథుడు తన ఉత్తర హరివంశంలో
ప్రయోగించాడు. ఒకసారి ఊర్వశి తన ప్రియుడైన పురూరవుని వెతుక్కుంటూ
బయలు దేరింది. దారిలో నరకాసురుడు తారసపడి ఊర్వశిని చూసి
మోహించి వెంట పడ్డాడు. అప్పుడు నరకుని బారినుండి తెలివిగా తప్పించుకొనే
ప్రయత్నంలో ఊర్వశి అతనిని యష్టి భాగ భ్రాజిష్ణుడవై రమ్మని కోరింది.

---

1. 'మడికి సింగన సకల నీతి సమ్మతము' ద్వితీయా - పుట: 56.

సరేనని నరకుడు తాపసుల వద్దకు వెళ్ళి యజ్ఞ భాగాలిమ్మన్నాడు. వారందుకు సమ్మతించలేదు. అప్పుడు నరకుడు వారితో మాట్లాడిన మాటులలో సోమన ఈ సామెతను ఇమిడ్చి ---

కం. ఏలిక నౌదు మఖాంశ
శ్రీలకు; నోరుఁ దడవనేల? శిరసుండుఁగమో
కాలను సేసలు వెట్టుట
బేలుఁ దనముగాక మీకుఁ బెద్దటికంబే! [1]

అని అనటంలో నరకుని దర్పాన్ని ప్రకటించాడు. తానుదిక్పతులను జయించడం చేత స్వర్గలోకానికి అధిపతి అయ్యాడు. ఈ కారణం వల్ల శరీరానికి శిరసు వంటి ప్రాధాన్యం పొందానని, శిరసుండగా మోకాలిపై అక్షింతలు బల్లడం వివేకం కాదని, ఇంద్రాదిపత్నాన్ని చేపట్టిన తానుండగా మహత్వ సంపన్నాలైన యజ్ఞ భాగాలను పదవీ భ్రష్టులయిన ఇంద్రాదుల కివ్వడం వ్యర్థం, అయోగ్యమనే నరకుని భావాన్ని సోమన ఈ సామెతను ప్రయోగించడం ద్వారా సూచించాడు. అన్నమయ్య అలమేల్మంగా శ్రీనివాసుల దివ్య శృంగారాన్ని అనేక సంకీర్తనల్లో వర్ణించి తరించాడు. దక్షిణ నాయకుడైన

---

1. 'ఉత్తర హరి వంశము' ప్రథమా; పుట: 20 పద్య: 76.

శ్రీనివాసుడు చెలికత్తెలతో సరసంలాడేటప్పుడు చెలికత్తె నాయుడని సొమ్మసంగా మందలిస్తూ --

'నీకు మాతో సరసంవెందుకయ్యా! నీ భార్య పద్మావతి తోనే సరసంలాడవచ్చు కదా' అని చెప్పే సందర్భంలో అన్నమయ్య ఈ సంకీర్తను ---

శిరసుండ మోకాలు శేస యేటికి
సరసము లాకే పైనే చల్లరాదా నీవు [25-44]

అనే సంకీర్తనలో ప్రయోగించాడు. శరీర అవయవాలలో ప్రధానమయింది శిరస్సు. 'సర్వస్యగా త్రస్య శిరః ప్రధానమ్' అని నీతి శాస్త్రం చెబుతుంది. అందుకే దానికి ఉత్తమాంగం అని పేరు. అలాంటి శిరస్సు మాది కాకుండా మోకాలిపై అక్షింతలు చల్లి నమస్కరించడం అజ్ఞానమని సామాన్యులకు బోధపడేలా చెప్పాడు. ఇంకా ---

శిరసుండ మోకాలికి సేసలు చల్లిన యట్లు
మురిపేన చెలికత్తి మొగమేమి చూచేవే [14-17]

శిరసుండగా మోకాలు సేస వెట్ట వచ్చునా
సరిలేవే జిత్తగించి మన్నించవయ్యా [26-36]

. . . . . .

భీష్ముడీ గర్మ స్థలము వొల్లనని పసిండికి
నమ్మిక చేయిచ్చాచితే నవ్వదా అని
కన్ని శిరసుండగా మోకాలు సేసవెట్టగ్గూతే
సమ్మతి నిందరిలోన గ్లానౌనా జ్యేష్ఠుడు /3-175/

అనేవి అన్నమయ్య శృంగార అధ్యాత్మ సంకీర్తనల్లోని ఇంతగ ప్రాచుర్యంలోకొండా.

-అలాగే పెద తిరుమలయ్య కూడా ఈ ప్రసిద్ధమైన సామెతను తన అధ్యాత్మ సంకీర్తనల్లో విలక్షణంగా ప్రయోగించాడు. తలపై సేస పట్టడం మాని మోకాలిపై సేస పెట్టినట్లు మానవుడు మహోత్కృష్ట గర్వమైన శ్రీపతి శరణాగతి వీడి అప్రయోజకుడవ్వతున్నాడు. ప్రసక్తిని వదలిపెట్టి ఇతరోపాయాలను ఆశ్రయించిన వాడు కడతేరనేరడని -చెప్పే సందర్భంలో ఈ సామెతను —

శిరసుండ మోకాల సేస వెట్టిన యట్లు
పరమ ధర్మము మాని పరచుగా వలసె
/21-120/

అనే సంకీర్తనలో ప్రయోగించాడు. అలాగే —

పెల్లాలికి సోమనాథుడు - -

. . . . . .

వడిగొని భుజియించు వదపు మునుపుగ
గడిపేసి పెడతేలా గుడుపు గానదమున

నావరమందటి శిరుబుగడ మోలకొని
కీని సేసి వెట్టంగ గ్రియగొని నట్లు

గాన్పున భక్తుండు నీవ యన్నతిని
భావించి మిక్కిలి భజియింప వలయు

భక్తుని గొనబుట భవ్య గొట్టనుచు
భక్తితో నే ప్రొద్దు భజియింప వలయు , 1

అనే ద్విపద పాదాల్లో ఈ సామెతను ప్రయోగించాడు.

నిక్కమైన మంచినీల మొక్కటి చాలు -
తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల /అన్నమా/
సూర్యు డొక్కడు మిక్కిలిని వెలుగగా -
వెలలేని దీపములు వేయనేమిటికి /తుమ్మెదా/ — ఉదాత్తగంభీరమైన సుబ్బరామ కవిత్వగతి
ప్రకాశిస్తూ వుండగా వేలకొద్ది వెలలేని దీపాలు అనవసరం లేదు అలాగే నిలబెట్టినంటి
కొలిచే జనమేల్పయిన వేలి ఇట్లానే వుండగా ఇతర దైవాల సుట్లు స్మృతి
అక్కర లేదని పలికే సందర్భంలో అన్నమయ్య —

పిలువేలు పాపడు వారి ఇంటనే వ్రుడుగా
పలువేలు పూల తోడి భ్రమతలేల
మెలగి సూర్యుడొక్కడు మిక్కిలిని వెలుగగా
వెలలేని దీపములు వేయనేమిటికి /తి-187/

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. తద్వారా ఇతర దైవాల
నాశ్రయించని తన నిశ్చయాన్ని ప్రకటించడమే కాక వేంకటేశ్వరుడే సర్వథా
సేవించదగిన దేవుడని నిదర్శన ప్రదర్శనాలతో నిరూపించాడు.

ఈ ' నిక్కమైన మంచినీల మొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల
చాటు పద్యమిలను చాలదా యొక్కటి '

అలంటి వేమన చెప్పిన పద్యం బాలా ప్రసిద్ధం. 'సజ్జనుడు అనే శ్రేష్ఠమైన రత్నం ఒకటుండగా తళతళ మెరిసే గాజుల్ని వేలు పోసి కొనాలంటే ఎవరు పోసి కొంటారు.' ఆ విధంగానే తోటకాన్ని దుర్జనించి తరిగిపోయే వాటిని పద్యం ఎంతో అలవోకగా అయిన శ్రీ వేంకటేశ్వరుడు దొరకడు కదా' అనే తీపి పద్య భావాన్ని పై సంకీర్తనా చరణానికి అన్వయించవచ్చు.

3.13. సామాజిక ఉపదేశాత్మకమైన సామెతలు :

అందని మాని పంటకి నాసపడవచ్చునా :- లభించని దానికై వ్యర్థ ప్రయత్నం చేసేటప్పుడూ, ప్రయత్నం చేసినా పొందరాని వనే ఒప్పుడు ఈ సామెతను వాడుతుంటారు. ఈ సామెత లోక వ్యవహారంలో చాల ప్రసిద్ధమయింది. ఇలాంటి సామెతను భారతాను వాదంలో కవి బ్రహ్మ తిక్కన ప్రయోగించాడు. విరాట పర్వం కీచక వధ ఘట్టంలో కీచకుడు ద్రౌపదిని మోహించి చేర పట్టబోయినప్పుడు ద్రౌపది అతనిని వారిస్తూ —

చను జనదని చూడకయం
దని మాపుల పండ్లు కోయం దలచుట హీతమె
మును చెడిన రావణాదుల
విని యెరుగవె యెన్నడును వివేక వివేకా

అని త్రేతాయుగంలో రావణాసురుడు పగిలిన బ్రహ్మోపదేశంతో సంతసమగుటది
తెలియుదా, అందని మాటలు సుండ్లవంటి మాటాడంటివాని తో నెయ్యమంటి
వ్యర్థపు పనులెందుకని బుద్ధి చెప్పే సందర్భంలో కనిపిస్తుంది. అలాగే -

"ఓ సుందరి రాడు నందమని డాచిన చూపులు పడ్డ బోయునా
డెందము భూభృదూరుల దొడింబడి మన్మథరాజ వార్ధిలో
డిందె మర్భటి తెచ్చుట కడింది దురాశలు బాగి పొందియే
నందని మ్రోని సండ్లకును నట్టులు సాచెదనేమి సేయుదున్

అనేది తిక్కన సమకాలికుడు, శిష్యుడు అయిన కేతన దశకుమార చరిత్ర తృతీయాశ్వాసంలోని ప్రయోగం.

'దేవా, మీకు మొలపెట్టి విన్నపము చేయు చున్నాడను.
సంసార మోహ బంధములు దగులు వడితిని! కర్మాను కూలంబులు బెనగొంటిని.
కాంతల మీది కోరిక కడవదాయెను. కామాంధకారము కన్నులు గప్పెను.
కర్మ వారధి గడువ దయ్యెను. అపగ కర్మములకు లొంగైతిని. అన్యాయ
జడుండనైతిని. అధమాధముండనైతిని. అందని ఫలముల కల్లుబు సొచితిని.
దుష్ట దురాచారుండనైతిని. మూఢుండనైతిని.'

— అని చాతుర్లక్ష్య వచన

సంకీర్తనా సుమాంజలిలో శ్రీ సింహాద్రి నాథుణ్ణి మొప్పించగా ప్రత్యక్షం కాదలిచాడు కొని తన పాటకు ఈ స్వామిచే నాట్యం చేయించిన మహా భక్తి నిధ్యామణి, స్ఫురద్రూపమైన్న వచన కవితా చాతుర్యుడు కృష్ణ మంచాల్యులు వాడి ప్రయోగం.

అన్నమయ్య ఈ సొమెతను భగవత్సేవలోని ఘనుడు వ్యగ్రమని చెబుతూ సిరివరుని కోరక ఇతరులను కోరడం అందని మాని పగ్గాలు ఎగ్గులు సలాహం వంటిదని చెప్పే సందర్భంలో -

వైకుంఠుని మతియించని పినతుడు వనజనిగ్గు గుణించిన వానిం
ఏకమలోదరు గోరని కోరిక లందని మాని ఫలంబులు /డి. పెక్క/

అనే సంకీర్తనలో ఈ సొమెతను ప్రయోగించాడు.

ఇంకా —

. . . . . .

ముందు వెనక చూడక మొక్కలఘ్ర పరువేల
అందని మాని పంటికి నాస పడవచ్చునా /3-76/

అనేది అన్నమయ్య మరొక ప్రయోగం. పెద తిరుమలయ్య కూడా ఈ సొమెతను ప్రయోగించాడు. మానవుడు ఆధ్యాత్మిక మార్గంలో నడవడానికి, నడిపించడానికి ముఖ్యంగా గురువు కావాలి. గురువు లేకుండా భగవంతుని సాన్నిధ్యం ప్రయత్నించడం అందని మ్రాని ఫలం ఆశించి నట్లవుతుందని చెప్పే సందర్భంలో తిరుమలయ్య —

వెస గురుడు వేక శ్రీ వేంకటేశు సంస్తుతించితే
అసదై(?) యుందని పంటి కట్టు చూచుడు /సం-16/

అనే ఉద్ఘాత్త సంకీర్తనలో గళ సామ్యము స్ఫురింపజేయబడినది. ఉదాహరణ...

మంద గోసుటాలు లోసి మనికి నీ శ్రుండేది
పందిటి గవ్వలు లోసి పడుక మాంది
తొలిదగ వందగ పసి చెప్పుదునా శ్రుండే మా
అందని పండ్లకేల యట్టు చూచే పిప్పుడు /సం-17/

అనేది పెద తిరుమలయ్య శృంగార సంకీర్తనలోని మరొక ప్రయోగం. ఉదాహరణ...

ఉ॥ అందరన్నట్లు నన్నారడి చేసేవు
అందరాని పండ్ల - కెలసించి నట్లాయె /సంకీ-17/

అనేది సారంగపాణి ప్రయోగం. ఉదాహరణ --

ఉ॥ అందని మ్రాని పండ్లకును నట్టుట సాచిన యట్టు లిట్లనే
నందన లబ్ధికై ప్రతి దినంబును నవ్వికు లారుచునే వ్యర్థదా
నందము లేక యుండ నో నాడు విచిత్రముగాగ నాకుదో
చెం దివి నుండి పల్క (కటి) సిద్ధము నీశ్వర శ్రోత పేయమై

అనేది రామకృష్ణుని చిట్టిరాధ్య చరిత్ర ద్వితీయాశ్వాసంలోని ప్రయోగం.

ఇంకా - -

చూ। కనదివ యిన్న కైతాంత గొడుగు గాయము దక్కు మవ్వ నీగగ
దుందని మ్రాని పండులకు వగ్గాడ సిలాతొగె వీగు చాన్న నే
సుందరుడాడు దీర్చి కొమ్మ కూప్పవ బాంకపి లాడ సిలుమురా
బాంబెడు తోవ బాలు తుడి బాలుడు మదు గాలి కెలు చ్రోంకిన్

అనేది భాస్కర శతమాయణాన, సుందరకాండలోని స్వయంప్రభగా. ఇంతవరకే - -

చూ। అందని మ్రాను పండులకు వాపవ వీరాడాడిన లీల దివ్వపగ
క్రందన పట్టణ ద్వారదకాపుని బొందెదు గోల వేడ్క వెళ్ళు.
నిందులకేగు దెంచుట కొంగుకనె ఇవ్వ మెలర్వ నీ డొగ
త్సుందరి దా నమంగ వయు గొచ్చునా లేదో కదా సుపర్ణద్వగా

అనేది పిల్ల వసు చరిత్రగా ప్రసిద్ధి పొందిన కూచిమంచి తిమ్మకవి కృత 'రసిక జనమనోభిరామం' శృతీయాశ్వాసంలోని ప్రయోగం.

అడుసు చారనేల కాళ్ళు కడుగగనేల :-- అడుసు త్రొక్కవవాడు కాళ్ళు కడుక్కోవలసి వస్తుంది. అలాగే ఎన్నో కర్మలు చేస్తూ భగవంతుని గూర్చి చింతించని వాడు కూడా ఎన్నో జిన్మలు ఎత్తి మళ్ళీ భవ బంధాలలో చిక్కుకొన వలసి వస్తుంది.

కన్నులు చేయునేలు మళ్ళీ జన్మ ధరించి భవసాగరంలో పడనేల అని మోక్షం పొందడానికి అన్నమయ్య ఈ సామెతను ఉపయోగించాడు. తరుచుగా తూర్పుడం, కొళ్ళు కడుగుకోవడం రెండూ స్నానాపసుతే. కన్నులకి అన్నమయ్య నిరుపయోగమైన పని చేసి దానివల్ల కలిగిన కష్టాన్ని పోగొట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు ఈ సామెతను వాడుతుంటారు.

అలాగే అన్నమయ్య --

కడునడుము చూడనేల కాళ్లు కడుగగనేల
కడతేరి జన్మ సాగర మీదనేల [1-251, 1-14]

అని లోకానికి జ్ఞానం బోధ చేశాడు. సముద్రానికి దిగ వాడ్డు స్నానం. కానీ పుట్టుక అనే సముద్రానికి వాడ్డు లేదు. ఇలాంటి మలద్దునేని సముద్రాన్ని అధిగమించాలంటే జ్ఞానం అవసరం. జ్ఞానం వల్ల మోక్ష ప్రాప్తి కలుగుతుంది. మోక్షమంటే పునర్జన్మ రాహిత్యం. జనన మరణ ప్రవాహాన్ని దాటడం. అటువంటి మోక్షానికి హేతువు భక్తి. భక్తి అంటే భగవంతునిపై నిండు ప్రేమ. ఇది తెలుసుకోలేక మానవుడు అజ్ఞానియై సంసార సాగరంలోని అనేక కష్టనష్టాలకు గురై విలపిస్తున్నాడు. అందువల్ల అజ్ఞానంగా సంసారంలో పడటమెందుకు, ఆవేదన చెందడమెందుకు అనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయడానికి అన్నమయ్య పై సామెతను సమన్వయించి చెప్పాడు.

అలాగే - పై సామెతకు సంబంధించి --

ఈ। తనకు తగని పిచ్చి సనులకు పోనేల?
అడుసు త్రొక్కి కాలు కడుగుటేల?
కోతి మేకు పీకి కోల్పోయె ప్రాణాలు;
లలిత సుగుణ జాల, తెలుగు బాల.

అనేది కరుణశ్రీ పుంగవ్యాల పాపయ్య శాస్త్రిగారి 'తెలుగు బాల' గురించి ప్రయోగం.

యింటిలోనే నవరత్నాలెన్ని యైనా నుండగాను -
కంటగించి గాజు బూస గట్టు కొన్నట్లు :- తన యింటిలో వజ్రం, వైడూర్యం, గోమేధికం, పుష్యరాగం, మరకతం, మాణిక్యం, నీలం, ప్రవాళం, ముత్యాలు వంటి విలువైన రత్నాలెన్నో వున్నా ద్వేషంతో గాజుపెంకును తెచ్చి ధరించిన విధంగా శ్రీహరినామాలు శతకోటి యున్నప్పటికీ వాటిని కాదని జీవుడు ఇతరమైన క్షుద్ర మంత్రాలను జపిస్తున్నాడు అలా చేయకుండా గట్టిగా బుద్ధి చెప్పమని వేంకటేశ్వరుని ప్రార్థించే సందర్భంలో అన్నమయ్య —

యింటిలోనే నవరత్నాలెన్ని యైనా నుండగాను
కంటగించి గాజు బూస గట్టు కొన్నట్లు

వెంటనే వారినామాలు వేయివేరై భృండగా
డింటనితర మంత్రాలు డిసియింబో డీశ్వరుడు [2-103]

అనే సంకీర్తనలో శ్రీ నామెతను ప్రయోగించాడు.

ఐల నరుల గొబుచు టెందో కోకలు వేసి
బలు కొక్కెరాల వెరు బాగాడుట :— డిసులు తమ వస్త్రాలను ఎక్కడో పారవేసుకొని కొంగల గుంపును చూసి తమ వస్త్రాలని భ్రమసడి పరుగెత్తడం భగవంతుణ్ణి వదలిపెట్టి వరులను సేవించడం వలెనిగర్హ్యం. మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి ప్రార్థించక పోవడమే లోపంగాని, తలచినంత మాత్రాన ఎదుటే వుంటాడు. అతడు భక్తసులభుడు. భక్తికి పట్టుబడతాడు. భక్తి తప్ప ఇతరాలైన ఏ ఉపాయాల చేత భగవంతుడు వశంకాడనే సందర్భంలో అన్నమయ్య —

తలచినంతటి లోనె దైవ మెదుటఁ గలఁడు
కొలువసేరని యట్టి కొరతే కాని
ఐల నరులఁ గొబుచు టెందో కోకలు వేసి
బలు కొక్కెరల వెంటఁ బారాడుటసుండీ [3-162]

అనే సంకీర్తనలోనూ,

మడుగులో స్నానం చేసేవారు తమ వస్త్రాలను ఒక చోటపెట్టి,

ఎక్కడో గుంపుగా వున్న కొంగలను చూసి అవి తమ వస్త్రాలని భ్రమపడి వాటి వెంట వ్యర్థంగా పరుగులెత్తి అలసిపోవడం నిగ్గతం. అదే నిగ్గంగా తోడు నీడై అచ్యుతుడు నిడువకుండా అగడుదండగా వుండగా ఈ గాథను బట్టి వదలి దారితప్పి తిరుగవలసిన అవసరం లేదనుకో —

తోడు నీడై యచ్యుతుడు తోలుగక వుగడగాను
జోడు దప్పి తిరిగేటి జాతి మాకేలా
యేడనో కోకలు వేసి యేమియు నెరగ తేక
వేడుకతో కొక్కెరాల నెంటు మాకేలా

అనే సంకీర్తనలో కూడా ఈ సామెతను ప్రయోగించి తద్వారా పొందగలగిన వేంకటేశ్వరుడు తనలోనే ఉండగా ఇతరత్ర వెదకడం వ్యర్థ ప్రయాస అనే విషయం స్పష్టం చేసాడు. తర్వాత ఈ సామెతే రాయల ఆముక్త మాల్యదలో — 'తల పక్ష చ్ఛటు గ్రుచ్చు బాతువ్వలు జూచి యాగెకుటు పిండేక్షత సాటిక' లని భ్రాంతి చెందినట్లున్న వర్ణనగా గూపొంది వుండవచ్చునని వేటూరి ఆనంద మూర్తిగారి అభిప్రాయం.[1]

---

1. 'తాళ్లపాక కవుల పద కవితలు – భాషా ప్రయోగ విశేషాలు' పుట; 415.

ఈవల వాన గురిసి యేరెంత బంటి వారినా

కావరపు జీవునకు గతుగతుకే :- వానకురిసి ఏరు గట్టు లారసి పొగుతున్నా

కుక్కకు గతుకు నీళ్ళే గతి అయిన విధంగా అన్ని దిక్కు లలో భగవంతుడు

నిండి వుండగా నాస్తికునికి అంతా శూన్యంగానే తోస్తుంది. అతడు దేవుణ్ణి

ఎక్కడా చూడలేడంటూ అన్నమయ్య —

దేవుడు వెల్లవిరై దిక్కు లెల్లా నిగడుండగా

సోవల నాస్తికునకు శూన్యమై తోచు

యీవల వాన గురిసి యేరెంత బంటి వారినా

కావరపు జీవునకు గతుగతుకే /ఉ-చి/

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

'ఏటులు నిండి పాటీనన్, గతుకగ జూచు గుక్కదన కట్టడ మీఱక

యెందు భాస్కరా' అని మారయ వెంకయ్యగారి భాస్కర శతకంలోని

ప్రయోగం.

ఉన్నతి దీపము వట్టి వొగి మాతఁబడనేల :- చేతిలో దీపం పట్టుకొని కూడా

బావిలో పడటం వంటిదే భగవద్దాస్యం లభించి కూడా జిన్న కారణాలైన

కర్మలను ఆచరించడం అని చెప్పే సందర్భంలో అన్నమయ్య ఈ సామెతను —

. . . . . .

ప్రున్నతి దీపము వట్టివోగి నూతఁ బడనేలా
పన్ని నీ దాస్యములు గగ్గ బవలు కర్మమేల [తె-413]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించి సకలకర్మలను త్యాగం చేసి భగవంతుడికి దాస్యం చేసేవాడు సులభంగా ముక్తుడౌతాడని తెలియజేశాడు.

ఉమిసిన తమ్మలో నొక కొంత కప్రము
సమకూర్చి చవిగొని చప్పరించనేల :- ఓకడు నమిలి ఉమ్మినేసిన తాంబూలంలో సువాసనకోసం కొంత కర్పూరాన్ని జతచేసి రూపుగా ఫ్రుందని చప్పరించే విధంగా ఓరి కవితాచ్ఛాయను దొంగిలించి అందులో తమ మాటలు మరికొన్ని కూర్చితే అటువంటి వారిని చూసి భగవంతుడు నవ్వడా అంటూ సంకీర్తనచ్ఛాయాపహారులైన కుకవులను నిందిస్తూ అన్నమయ్య —

ఉమిసిన తమ్మలో నొక కొంత కప్రము
సమకూర్చి చవిగొని చప్పరించనేల
అమరగ ఛాయా పహారము సేసుక
తమ మాట గూర్చితే దైవము నగఁడా [ఉ-474]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

ఎండమావ్యలు చూడనేరువై పొరుగాక —
అండకు బోవ దాహమణగీనా ?— చూడటానికి ఎండమావ్యలు ఏగులుగా
పొదుతున్నట్లు కనిపించినా దగ్గరకు వెళితే దప్పిక తీరని విధంగా స్త్రీలు మనసుల్లో
మోహం ఉన్నట్లే ఉంటుంది గాని అది మోక్షానికి దారి కాకపోగా
ప్రతిబంధక మౌతుందంటూ అన్నమయ్య —

యెండమావ్యలు చూడనేరువై పొరుగాక
అండకు బోవ దాహమణగీనా
నిండినట్టి మోహము నెలతలు మదిఁ జూడ
వుండినట్టే వుండుఁగాక భ్రాంతియ్యినా [1-220]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో —

మగువల మాటలు మంచి చక్కెర తీపులు [24-50]
మదమని బండారము మగువమీను [27-176]
సంసారమే మేటి సకల జనులకును [44-111] అంటూ స్త్రీని గౌరవంగానే
పొందదగినదిగా చెప్పాడు. కాని అధ్యాత్మ సంకీర్తనల్లో కొన్ని చోట్ల మాత్రం
స్త్రీని నిరసిస్తూ వర్ణించారు. 'అన్నమయ్య ఏవిధంగా ఎందుకు నిరసించి
వుంటారు' అనే విషయాన్ని తాళ్ళపాక అన్నమాచార్యుల ఆరాధనోత్సవాల

సందర్భంగా ఏర్పాటైన సాహితీ సదస్సులో 'తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలు - స్త్రీ స్వభావ చిత్రణ' అనే అంశంమీద ప్రసంగిస్తూ డా. పొన్నా లీలావతిగారు మామూలుగా అందరూ ఇష్టంగా తినే మధురమైన పదార్థాలను రోగిని తిననివ్వక భయంకరంగా చిత్రిస్తూ హెచ్చరిస్తుంటారు. ఆ విధంగానే కామకుడైన వానికి, మోక్షగామికి స్త్రీల సాంగత్య విషయంలో భయపెట్టి హెచ్చరికలు చేస్తుంటారు. మనసు కొంతాసంగమాన్ని రోయకపోతే మానవుడు ముముక్షువ్ కాలేడు. అందువల్లనే అన్నమయ్య శృంగార సంకీర్తనల్లో స్త్రీని ఉన్నతంగా చిత్రించి, అధ్యాత్మ సంకీర్తనల్లో నిరసించడం జరిగి వుంటుందని అన్నమయ్య భావాన్ని సహేతుకంగా ఆలోచించి విశదీకరించారు. వీరి సహేతుకమైన ఈ ఆలోచనను ఈనాటి సభలో సంకీర్తనా పరిశోధకులు, పెద్దలు శ్రీ సచ్చిదానందమూర్తిగారు, సభాధ్యక్షులు ఆచార్య ఎస్. గంగప్పగారు, డింకా వున్న ప్రముఖులు సమున్నతంగా సమర్థించి బలపరచారు. ప్రస్తుతం పై సంకీర్తనలోని సామెత సందర్భం కూడా అలాంటిదిగానే పేర్కొనవచ్చు.

<u>ఏరు గుడిచి కొలువ పాగడుట</u>:- ఒకదాని వల్ల లాభం పొంది మరొక చిన్న దాటిని పొగడటం. పెద్ద ఏటిలో నీటిని త్రాగి పిల్ల కాలువను పొగడిన

విధంగా వారిచే సృజింపబడిన ప్రాణి తమవారిని కొనివకుండా గుక్కగట్టు
రాని మానవులను సేపించుటడం అన్యాయమని, అది మంచిదికాదని వీరికి
చెప్పే సందర్భంలో అన్నమయ్య - -

వారి పుట్టించిన దేహా వారికే కొనసక
నరులా గొడుచుట అన్యాయమయ్యా
గరిమ నేరు గుడిచి కాటువ బాగడ బాడే
యెరవెరవే కాక యితవయ్యునా /తె-67/

అనే సంకీర్తనలో ఒకసారి,

కొందరు ఏటిలో నీరు త్రాగి కాటువలను పొగడిన విధంగా ధర్మబుద్ధిని
గల సంపదంతా రమా రమణుడైన హరిది కాక మరొకరిదనడం పొసగదంటూ —

యిందిరాధిపుని నీ గలసి రుచివి
యింది మరొకరివి అనుటెట్లు
కొందరము యేరు గుడిచి కాటువలా
బొంది పొగడితే బూసా గీనా /తె-3౮౨/

అనే సంకీర్తనలో ఇంకోసారి,

ఏటిలో నీరు త్రాగి పిల్ల కాటువను పొగడినట్లు మానవులు అన్ని విధాల

కాపాడే వేంకటేశ్వరుని కాదని ఇతర దేవతా సాంతన చేగుడం
పనికిరాదని చెబుతూ —

. . . . . .

కాలము నేరుగుడిచి కాలువ పొగడనేల
పాలించ నీపుండగాను పర-చింతలేల [3-413]

అనే సంకీర్తనలో మరోసారి,

ఏటిలో నీరు త్రాగి పిల్ల కాలువ పొగడిన విధంగా మానవుడు
వారిని తెలియకుంటే అది స్వామి ద్రోహమంటూ అన్నమయ్య బోధించెను —

ఈతని నెఱిగకుంటే నిల స్వామి ద్రోహము
భూతలనేయి గుడిచి కాలువ పొగడుట [3-536]

అనే సంకీర్తనల్లో ప్రయోగించి తద్వారా భగవద్దత్తమైన దేహ, బుద్ధి,
ఇంద్రియాలను ఆ భగవంతునికే అర్పించాలని, వారి ఆశ్రితుల పాలిట
దప్పిక తీర్చే ఏరువంటి వాడని, ఇతర దేవతలు పిల్లకాలువల వంటి తృష్ణను
పోగొట్టలేరనే విషయం సామాన్యులకు బోధపడేలా చెప్పాడు.

దినదిన మీద నొడ్డిన మొగులు నమ్మి
దొనల నీళ్ళు వెళ్ళ దోసేవ్రగా :- ఆకాశంలోని మబ్బును చూసి కొండమీది
నీటి పల్లంలోని నీళ్ళను వెనుకి పొంగచల్లిన విధంగా మానవుడు తన శరీరం,

ఈ వయ్యో సొంద్యగ శాశ్వతమనుకొని దానధర్మాలు చేయకుండా ముంగ్గొడ్డ...
పాపపు పనులు చేస్తుంటాడని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

తనున్న బ్రాయము నమ్మి దానధర్మము మాని
చెనటివై కర్మాలు సేసేవ్రగా
పొనరుగ మీద నొడ్డిన మొగులు నమ్మి
దొనల నీళ్ళు వెళ్ళ దోసేవ్రగా /1-350/

అదే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు. అలాగే —

మొగిలు గొప్పని నీళ్ళు నమ్మి
దొన నీళ్ళు డిల్ల నేదుటుడెందుగలడె

అనేది గోదన వారిశ్చంద్రో పాఖ్యానం ద్వితీయాశ్వాసంలోని ప్రయోగం.

<u>కనకము కనకమే కడునినుమినుమే</u> :- దేనికదే కాని అదీ ఇదీ ఒకటి కాదని చెప్పడానికి ఈ సామెతను వాడుతారు. బంగారం బంగారమే ఇనుము ఇనుమే గాని ఇనుము బంగారంతో సరితూచితే విలువకు రాని విధంగా తెగని సంసారంలో పడి తిరిగే మత్తులు హరిదాసులతో సమానమంటే సరిపడదంటూ అన్నమయ్య —

కనకము కనకమే కడునిగుమినుమే
వెనక సరి దూగితే వెలువకుగాడు [3-117]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించి తద్వారా ధనగర్వము గలవారి భాగవతులతో ఇనుము వంటి సంసారులు సరిపోలరనే విషయము స్పష్టం చేశాడు.

కనకము గనకముగానేల యినుము
కనకమవ్వటే కడునరుదుగాక :— బంగారాన్ని బంగారంగా స్వీకరించడంలో విశేషమేమీ లేదు. ఇనుమును బంగారంగా మార్చడమే ఆశ్చర్యకరమైన సంగతి. ఆ విధంగానే పుణ్యవంతుని భగవంతుడు కరుణించడంలో విశేషం లేదు. పరమ పాపి అయిన మానవుని కాపాడటమే అరుదైన సంగతి అని పలికే సందర్భంలో అన్నమయ్య —

అనఘుడీ గరుణింప నరుదుగాదు నీకు
ఘన పాపుని నన్నుఁగాచుటరుదు గాక
కనకము గనకమూగానేల యినుము
కనకమవ్వటే కడునరుదుగాక [1-27]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించి తద్వారా వేంకటేశ్వరుని

అను గ్రహాముంటే ఎంతటి పాపి అయినా కడతేరగలడనే విషయము స్పష్టం చేశాడు. పై చరణంలోని భావం బద్దెన రచించిన--

కం. 'ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయు వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడె నేర్పరి సుమతీ'

అనే పద్యంలో కూడా వ్యక్తమవుతుంది.

కనక మిత్రుడి తోడ కలయ సరిదూచితే-

అనువవ్వనా అది దోషమవ్వగాక :- బంగారాన్ని ఇత్తడితో కలిపి సరి తూచడం దోషమని అలాగే ఘనుడైన వారితో మిక్కిలి హీనమైన దేవతల్ని కలిపి చూడటం సరికాదని ఉచితానుచితాలు పాటించని అధములనుద్దేశించి పలికే సందర్భంలో అన్నమయ్య ----

అంతరు మాలిన యట్టి అధములాల
పంత సంత మాటమి పొరిచూప్పగాదా

:

కనక బుత్తెడి బంగారు కలగను సని దూరి బితే

అనువవ్వనాల ఉటు దోషమవ్వగాక

శ్లేషమాడ్డంత పాలిశాంగడు వోన దేవతలా

నని గని సరివెట్టితే నగుమన్వనాల భుజంపని [illegible]

అనే సంకీర్తనలో తా పొమ్మొత్తను స్ప్రుశించాడు.

కని గుడ్డును వదె పని చెన్నడు మనిదె :— కళ్ళుండి చూడలేక చేవున్నవాడి

పనతేక పోవడం. లోకులు సరసాలాడ్డ అనొద్దంతశ్చక్షుస్సు కళ్ళాగా చూశాడుగానే

గుడ్డి వాళ్ళగా, చెవున్నవాడా వింటూనే చెవుటి వాళ్ళగా ప్రవర్తిస్తూంటాడు.

లోకమంతా కూడా ఈ విధంగానే నడుస్తూంది. సిక రోజూ లేస్తూనే సూర్యోదయము,

సూర్యాస్తమయాలు సంభవిస్తున్న విధంగానే ప్రతి జీవికీ చావన్నవుట్టుకలు

సంభవించేవేనని మానవులు గ్రహించలేక తమ బ్రతుకులు శాశ్వతమని

భ్రమపడుతున్నారని చెప్పడానికే అన్నమయ్య —

కని గుడ్డును వదెపని చెవ్వడు నినిదె

నని చి సిగత్తు నడచీ నదివో

భేద యాస్త మయము లోక దినమునకే

యెడుటనె భేష్ణవి యొంచినను

యిదివో డోప్పలు యొంచక తమ తమ
బ్రదుకులు సాతమని భ్రమసెదరు (పే-185)

అనే సంకీర్ణవాక్యం లోకంలో ప్రసిద్ధమైన సామెతను ప్రయోగించారు. అలాగే -

కని గ్రుడ్డియు విని చెవిటియు, జ్ఞానవగ!
నీ మదిలో కీకన సౌఖ్యము గలదే

అనేది సంకుసాలా న్యపింపలకని గానిగాని కని కర్ణ గపాలమోచనం లోని
ప్రయోగం. అలాగే ---

కనియుండి కానలేదట
వినియుండి యు వినగ లేదు విస్మయమేమో
కని గుడ్డియు విని చెవిడం
బనుమది నిడుమయ్యె డింగము నందున వేమా

అని వేమన ప్రయోగం. అలాగే ---

తన వారి నెడుగ దెవ్వరి
నెనయరు వాక్యములు కడు నివోన స్వరమునా
విని చెవిడును గని గ్రుడ్డియు
జన నాథులకెల్ల నివియు సవాడి గుణంబుల్

అనేది గట్టు ప్రభుభ్య కుచేలోపాఖ్యానం ద్వితీయాశ్వాసం లోని ప్రయోగము.

కావించిన యల కామధేనువ్రల—

కేవి యూర బసు లీడవ్రనా :— కామధేనువ్ర (కోరికలిచ్చే దేవతలు గోవ్ర) కు, గ్రామంలోని సాధారణ పశువ్రలు ఎన్నటినా సాటిరావ్ర. అలాగే శ్రీ వేంకటపతి దాసులకు ఇతరులు ఎందర్తెనా సమానులు కారుగనుక అన్నమయ్య —

శ్రీ వేంకటేపతి సేవకులకు సరి
ఈవల మరి కలరను టెట్లు
కావించిన యల కామధేనువ్రల —
కేవి యూరఁ బసులీడవ్రనా [3-350]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించి తద్వారా హరికి సమానమ్తెన దైవంగాని, హరిదాసులకు సాట్తెన మానవ్రలుగాని లేరని తెలియచేశాడు.

కులజుని యింటనుండీ కులహీనుని యింటనుండీ —

యిలలోనెండకునేమి హీన మయ్యీనా :— ఉత్తమ కులంలో భుట్టిన వాని ఇంటిపైనా, హీన కులస్థుని ఇంటిమీద సమానంగా కాచే ఎండకు లోటేముంది. 'గర్దిష్వం భారుహాణాం శిఖరి భుజ శతాగ్రేషు తుల్యం పతంతేః' అని సూర్య శతకంలో చెప్పబడింది. అన్నమయ్య ఈవిధంగానే వేంకటేశ్వరా! పవిత్రులైన భక్తులను కాపాడి పాపులైన మానవ్రలను కాపాడితే మాత్రం

ఘనమైన నీదయకు కొరతేముంది. దోషములను కూడా క్షమసేయమంటూ వేంకటేశ్వరుని ప్రార్థించే సందర్భంలో —

కులజుని యింటనుండే కులహీనుని యింటనుండే
యిలలోనెండకు నేమి హీన మయ్యునా
వలసి శ్రీ వేంకటాద్రి వరములు యిచ్చి నాలో
నిలిచి వగములిచ్చి నేడు గావవే [2-127]

అనే సంకీర్తనలో ధ్వని సామెతను ప్రయోగించాడు.

కూడు వండుట గండి కొరకా :- కూడు వండటం అన్నం కోసమే గాని గండి కోసం కాదు. అన్నం వండేటప్పుడు కొరకుండా వచ్చేది గండి. కాబట్టి గండి అప్రధానమైనది. అన్నం ప్రధానమైనది. శ్రమపడి కొండనెక్కడం అన్నం వంటి శ్రీహరి దర్శన భాగ్యం పొందడానికే గాని గండి వంటి వినోదాలు అనుభవించడానికి కాదు. అన్నం గండి రెండూ ఉపయోగపడేవే అయినా గండి గండే కాని అన్నం అంతా సరిపోలదు. అని చెప్పే సందర్భంలో అన్నమయ్య —

కూడు వండుట గండి కొరకా తనకు
వేడుకలు గల సుఖము వెదకుటకుఁగాక [1-115]

అనే సంకీర్తనలో శఠి సామెతను ప్రయోగించి తద్వారా ప్రేమపడి ఏడుకొండలెక్కి నేత్ర పర్వం చేసే వేంకటేశ్వరుని దర్శించకుండా టిగి రాకూడదని హితవు చెప్పాడు.

కొచ్చి కొచ్చి యొక కొండంత కనకము
వెచ్చపు బోకకు వెలయిడినట్లు :-- సంకోసాలి చాలు విత్తనాల సమర్పణలాగా తక్కువగా వేలం వేయబడుతుందట్లాగు. ఎలాంటప్పుడు మాత్రమేనంటే శ్రేష్ఠ వర్తకులు త్వరపడి వాటిని చేజిక్కించుకొని కాలాంతరంలో మంచి ఎక్కువ మొత్తాలకు విక్రయించి లాభం పొందుతుంటారు. అలాగే కొంతకాలం బంగారాన్ని కేవలం వెచ్చపు బోకకు విక్రయించినట్లు అన్నమయ్య అంటే శ్రీపతులు శ్రీ వేంకటేశ్వరుడిచ్చే సంపద ఎలాంటిదో ఊహించుకోవచ్చు. నిధి ఎంత లాభదాయకమైన సంగతి. కనుక త్వరపడి అనంతునినుతించి లాభం పొందమనడంటూ అన్నమయ్య ---

అచ్చుత యనఁగా నందెటి సంపద
యిచ్చలు నించి నిలఁగలవా
కొచ్చి కొచ్చి యొక కొండంత కనకము
వెచ్చపు బోకకు వెలయిడినట్లు [3-574]

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

కొండంత పసిడి కలగూరకే వెలయిడినట్లు :- కొండంత బంగారాన్ని గడించుకుంటం కోసం వెచ్చించడం అవివేకం. అదే విధంగా మోక్షానికి సమస్కరించడం వల్ల లభించిన స్థిరాన్వేషణతో చేసిన పొరపాటు పోగొట్టుకోవడానికి పెట్టినిగాడం తగదని పలికే సందర్భంలో అన్నమయ్య ...

కొండంత పసిడి కలగూరకే వెలయిడిన -
నిండిన వివేకులకు నేరమిదిగాదా
దండమిడి పారి నిన్ను దలచిన ఫలంబెల్ల -
నండ పాపము వొప్పమనుటకిది దనునా (కె-౨౪౭)

అనే సంకీర్తనలో ఈ సామెతను ప్రయోగించాడు.

కొండ దవ్వుట యెలుక కొరకా :- ఎంతో కష్టపడేది స్వల్ప ఫలితాన్నాశించి కాదనడం. కొండను త్రవ్వడం ఎలుకను పట్టడానికి కాదు. అంతకంటే గొప్పదైన సంపదను సంపాదించడానికి. అలాగే శ్రమపడి కొండ ఎక్కేది స్వామిని చూసి తరించడానికిగాని, ఎక్కామా కదా అని త్వరపడి కిందికి దిగడానికి కాదు. కాబట్టి ఈపద మొక్కలు వాడుగా కొనియాడబడుతున్న

కొండలు కోనేటి పతిని సేవించి తన కేర్పడిన ఆపదలన్నిటిని బాపుకొనుటను
కోవెలసి మేలుకొనుటలూ అన్నమయ్య --

కొండదవ్వటు యెఱుక కొరకా లగా
గొండ యెత్తుటు నిగుటు కొరకా
కొండల కోనేటి పతిఁ గొలిచి తనగు -
నిండి నాపుద లెల్ల నీగవలెఁగాక /I-115/

అనే సంకీర్తనలో తన-సామెతను ప్రయోగించారు. అన్నమయ్య --

కొండ దవ్వటు యెఱుక గోరి సుట్టుటుదీన
బండాయ సంసార బంధము /I-321/
ఎంత వెట్టేఁ గొండ దవ్వి యెఱుకఁ బట్టెద నేను
పంతపు శ్రీహరి నాభ్రమ వాపవే /II-1భా-47/

అనేవి అన్నమయ్య ఇతర ప్రయోగాలు.
ఈ సామెత ప్రయోగానికి సంబంధించి —

అ.ప. కొండ ద్రొవ్వెటకును బట్టుదురా వేణు
గోపాల నేనంటే కోపాలాయే వేళ
/కీర్తన-38/

వెలది నాపేరేమి వేణు గోపాలుడు
కలగన్నదే మొదలుగా ఐన్నాళ్లకు నిన్న
బలిమి గూడి నేనె భాగ్యం వారు కొంటి
లలన కొండ త్రవ్వి యిలుక బట్టినట్లాయె / కేగ్గన - 104 /

అనేవి సారంగపాణి ప్రయోగాలు. అలాగే —

గీ. 'ఎంత దవ్వుల నుండియో యేగు దెంచి
కడెడు మెతుకులకై యింత కష్టపడెడు
గటకటా యమ్మ వీసురాప్రణి విధంబు
కొండ దవ్వియు నెలుకను గొనుట యయ్యె'

అని గట్టు ప్రభువు కుచేలోపాఖ్యానం, ద్వితీయాశ్వాసంలోని ప్రయోగం.

కోకబాకి యింటవేసి కొక్కెరాలు వెంటబోతే
ఈకడ పురుషార్థము నందీనా :- కోక (పంచె) ఉతకడానికి చాకలి వాడికి
వేసి మరచిపోయి ఎక్కడో పోగొట్టుకున్నానని తిరుగుతూ పేటి దిడ్డున
